ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 265 పేజీలు: 10+4 వెల: 6.50

విజిలెన్స్ డిజితో ఘోష్ సమావేశం 2
భూ వివాదం: సినీ నిర్మాత సహా ముగ్గురి అరెస్టు 3

## నడిరోడ్డుపై కాంగ్రెస్ నేత హత్య

**అనుచరుని హత్యపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం**

**కాంగ్రెస్ కార్యకర్తల ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్సీ**

**కాంగ్రెస్‌పార్టీతో దండం, మీకో దండం అంటూ లక్ష్మణ్ కుమార్‌పై జీవన్‌రెడ్డి అసహనం**


గంగారెడ్డి (ఫైల్)


జగిత్యాలలో మంగళవారం ధర్నా చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హత్య కావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ కార్యకర్తలు హత్యపై ఉలిక్కిపడగా,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మారు గంగారెడ్డిని అదే గ్రామానికి చెందిన సంతోష్‌గౌడ్ అనే యువకుడు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో కత్తితో దాడి చేసి హత్య చేయడంతో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి,పట్టణంలోని పాత బస్టాండ్‌లో ధర్నా నిర్వహించారు.ధర్నాలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఇట్టి విషయం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు తెలపడంతో ధర్మపురి నుండి లక్ష్మణ్‌కుమార్ ధర్నా >>2

## 150 మందికిపైగా ఎఇఒ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

**సర్వేకు ఒప్పుకోలేదని ఎఇఒలను సస్పెండ్ చేస్తారా?**

**ప్రభుత్వంపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం** 2


కజన్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న ప్రధాని మోడీ

## శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

**రష్యాలో పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ**

**కజన్(రష్యా), అక్టోబరు 22:** ఉద్రిక్తతలు, వివాదాలను శాంతియుత మార్గాల్లోనే పరిష్కరించుకోవాలన్నది భారత్ అభిమతమని రష్యా అధ్యక్షుడు >>2

# అసెంబ్లీకి కొత్త రూపు

## రూ.49 కోట్లతో పునరుద్ధరణ

**3 నెలల్లో అందుబాటులోకి మండలి భవనం**

**మరమ్మతులపై స్పీకర్ ప్రసాద్ కుమార్, చైర్మన్ సుఖేందర్, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు22:** అసెంబ్లీ ఆవరణలోనే శాసనమండలి నిర్వహణ కోసం కేటాయించిన పాత అసెంబ్లీ భవనం మరమ్మతులపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం స్పీకర్ చాంబరలో జరిగిన ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి, ఐటీ,పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, రహదారులు,భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులపై స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు సమీక్ష చేశారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి మరమ్మతులు పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం కొనసాగింది. అనంతరం అసెంబ్లీలో పాత భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రూ.49 కోట్ల అంచనాతో అఘాఖాన్ ట్రస్ట్ అసెంబ్లీ ఆవరణలోని పాత >>2


అసెంబ్లీ పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

## ధరణి పోర్టల్ ఎన్ఐసికి అప్పగింత

**విదేశీ నుంచి స్వదేశీ చేతుల్లోకి**



**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసి)కి అప్పగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పనితీరు బాగుంటే మరో రెండేళ్లు పొడిగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంలో పేర్కొంది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న విదేశీ ప్రైవేట్ సంస్థ టెరాసిస్‌ను కాదని ఎన్ఐసికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది. ఎన్ఐసి మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది. ఎన్ఐసి పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు స్పష్టం చేసింది. కాగా, త్వరలో ధరణి సమస్యల నుంచి పూర్తిగా విముక్తి కలిగిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు >>2

## కేరళకు సిఎం రేవంత్

**నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కేరళ వెళ్లారు. బుధవారం వయనాడ్‌లో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ నామినేషన్ వేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి సిఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్,అమేథీ... రెండు చోట్ల ఎంపీగా >>2




TEST DRIVE TODAY | CALL 1800 102 1800 | WWW.MARUTISUZUKI.COM/SWIFT

AUTHORISED DEALERS: TELANGANA STATE: RKS: (NARSINGI) CALL: 9848898488. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. (KOTTAGUDEM) CALL: 9100050937. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. ^Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989. #The claim 'Best-in-Segment Mileage' is supported by JATO Dynamics certificate dated 30th April 2024 for Petrol & 27th August 2024 for CNG. **Offers may vary subject to the model and variant purchased. All offers are applicable till 31st October'24 or till stocks last.



రష్యాలోని కజన్ విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# విభజన హామీలపై రేపు భేటీ

## కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీకి సిఎస్

**హైదరాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** విభజన హామీలను అమలు చేసేలా కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. విభజన చట్టంలో పేర్కొన్న అంశాల అమలు పురోగతిపై చర్చించేందుక కేంద్ర హోం శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఈ నెల 24వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హాజరుకానున్నారు. విభజన చట్టంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు విద్య, మౌలిక సదుపాయలు, ప్రభుత్వ రంగ సంస్థల విభజన తదితర ఏడు అంశాలకుసంబంధించిన హామీలను పొందుపరిచింది. 10 సంవత్సరాల వ్యవధిలో వీటిని అమలు చేయాలని చట్టంలో నిర్దేశించడంతో వాటి ప్రగతిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అధికారులతో కేంద్రం సమావేశాన్ని నిర్వహిస్తోంది. తెలంగాణలో ప్రధానంగా ఉద్యాన విశ్వవిద్యాలయం, ట్రైబల్ యూనివర్సిటీ, కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయారంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడంతో పాటు, ఉమ్మడి సంస్థల విభజన, విద్యుత్ బకాయిలు తదితర వాటిపై ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి.

# నడిరోడ్డుపై కాంగ్రెస్ నేత హత్య

>> ప్రాంతానికి చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్ని హత్య చేశారని కార్యకర్తలకు ప్రాణహాని ఉన్నదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షునిగా మీరు బాధ్యత వహిస్తారా హత్యకు కారణం ఏమిటీ? ఎవరు చేశారో తెలుపాలని లక్ష్మణ్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుని హత్య చేయాల్సిన అవసరం ఏముందని ఎఎంసి చైర్మన్ పదవి అడిగినందుకే హత్య చేశారా,ఎందుకు హత్య చేశారు.తెలుపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిందితుడు సంతోష్ అనే వ్యక్తి గతంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పనిచేశాడని అతనిపై అనేక కేసులు ఉండగా రౌడీషీటర్ ఓపెన్ చేశారని గంగారెడ్డిని చంపుతానని నెల రోజుల కిందనే బెదిరించాడని, సద్దుల బతుకమ్మ పండుగ రోజు డిజె సౌండ్‌ను ధ్వంసం చేసి జాబితాపూర్ గ్రామంలో ఘర్షణ వాతావరణం సృష్టించాడని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇట్టి విషయాలు ఎస్పీ అశోక్ కుమార్‌కు వివరించారు.ధర్నా చేస్తున్న సమయంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఫోన్ చేయగా పార్టీలకు రావడం ఇష్టం లేదని ఇప్పటికే మానసికంగా అవమానపరిచారని,నేడు నన్ను నా అనుచరున్ని భౌతికంగా దాడి చేసి హత్య చేయడం ఎంత వరకు సమంజసం అని నాకు పార్టీలో కొనసాగడం ఇష్టం లేదంటూ ఫోన్ ఇతరులకు ఇచ్చేశాడు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హత్య కేసు పూర్వపరాలు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని పాత కక్షల రాజకీయ కోణమా విచారించాలని ఎస్పీ అశోక్‌కుమార్‌కు తెలిపాడు. అనంతరం కాంగ్రెస్‌పార్టీకి దండం మీకో దండం ఇంత వరకు జరిగిన అవమానాలు చాలు అంటూ జీవన్‌రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌పై అసహనం వ్యక్తం చేశారు. కాగా కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరినప్పటి నుండి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో అంతర్ మదనం మొదలైంది.

శాంతిబాటలోనే

# ఉద్రిక్తతలకు పరిష్కారం

>> పుతిన్‌కు స్పష్టం చేసినట్లు భారత ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ అంశాన్నే పరోక్షంగా ఆయన ప్రస్తావించారు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు రష్యా వెళ్లిన ప్రధానిమోడీకి పుతిన్ సాదర స్వాగతం పలికారు. ఇరురువునేతలు పరస్పర ఆలింగనంచేసుకున్నారు. బ్రెజిల్; రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికా దేశాలు ఉన్నాయి. రష్యాలోని కజన్‌నగరంలో ఈసారి రష్యా అధ్యక్షతన బ్రిక్స్ సమావేశం జరుగుతోంది. బ్రిక్స్‌కూటమిలో ఇపుడు అనేక ఇతర దేశాలు కూడా చేరేందుకు ఎంతో ఉత్సాహంతో ఉన్నాయని ఈసందర్భంగా పరస్పర భేటీలో మోడీ అన్నారు.రష్యా ఉక్రెయిన్ సమస్యప రంగా పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూనే ఉన్నామని, భారత్ ఇప్పటికీ ఎప్పటికీ చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అంతేకాకుండా సదస్సు అనంతరం కజన్ డిక్లరేషన్ కూడా ఉంటుందని బ్రిక్స్‌సభ్యులు లాంఛనంగా బ్రిక్స్ కూటమి భేటీలో తీసుకున్న నిర్ణయాలపై డిక్లరేషన్ కూడా ఉంటుందని అన్నారు. ఈ ఏడాదిలోనే రష్యాలో ప్రధానిమోడీ రెండుపర్యాయాలు పర్యటించారు. జులైలోనే 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. అసమయంలోనే రష్యా అత్యున్నతపురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ అపోస్టిల్ పురస్కారం అందుకున్నారు. భారత్ రష్యాలమధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. రష్యానుంచి చమురుకొనుగోలులో భారత్‌మొదటిస్థానంలో ఉంది. అమెరికా, ఇతర పాశ్చాత్య మిత్రులు ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. రష్యాను వాణిజ్యపరంగా కూడా ఏకాకినిచేసే లక్ష్యంతో ఉన్న కాలంలో భారత్ మంచిడీల్‌కుదిరిన ప్రతి చోటా చమురు కొంటుందని చెపుతూ రష్యా నుంచే ఎక్కువ కొనుగోలుచేస్తోంది. బ్రిక్స్ సదస్సులో కూడా ఇదే అంశం ప్రస్తావనకు తీసుకువస్తారని అంచనా. ప్రపంచ అభివృద్ధి భద్రతకోసం బహుళపక్ష వాదాన్ని బలోపేతం చేయడం ఈ ఏడాది సదస్సు ప్రధాన నినాదంగా ఉంది.

బాత్రూమ్‌లో గాయపడి జారిపడిన బ్రెజిల్ అధ్యఓడు లులా డి సిల్వా సదస్సుకు విడియో కాన్ఫరెన్స్‌ద్వారా హాజరవుతారు. బ్రిక్స్ కూటమిలో ఐదు దేశాల తర్వాత ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇలకు సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరించినతర్వాత రష్యాలోని కజన్ సదస్సు మొదటిసదస్సు అని చెప్పాలి. ప్రధానిమోడీ ఈసందర్భంగా పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 214547
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
10003 10312 12514 23149 29379
37488 41956 43380 53110 75956
4th Prize Rs.200/-
0781 1429 2188 3009 4297
5926 6736 7585 7720 9921
5th Prize Rs.100/-
1438 2448 2768 2888 4094
4735 7446 8474 8524 8664
6th Prize Rs.50/-
0031 2162 3815 5504 7271 9003
0072 2261 3918 5604 7278 9219
0316 2266 3936 5709 7321 9394
0559 2446 3973 5720 7543 9493
0571 2583 4055 5798 7661 9689
0629 2797 4138 5806 7704 9714
0716 2803 4187 5860 7753 9765
0880 2885 4306 5929 8232 9770
0975 2907 4465 5958 8236 9855
1341 3182 4814 6015 8254 9874
1526 3289 4878 6232 8318 9935
1549 3358 4900 6282 8433 9937
1570 3519 5098 6501 8444 9982
1882 3521 5161 6553 8849 9987
2041 3706 5187 6763 8883 9999
2053 3802 5297 6913 8951
2095 3813 5431 7043 8962

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 648442
2nd Prize Rs.7000/- 35976
3rd Prize Rs.3500/-
18898 25803 41569 73205 83122
84168 85832 89170 94404 97712
4th Prize Rs.200/-
0635 0736 0939 3737 4437
4692 4855 6540 6626 9701
5th Prize Rs.100/-
0584 2172 5826 6758 6884
7894 9089 9378 9567 9941
6th Prize Rs.50/-
0096 1152 3099 4789 6355 7879
0192 1395 3310 4842 6444 8293
0208 1614 3312 5026 6479 8372
0227 1704 3350 5118 6489 8382
0253 1783 3591 5174 6620 8389
0334 1785 3690 5178 6691 8747
0354 2033 3791 5249 6743 8839
0379 2071 3828 5265 6752 9149
0512 2230 3908 5321 6898 9178
0739 2272 3911 5376 7061 9220
0772 2278 3971 5398 7319 9295
0791 2311 4098 5425 7504 9666
0815 2586 4367 5450 7602 9723
0980 2739 4428 5582 7615 9847
1053 2757 4435 5627 7645 9918
1056 2854 4639 5793 7675
1057 2950 4752 5804 7687

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 369751
2nd Prize Rs.7000/- 80587
3rd Prize Rs.3500/-
34392 36350 37304 43632 46993
51515 59922 60289 73327 97346
4th Prize Rs.200/-
1924 2069 2417 2492 2678
3523 3838 5799 8536 9957
5th Prize Rs.100/-
1912 1936 2063 2186 4978
5480 5803 6781 9717 9998
6th Prize Rs.50/-
0074 1485 3288 5098 6953 8618
0077 1965 3304 5306 7000 8767
0148 1968 3329 5312 7156 8930
0228 2111 3346 5366 7255 8974
0315 2179 3378 5422 7300 9107
0356 2191 3483 5451 7354 9192
0408 2233 3515 5642 7692 9328
0428 2713 3529 5959 7770 9345
0506 2716 3723 5961 7846 9398
0759 2723 3901 6042 7865 9439
0838 2791 3946 6431 7917 9497
0914 2798 4079 6444 8007 9596
1203 2803 4155 6458 8041 9638
1220 2915 4222 6613 8114 9792
1293 3181 4465 6642 8214 9811
1421 3191 4534 6887 8419
1443 3212 5039 6931 8462

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 796874
2nd Prize Rs.7000/- 60047
3rd Prize Rs.3500/-
05693 17231 18064 26678 29719
32567 36266 75942 82098 85207
4th Prize Rs.200/-
1457 2145 3736 4097 5519
6675 6980 8189 8375 9653
5th Prize Rs.100/-
0830 1326 2626 2755 2975
4383 7477 8179 8315 8966
6th Prize Rs.50/-
0138 2348 3835 5413 7036 8647
0246 2704 3908 5426 7143 8748
0479 2802 3949 5430 7153 8755
0523 2814 4040 5645 7196 8770
0525 2859 4239 5736 7404 8774
0569 3220 4316 5778 7416 8842
0602 3266 4318 6309 7558 8977
0730 3282 4322 6402 7592 9066
0924 3414 4422 6406 7594 9277
0949 3514 4432 6573 7657 9355
1076 3545 4439 6606 7690 9379
1092 3564 4575 6643 7979 9535
1100 3622 4775 6740 8053 9604
1761 3633 4828 6762 8150 9887
1905 3740 5045 6777 8192 9923
2086 3806 5095 6840 8345
2183 3813 5333 6958 8492

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 997632
2nd Prize Rs.7000/- 35271
3rd Prize Rs.3500/-
16251 17088 34472 45493 60332
62310 66261 70697 85985 99567
4th Prize Rs.200/-
0520 0770 1371 1835 2021
2763 2883 3572 4443 8120
5th Prize Rs.100/-
1163 2792 3441 4034 4043
5344 6655 6953 7243 7351
6th Prize Rs.50/-
0003 1718 3450 5239 6876 8622
0225 1919 3517 5275 6943 8739
0334 1997 3544 5338 7031 8850
0366 2105 3661 5421 7039 8909
0397 2106 3846 5549 7044 8926
0434 2167 3948 5644 7049 9064
0479 2256 4094 5738 7136 9210
0548 2266 4232 5764 7220 9470
0566 2557 4347 5774 7224 9551
0602 2663 4600 5977 7678 9572
0636 2712 4665 5979 7918 9669
0808 2821 4786 6029 7947 9734
1285 2980 4806 6191 8054 9889
1351 3101 4971 6371 8187 9917
1498 3263 4997 6527 8367 9945
1507 3269 5127 6551 8589
1550 3342 5170 6780 8597

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 889711
2nd Prize Rs.7000/- 24178
3rd Prize Rs.3500/-
02007 23419 26076 35399 38326
39070 42802 71152 79863 89877
4th Prize Rs.200/-
0838 1748 2713 2931 3087
4939 5531 5539 5621 9007
5th Prize Rs.100/-
1345 1632 2229 2369 3414
5129 5487 6803 7843 7886
6th Prize Rs.50/-
0300 1588 2941 5306 7241 8677
0374 1631 3277 5316 7264 8730
0487 1651 3301 5450 7288 9080
0516 1723 3381 5578 7401 9155
0704 1745 3398 5700 7477 9175
0714 1779 3560 5804 7484 9250
0737 1802 3564 6031 7573 9438
0805 1946 3616 6052 7724 9453
0841 1976 3708 6063 8140 9464
0899 2248 3736 6085 8174 9489
0931 2258 3773 6125 8309 9502
1123 2297 3843 6157 8411 9508
1262 2330 3970 6547 8425 9702
1332 2338 4382 6656 8498 9732
1352 2507 4975 6948 8524 9914
1424 2691 4999 7001 8568
1573 2697 5197 7208 8594

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 834346
2nd Prize Rs.7000/- 49582
3rd Prize Rs.3500/-
01387 23241 27181 31306 44271
49881 77958 89501 93053 94083
4th Prize Rs.200/-
0207 1449 2791 3346 5518
5904 6965 7174 8797 9136
5th Prize Rs.100/-
0102 0351 0688 1120 2976
3661 4835 5437 7788 8697
6th Prize Rs.50/-
0281 2256 3746 5344 7052 8331
0342 2338 3812 5496 7076 8377
0672 2366 3818 5500 7138 8632
0822 2415 4088 5816 7146 8648
0876 2481 4196 5969 7153 8667
0927 2586 4203 6041 7286 8684
1119 2683 4211 6061 7362 9146
1203 2685 4225 6318 7368 9332
1264 2709 4425 6361 7465 9372
1354 2762 4741 6418 7824 9533
1356 2824 4850 6688 7936 9535
1413 3154 4944 6706 7977 9663
1483 3423 4946 6732 8054 9715
1529 3424 5079 6759 8073 9811
1530 3473 5162 6777 8144 9814
1845 3581 5209 6790 8281
1936 3656 5331 6963 8317

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 226184
2nd Prize Rs.7000/- 47144
3rd Prize Rs.3500/-
05630 12696 16698 20957 44293
56351 56436 62049 91152 95061
4th Prize Rs.200/-
1995 2042 2521 2904 3015
4285 8217 8479 8824 9592
5th Prize Rs.100/-
2731 3873 4041 4319 4531
5118 6811 6940 7381 8712
6th Prize Rs.50/-
0228 2309 3903 5262 6617 8657
0342 2321 3921 5346 6654 8697
0420 2390 4025 5397 6657 8698
0499 2435 4049 5423 6923 8742
0520 2458 4073 5460 7050 8850
0551 2494 4181 5486 7210 9053
0628 2896 4353 5521 7261 9163
0756 2997 4419 5529 7452 9248
0881 3027 4635 5606 7869 9278
0972 3270 4639 5743 7943 9375
1080 3325 4656 5809 8049 9581
1149 3448 4706 5847 8193 9754
1230 3491 4708 5985 8303 9830
1345 3492 4745 6318 8436 9926
1729 3505 4859 6467 8487 9991
1905 3706 4908 6541 8551
2198 3886 5192 6562 8643

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462747
2nd Prize Rs.7000/- 24865
3rd Prize Rs.3500/-
00519 07031 08358 21159 25871
28947 37037 80900 91834 97098
4th Prize Rs.200/-
0021 1026 1385 3977 4415
5664 8171 8546 8694 9669
5th Prize Rs.100/-
0816 1474 1889 2963 4050
4231 4830 5153 7089 8094
6th Prize Rs.50/-
0016 1328 3562 5271 6705 8441
0105 1418 3749 5372 6737 8627
0268 1508 3827 5394 6756 8711
0272 1555 3880 5444 6788 8740
0387 1610 3925 5485 6831 8893
0431 1922 3990 5643 6852 8894
0615 1972 4105 5667 6885 8994
0778 2013 4189 5786 6920 9001
0853 2147 4286 5806 7002 9033
0907 2423 4328 5861 7117 9065
0966 2495 4362 5877 7148 9117
0996 2728 4465 5989 7184 9242
1020 2839 4466 6072 7457 9741
1021 2924 4757 6326 7611 9810
1132 3191 4987 6378 7664 9980
1172 3379 5171 6587 8115
1193 3503 5231 6684 8363

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 745691
2nd Prize Rs.7000/- 35168
3rd Prize Rs.3500/-
00903 08956 32734 33660 37338
39704 47801 80671 86162 94832
4th Prize Rs.200/-
0256 1992 3217 4260 4894
5561 6679 8032 8687 9168
5th Prize Rs.100/-
0521 0596 1179 1562 3371
6300 7094 7478 9213 9912
6th Prize Rs.50/-
0225 1404 3070 5117 6275 8373
0247 1608 3174 5151 6303 8446
0250 1623 3202 5260 6639 8587
0314 1783 3218 5337 6884 8851
0350 2124 3332 5524 7005 8931
0411 2285 3483 5525 7022 8942
0563 2338 3545 5604 7058 9097
0662 2345 3619 5621 7154 9140
0896 2456 3951 5629 7374 9167
1033 2465 4144 5711 7394 9258
1043 2539 4207 5743 7398 9284
1092 2675 4363 5872 7507 9389
1142 2765 4423 5980 7646 9479
1154 2830 4543 6064 7792 9521
1218 2881 4582 6093 7884 9814
1228 3020 4741 6121 7996
1285 3064 5004 6258 8187

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 948899
2nd Prize Rs.7000/- 72718
3rd Prize Rs.3500/-
15646 26438 37418 48546 59586
59814 61437 72196 83655 94910
4th Prize Rs.200/-
0654 3033 3180 4299 5564
5606 5772 7556 8259 8423
5th Prize Rs.100/-
0023 0395 0850 1482 2952
5283 6207 8695 9855 9870
6th Prize Rs.50/-
0144 1589 3591 4681 6573 8839
0146 1634 3750 4882 6598 8966
0251 1775 3777 4902 6927 9029
0285 1883 3839 4917 6985 9075
0530 2159 3936 5011 7235 9124
0553 2182 4081 5098 7296 9189
0633 2241 4221 5201 7323 9372
0638 2423 4230 5224 7358 9468
0664 2436 4258 5309 7460 9502
0698 2593 4328 5311 7500 9508
0869 2830 4395 5383 7763 9643
0918 2868 4426 5859 8292 9685
1107 2896 4444 5952 8311 9776
1142 3087 4486 6328 8390 9891
1336 3194 4562 6350 8575 9941
1466 3369 4574 6405 8694
1519 3419 4635 6559 8792

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 469772
2nd Prize Rs.7000/- 93405
3rd Prize Rs.3500/-
14101 14673 25142 25931 36639
47608 58987 69318 71494 82638
4th Prize Rs.200/-
0721 1148 4181 5383 5599
6278 7453 7662 8433 8774
5th Prize Rs.100/-
0806 1110 1705 1722 2672
4477 4686 6001 8980 9371
6th Prize Rs.50/-
0074 1830 4060 5226 7287 8222
0116 1841 4071 5294 7293 8237
0290 1907 4161 5486 7449 8238
0353 1957 4230 5633 7528 8489
0506 1973 4233 5946 7572 8707
0714 2007 4239 5978 7592 9370
0990 2151 4367 6218 7594 9557
1026 2435 4490 6298 7604 9608
1101 2533 4663 6299 7744 9624
1316 2580 4698 6380 7746 9687
1400 2635 4790 6550 7783 9821
1529 2689 4861 6604 7872 9834
1613 2909 4899 6683 8014 9862
1759 2911 5021 6856 8087 9921
1779 3236 5067 6914 8113 9969
1800 3796 5179 7003 8140
1827 3972 5197 7025 8168

150 మందికిపైగా ఎఇఓ ఉద్యోగులపై

# సస్పెన్షన్ వేటు

## సర్వేకు ఒప్పుకోలేదని ఎఇఓలను సస్పెండ్ చేస్తారా?

## ప్రభుత్వంపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు22:** డిజిటల్ క్రాప్ సర్వేను వ్యతిరేకిస్తున్న ఏఈవోలను ప్రభుత్వం క్రమశిక్షణ చర్యల పేరుతో దారికి తెచ్చేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా 150 మందికి పైగా ఏఈవోలపై సస్పెన్షన్ వేటు వేసినట్లుగా సమాచారం. యూనియన్లు పెట్టినా, ప్రభుత్వం చెప్పిన పని చేయడానికి నిరాకరించిన వేటు తప్పదంటూ ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఏఈవోలు మండిపడుతున్నారు. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లపై ప్రభుత్వం వేదింపులను ఆపాలని,సస్పెన్షలను ఎత్తివేసి చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఈవోలు శంషాబాద్‌లో సమావేశమై డిజిటల్ క్రాప్ సర్వే చేయబోమని,తగిన భద్రతను,సహాయకులను అందిస్తేనే అందుకు సిద్ధమని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏఈవోలపై చర్యలకు ఉపక్రమించినట్లుగా తెలుస్తోంది. వ్యవసాయ రంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)ని సృష్టించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం డిజిటలన అగ్రిమిషన్ పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా తొలి దశలో 12 రాష్ట్రాలను ఎంపిక చేశారు. అక్షాంశ,రేఖాంశాలతో పాటు ఆయా రాష్ట్రాల్లోని ప్రతి భూమికి సంబంధించిన చిత్రాలను తీయడం, పంటల ఆన్‌లైనన డేటాబేస్ తయారు చేయడం డిజిటల్ క్రాప్ సర్వే ముఖ్య ఉద్దేశం. తెలంగాణలో డిజిటల్ సర్వే నిర్వహించాలని ఇప్పటికే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఏఈఓలను ఆదేశించింది. డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో ఏఈఓలను వేధించడం తగదని, సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం దారుణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఓ ప్రకటనలో ఖండించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో పక్క రాష్ట్రాల్లో ఏజెన్సీలు,ఇతర శాఖల సహాయంతో కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా సర్వే జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏఈఓల నెత్తిన రుద్దుతున్నారని ప్రశ్నించారు. ఏఈఓల విజ్ఞప్తి మేరకు డిజిటల్ క్రాప్ సర్వేకు అవసరమైన సహాయకులను నియమించడం,ఏజెన్సీలకు పనిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఏఈఓలలో అత్యధికులు మహిళలు ఉన్నారు. క్రాప్ సర్వే పేరుతో వారిని నిర్మానుష్య వ్యవసాయ కమతాలకు ఎలాంటి రక్షణ లేకుండా ఎలా పంపిస్తారు? వారి భద్రతకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వారు ఇప్పటికే 49 రకాల విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా వారి మీద బరువు ఎందుకు పెడుతున్నారు? ఔట్ సోర్సింగ్ మీద పనిచేస్తున్న వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించడం ఎంత వరకు సమంజసం, ప్రాజాపాలన అంటే బెదిరింపులేనా అని మండిపడ్డారు.

# ధరణి పోర్టల్ ఎన్‌ఐసికి అప్పగింత

>> ఎలాంటి ముందు చూపు లేకుండా హడావుడిగా తొందరపాటు నిర్ణయాలతో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా తెలంగాణ రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొందని ఆరోపించారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు తెలంగాణకు చెందిన 1.56 కోట్ల ఎకరాల భూమిని టెర్రాసిస్ అనే విదేశీ కంపెనీకి తాకట్టు పెట్టారనీ, ఒరిస్సా రాష్ట్రంలో ఈ సంస్థ పనిచేసి విఫలమైందన్నారు. ఇటువంటి సంస్థకు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ నేతలు కట్టబెట్టినట్లు మంత్రి దుయ్యబట్టారు. లక్షలాది ఎకరాలకు చెందిన కోట్లాది ఎకరాల వ్యవసాయ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ బాధ్యతలు చూసిన కేసీఆర్, ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన కేటీఆర్ ఏకపక్షంగా యధేచ్ఛగా విదేశీ కంపెనీలకు అప్పగించగా ఐదేళ్లపాటు ధరణి పోర్టల్ రైతులను నానా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఎన్నికల హామీల్లో ప్రకారం ధరణి పోర్టల్ విదేశీ కంపెనీల చేతుల్లో నుంచి ప్రభుత్వం చేతిలోకి తీసుకుంటుందని చెప్పామనీ, దీని ప్రకారం ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్‌ఐసికి ఇవ్వడం జరిగిందనీ, తద్వారా 71,00,000 ఖాతాల రైతుల భూములకు పూర్తి రక్షణ లభించినట్లు అయిందన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తాము ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విదేశీ కంపెనీ చేతుల్లో ఉన్న తెలంగాణ భూములను కాపాడుకోవడానికి ఆ కంపెనీ రద్దుకు నిర్ణయించామని వెల్లడించారు. 2020 అక్టోబర్‌లో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ దారితప్పి లోపభూయిష్టంగా మారి ప్రజానీకానికి శాపంగా పరిణమించిందన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సమాధి చేసిందనీ, ఆ నాటి ప్రభుత్వ పెద్దల దాష్టీకానికి ప్రజలు అనుభవించిన బాధలు అన్నీ ఇన్నీ కావనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కష్టాన్నింటికీ చరమగీతం పాడుతుందని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.



మండలి భవనంపై మంగళవారం సమీక్ష జరిపిన స్పీకర్ ప్రసాద్ కుమార్, చైర్మన్ సుఖేందర్, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు

# అసెంబ్లీకి కొత్త రూపు

>> అసెంబ్లీ భవనాన్ని రెనెవోట్ చేస్తుందన్నారు.3 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. నిజాం హయాంలో ఎలా కట్టారో అలాగే ఉండేటట్లుగా మార్పులు చేస్తున్నారని, పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ,కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిలింగ్‌కు వెళ్లాలంటే వెహికిల్‌లో సిఎం, మంత్రులు వస్తుందని,ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. ఆసఫ్ జాహీల నిర్మాణ శైలితో ఉన్న అసెంబ్లీ పాత భవనాన్ని... అదే నిర్మాణ కౌశలంతో అద్భుతంగా పునరుద్ధరిస్తున్నామని మంత్రి చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో 3 నెలల్లో శాసనమండలి భవనం అందుబాటులోకి రానుందన్నారు.

అనంతరం కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్ అయ్యారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్‌సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ అని దుయ్యబట్టారు. కెటిఆర్ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో ఒక్కసీటు రాకునా...అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించినా కెటిఆర్‌కు బుద్ధి రాలేదన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ పేదవాళ్లకుఇ తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని ఆయన ప్రశ్నించారు.

# విజిలెన్స్ డిజితో ఘోష్ సమావేశం

## రెండు విడుతలుగా 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్

## నేటి నుంచి పిసి ఘోస్ విచారణ ప్రారంభం

**హైదరాబాద్ అక్టోబరు 22, ప్రభాతవార్త :** మేడిగడ్డ వైపల్యెం పై విచారణ జరుపుతున్న జస్టీస్ పీసి ఘోష్ మంగళవారం విజిలేన్స్ డిజీ కొత్తకొట శ్రీనివార్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో సమావేశమై మేడిగడ్డ వైపలైలాను చర్చిచారు, ఈ సందర్భంగా విజిలేన్స్ డిజీ మాట్లాడుతూ ఫైనల్ రిఫోర్టున్ విచారణ ఆంశాలను కుడికరించి వచ్చే నాలుగైదు రోజుల్లో అందిస్తామని జస్టిస్‌కు హామి ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే రాజీవ్ రతన్ డీజీగా ఉన్నప్పుడు అసెంబ్లీకి సమర్పించిన మద్యతర నివేదికతో పాటు అనంతర సాగిన విచారణ అంశాలను సాకేతిక అంశాలను డీజీ కొత్తకొట శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మేడిగడ్డ ప్రాజేక్టుకు సంబంధి వివిధ కార్యాలయాల్లో తనిఖీ చేసి స్వాధినం చేసుకున్న డాక్యుంమెట్లను కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందిస్తామి తెలిపిలనట్లు సమాచారం.బుధవారం నుంచి జస్టిస్ పీసీ ఘోష్ అక్టోబర్ 29 వరకు మేడిగడ్డ పాత్రదారులైన, సూత్రదారులైన ఇజనీరింగ్ అధికారులను కాస్ట్ ఆండ్ వర్క్ అకౌంట్స్ అధికారులను ఇతర అకౌంటిగ్ అధికారులను స్టేట్ డ్యాం డిజేనింగ్ అధికారులను రిటైర్డ్ ఇజనిరింగ్ ఉన్నత అధికారలును క్రాస్ ఎజ్ఞామినేషన్ చేయనున్నారు.క్రాస్ ఎజామినేసన్ రెండు విదుతలుగా కొనసాగనున్నది. ఎడిఎస్‌ఏ విజిలెన్స్ అధికారులు త్వరగా నివేధిక ఇవ్వలని పీసీ ఘోష్ సమవేశంలో ఆధేశించినట్లు తెలిసింది. విజిలెన్స్, ఎడిఎఫ్ఏ నివేదిక వచ్చాకా వాటిని పరిశీంచి గత పదేళ్ళుగా నీటిపారుదల మంత్రిత్వ శాఖా నిర్వహించిన ప్రజాప్రతిధితులను కూడా సమన్ చేసేందుకు కూడా ఉన్న న్యాయ పరమైన అంశాలపై కూడా చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 20019 నుంచి 23 వరకు నీటిపరుదాల శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అంతకు ముందు తన్నీరు హరిష్ రావు 2018 వరకు నీటి పారుదల మంత్రిగా ఉండేవారు. వీరి విచారణతో తుది అంకం ముగియనున్నది. ఇదే క్రమములో సాగునీటి రంగ నిఫునులు వి. ప్రకాశ్‌రావును కూడా మళ్లి విచారణకు పిలువనున్నారు. తుమ్మడి హట్టివద్ద ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యమని మహారాష్ట్రలోని వైల్డ్ లైఫ్ అభయరాణ్యం ముప్పుకు కేంద్రం నుంచి అనుమతులు రావని అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకొదని గోదావరి జలాల మేడిగడ్డ సరైన వేదికని ఇప్పుకే ప్రకాశ్ పీసీ ఘోష్‌కు వివరించారు.కేంద్ర జలశక్తి సలహాదారు విద్యుత్ నిపునులు కే. రఘు మేడిగడ్డను కేవలం కమిషన్ల కోసమే కట్టారని ఆఫిడేవిట్లు దాఖాలు చేశారు. పీసీ ఘోష్ కాలపరిమీతిని ఇప్పటికి రెండు పరియయాలు పెంచారు.త్వరలో కాలపరిమితి ముగియనుడడంతో విచారణ వేగాని పెంచనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.1.19
పునర్వసు పూర్తి
వర్జ్యం : సా.5.56-7.35
దు.11.36-12.23
శుభసమయం: ఉ.6.30-7.15
(2)సా.7.40-8.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** నూతన ప్రయత్నాలు సఫలమవుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**వృషభం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. రాజకీయ, కళారంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మిథునం:** అకారణంగా వివాదాలు ఏర్పడినా జీవితభాగస్వామి సలహాతో పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయాలలో సొంతఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. ప్రయాణాలుచేస్తారు.

**కన్య :** సంతానానికి నూతన విద్యా, ఉద్యోగ యత్నాలు లభిస్తాయి. బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన కష్టానికి ఫలితం దక్కుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** తండ్రి నుండి ఆస్తి లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. శుభవార్తలువింటారు.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కుంభం:** చిరకాల కోరిక నెరవేరే సమయం. ఉద్యోగాలలో విశేష ఆదరణ పొందుతారు. వస్తు, వస్త్రా కొనుగోలు.

**మీనం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కేరళకు సిఎం రేవంత్

>> గెలిచారు. నిబంధనల ప్రకారం ఏదైనా ఒక్కచోటు నుంచి మాత్రమే ఎంపీగా కొనసాగాల్సి ఉండటంతో వయనాడ్ స్థానానికి రాహుల్ రాజీనామా చేశారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక ప్రకటించగా... కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ పోటీ చేయనున్నారు. బుధవారం వయనాడ్ స్థానానికి ప్రియాంక నామినేషన్ వేయనుండగా, ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు.

# టెల్ అవీవ్ సబర్బన్‌లపై హెజ్‌బొల్లా దాడులు

## అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో నిలిచిన విమాన రాకపోకలు

**టెల్ అవీవ్, అక్టోబరు 22:** హెజ్‌బొల్లాను నిర్వీర్యం చేసే లక్ష్యంతో ఇజ్రాయెల్‌లోని ఐడిఎఫ్ దళాలు నిర్విరామంగా కృషిచేస్తున్న తరుణంలో హెజ్‌బొల్లా ఇజ్రాయెల్ రాజధాని నగరం టెల్ అవీవ్ సరిహద్దులపై బాంబుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్‌కు ఉన్న నిఫా సంస్థ బేస్‌పై దాడులకు ఉపక్రమించింది. 8200 మందివరకూ ఉన్న మిలిటరీ ఇంటెలిజెన్స్ బేస్‌పై హెజ్‌బొల్లా దాడులు జరిపింది.

గిలిలాట్‌బేస్ ఇజ్రాయెల్ మిలిటరీ నిఫా వ్యవస్థకు స్థావరంగా నిలిచింది. ఈ స్థావరాన్నే లక్ష్యంగాచేసుకని హెజ్‌బొల్లా రెండు సాల్వో రాకెట్లుప్రయోగించింది. లెబనాన్‌లో హెజ్‌బొల్లాకు ఆర్థికవనరులు అందిస్తున్న సంస్థలపై దాడులుచేస్తున్నట్లు ప్రకటించిన మరుక్షణమే హెజ్‌బొల్లాపై దాడులకు ఉపక్రమించారు. మొత్తం బీరూట్‌లోని దక్షిణ సబర్బన్‌ప్రాంతాల్లో 11 ఇజ్రాయెలీ దాడులు జరిగాయి. అల్‌ఖర్ద్ అల్‌హసన్‌సంస్థ హెజ్‌బొల్లా ఆర్థికవనరులు అందిస్తున్న సంస్థగా గుర్తించి దాడులు జరపడంతో అటు హెజ్‌బొల్లాకూడా ఇజ్రాయెల్ దళాల దృష్టిని మరల్చి టెల్ అవీవ్ సబర్బన్‌లపై దాడులుచేసింది. కాగా హెజ్‌బొల్లా దాడులతో టెల్ అవీవ్‌కు మొత్తం విమాన రాకపోకలు నిలిచిపోయాయి. మంగళ వారమే టెల్ అవీవ్‌లోని నిరిట్‌ప్రాంతంపై క్షిపణులతో దాడులుచేసింది. బెన్‌గురియన్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో విమానరాకపోకలు మొత్తం నిలిచిపోయాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంనేపథ్యంలో యుఎస్ విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న క్రమంలోనే హెజ్‌బొల్లా దాడులకు దిగడం ఆందోళనకరంగా మారింది.



# మరో సియోల్ కానున్న హైదరాబాద్ నగరం

## మూసీ ప్రక్షాళనతో కలలకు సాకారం

### కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల పర్యటనలో భాగంగా రెండోరోజు పలు ప్రాంతాలలో పర్యటించారు. రెండోరోజు పర్యటనలో భాగంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లోని హన్ రివర్ బోర్డు డిప్యూటీ మేయర్ జో యంగ్ టీ, బోర్డు డైరెక్టర్లు యంగ్ హాక్, పార్క్ జిన్ యంగ్, యున్ సీక్ హవన్, లీలతో హాంకాంగ్ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎంపి చామల కిరణ్‌కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్‌లు ఉన్నారు. హాన్‌నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై అధ్యయనం చేశారు. ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ హన్ నదికి ఇరువైపులా బైక్ పాత్ కోసం 78 కిలోమీటర్లు నిర్మించబడిందన్నారు. సందర్శకుల సంఖ్య రోజుకు సుమారు 180000, సంవత్సరానికి 66.9 మిలియన్లు ఉంటుందన్నారు. ఈనదీ పరివాహక ప్రాంతంలో మొత్తం పునరుజ్జీవనం జరిగిన ప్రాంతాలు 57.1 కిలోమీటర్లు అన్నారు. హాన్‌నది ప్రాంతాలు పునరుజ్జీవనం చేసిన తరువాత సియోల్ నగరం రూప రేఖలు మారాయన్నారు. హాన్‌నది ప్రాంతాలు పునరుజ్జీవనం చేసిన తరువాత సియోల్ నగర రూపు రేఖలు మారాయన్నారు. నదికి ఇరువైపులా 40 షాపింగ్ కాంప్లెక్స్, పునరాభివృద్ధితో కూడి 50 కాంప్లెక్స్‌లు ఉన్నాయన్నారు. గ్లోబల్ సిటీ పోటీ తత్వంలో సియోల్ ఏడవ స్థానంలో ఉందన్నారు. హాంగాంగ్ పునరాభివృద్ధితో జరిగిందన్నారు. మూసినది ప్రక్షాళన చేసి తీరుతామని, హైదరాబాద్ నగరాన్ని సియోల్ నగరంగా అభివృద్ధి చేస్తామని, ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.



ప్రసంగిస్తున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఫొటోగ్రాఫర్లది గణనీయ పాత్ర

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర చరిత్రలో నిలిచి ఉంటుందని రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై ప్రమాణస్వీకారం చేయించి ప్రసంగించారు. ఫోటోగ్రాఫర్లను అని మంత్రి ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమంలో వీరంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమవంతు పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పల్లె రవికుమార్‌గౌడ్, శ్రీధీ ఛానల్ చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సంఘం అధ్యక్షుడు ఎస్.కె.హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా లడేరవి, కోశాధికారిగా భూమిడి మాధవరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.

# పిడుగుపడి తండ్రి, కూతురు మృతి

### ముద్దులపల్లిలో విషాదఛాయలు

**కామేపల్లి, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పిడుగుపాటు తండ్రి, కూతురును బలిగొన్న విషాద సంఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని ముద్దులపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు... ముద్దులపల్లి గ్రామానికి చెందిన చింతల లింగస్వామి (50),కుమార్తె చింతల కావేరి (18) తమ పత్తి చేనులో పనులు చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో వారి సమీపంలోనే పిడుగుపడింది.దీంతో తండ్రి, కూతురు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకొని తండ్రి, కూతురు మృతి చెందిన తీరును చూసి కన్నీటి పర్యంతమయ్యారు.కూతురు కావేరి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది.దసరా సెలవులకు వచ్చి తండ్రికి చేదోడు వాదోడుగా ఉండేందుకు చేనుకు వెళ్ళింది.అయితే ఆమె మృతి చెందడంతో తోటి విద్యార్థులు సైతం గుండెలు పిక్కటిల్లేలా విలపించారు.స్థానికులు కారేపల్లి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, కామేపల్లి తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై బి.సాయికుమార్‌లకు సమాచారం అందజేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద తీరును పరిశీలించారు.అనంతరం తండ్రి, కూతురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.తండ్రి, కూతురు పిడుగుపాటుతో ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.గ్రామస్తులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.పిడుగుపడి మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరగా మృతునికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

# కిసాన్ కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తాం

### టిపిసిసి అధ్యక్షుడుమహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కిసాన్ కాంగ్రెస్ పాత్ర చాలా ఉందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. మార్కెట్ కమిటీలలో నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత కల్పించాలని కిసాన్ కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ పదవులు, మార్కెట్ కమిటీలలో, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఆత్మకమిటీలతో అవకాశాలు ఇస్తామన్నారు. పార్టీలో, స్థానిక సంస్థలలో అవకాశాలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేసిందన్నారు.

రైతు రుణమాఫీ దేశంలోనే 18వేల కోట్ల రూపాయలు ఇవ్వగలిగామని, రైతు బంధు కూడా ఇచ్చామన్నారు.

కొంత మంది ఎమ్మెల్యేలు కార్యకర్తలను నిర్లక్ష్యంగా చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. రాబో యే స్థానిక ఎన్నికల్లో రైతులు పూర్తిగా పాల్గొని విజయం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

నియోజకవర్గ నాయకులు సమన్వయం చేయాలన్నారు. పనిచేసిన నాయకులకు అవకాశం ఇచ్చామని, అనుబంధ సంఘాల చైర్మన్లకు అవకాశం ఇచ్చినట్లు కిసాన్ కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ దిగజారి మాట్లాడుతుని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కోట్లాది రూపాయలు వ్యయం చేసి సోషల్ మీడియాతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యకర్తలు బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు అన్వేష్‌రెడ్డి, కోదండరెడ్డిలు పాల్గొన్నారు.

### బాధలో ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బాధలో ఉండి తన ఆవేదన వ్యక్తం చేశారని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడి హత్యపై మాట్లాడుతూ జీవన్‌రెడ్డి సొంత అనుచరుడు హత్యకు గురికావడంతో తీవ్ర మనస్తాపానికి గురి అయ్యారన్నారు. జీవన్‌రెడ్డి ఆవేదనలో ఉండి మాట్లాడారని అన్నారు. తాను జీవన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడానని అన్నారు. పోలీసులతో కూడా తాను మాట్లా డినట్లు, హత్యకు సంబంధించిన సమాచారం తీసుకున్నట్లు తెలిపారు. హత్య చేసి నిందితుడు పోలీసులకు లొంగిపోయారన్నారు. హత్యపై విచారణచేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులకు చెప్పానన్నారు. సీనియర్ మంత్రిగా శ్రీధర్‌బాబు ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

# దేశవ్యాప్తంగా సిఆర్‌పిఎఫ్ స్కూళ్లకు బాంబు బెదరింపులు

## హైదరాబాద్‌లోని అన్ని పాఠశాలల్లో పోలీసుల తనిఖీలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక సిఆర్‌పిఎఫ్ పాఠశాలలకు మంగళవారం బాంబు బెదరింపులు వచ్చాయి. మూడు రోజుల క్రితం ఢిల్లీలోని రోహిణి వద్ద గల సిఆర్‌పిఎఫ్ స్కూల్ వద్ద బాంబు పేలుడు జరిగిన తరువాత ఈ బెదిరింపులు రావడంతో ఈ విభాగం ఆధ్వర్యంలో గల అన్ని పాఠశాలల లో పోలీసులు తనిఖీలు చేబట్టారు. హైదరాబాద్‌లో కూడా సిఆర్ పిఎఫ్‌కు అనేక పాఠశాలలు వున్నాయి. వీటిలో శివార్లలోని జవహర్‌నగర్, నగరంలోని చాంద్రా యణగుట్టలో గల పాఠశాలలు ముఖ్యమైనవి. బాంబు బెదిరింపులు ఢిల్లీ పోలీసులకు రాగా వారు వెంటనే దేశవ్యాప్తంగా గల అన్ని సిఆర్‌పిఎఫ్ పాఠశాలల నిర్వాహకులను, అక్కడి పోలీసులను అప్రమత్తం చేశారు.

తనిఖీల సందర్భంగా పాఠశాలలో వున్న విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని పోలీసులు బయటకు పంపించి బాంబు స్క్వాడ్ బృందం, జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయితే ఎక్కడా ఎలాంటి బాంబు లేకపోవడంతో పోలీసులు, సిఆర్‌పిఎఫ్ పాఠశాలల యాజ మాన్యాలు ఊపిరి పీల్చుకున్నాయి. కాగా ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు.

బాంబు బెదరింపులకు సంబం ధించి పోలీసులతో పాటు సిఆర్‌పిఎఫ్ పాఠశాలల నిర్వాహకులకు మెయిల్ ద్వారా సమాచారం అందగా ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో విచారణ చేబట్టారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

## రెండోరోజు పేపర్-1, 70 శాతం మంది హాజరు

## 27 వరకు కొనసాగనున్న పరీక్షలు

## నేడు పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండర్ జియోగ్రఫీ

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొన సాగుతున్నాయి. సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ జనరల్ ఇంగ్లీష్‌ను నిర్వహించగా.. మంగళవారం నుంచి సబ్జెక్టు పరీక్షలు ప్రారంభం అయ్యాయి. మంగళవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్షను నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ప్రారంభమయ్యాయి.

పరీక్షలను వాయిదా వేయా లన్న అభ్యర్థుల ఆందోళనల మధ్య సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. గట్టి పోలీసు బందో బస్తు మధ్య పరీ క్షలు కొనసాగుతు న్నా యి. ఈ నెల 27 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి.

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కాగా.. మధ్యాహ్నం 1.30 గంటలకే పరీక్షా కేంద్రం గేట్లను మూసి వేస్తున్నారు. 1.30 లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతిస్తున్నారు. ఆ తరువాత వచ్చిన వారిని పోలీసులు అను మతించడం లేదు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. ప్రిలిమ్స్‌కి 4,03,667 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,02,172 మంది పరీక్షకి హాజరయ్యారు. అందులో 31,383 మంది 1:50 మెరిట్ ప్రకారం మెయిన్స్ పరీక్షలకి ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి ... మొత్తం 46 కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వ హిస్తున్నారు. రెండో రోజు 70 శాతం మంది పరీక్షలకి హాజరయ్యారు. నేడు( అక్టోబర్23న) పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండర్ జియోగ్రఫీ, అక్టోబర్ 24న పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్, అక్టోబర్ 25న పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, అక్టోబర్ 26న పేపర్-5 సైన్స్ అండ్‌టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్ ప్రిటేషన్, 27న పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ సబ్జెక్టులపై వ్యాసరూప విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ జెఎసి కార్యాచరణ

## ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుంచి ప్రారంభం

## జనవరి 23న బైక్ ర్యాలీలు.. 30న మానవహారాలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్రన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగ, గజిటెడ్ అధికా రులు, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం 206 సంఘాల బాధ్యు లతో టీఎన్‌జీవో భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. అనంతరం జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈ నెల 21లోపుగాన ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే.. ఉద్యోగుల ఒత్తిడి మేరకు ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఈ నెల 18న జేఏసీ నాయకులు సీఎస్‌కి విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తప్పనిసరి పరిస్థితుల్లో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాల్సి వస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల్లో కొన్నిటిని తీర్చినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. అయితే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైతే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను, పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని .. పీఆర్‌సీ ఏర్పాటు చేసి మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ అమలు చేస్తామని అలాగే ఉద్యోగ, పెన్షనర్లందరికీ హెల్త్‌కార్డులను మంజూరు చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పారని జేఏసీ నాయకులు తెలిపారు. వాటితోపాటు 317 జీవోలో జరిగిన అనేక తప్పులను సవరించి ఉద్యోగులందరికీ న్యాయం చేసేట్టుగా అనే ఉద్యోగ అనుకూల విధానాలను చేపడతామని చేయడంతో యావత్ తెలంగాణ ఉద్యోగవర్గం కొత్త ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు పూర్తికావొస్తోందని.. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చేర్చిన ప్రధాన ఉద్యోగుల 6 డిమాండ్లతోపాటు ఇతర 44 డిమాండ్లు కలిపి దాదాపు 50 డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ తరఫున ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రికి అనేక సందర్భాల్లో వినతిపత్రాలు ఇచ్చినట్టు జేఏసీ నేతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాలను ఒక చోటకు చేర్చుకొని తెలంగాణ ఉద్యోగ జేఏసీని సుమారు 206 సంఘాల నేతృత్వంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 10 లక్షల మంది ఉద్యోగ వర్గానికి నేతృత్వం వహిస్తున్న జేఏసీ నేతలను పిలిచి మాట్లాడతారని భావించామని.. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాల్సి వస్తోందన్నారు. ఈ నెల 23 నుంచి 30 వరకు 33 జిల్లాల్లో టీజీఈజేఏసీ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానించినట్టు జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ 28న జేఏసీ అధ్వర్యంలో సీఎంకి, సీఎస్‌కి కార్యాచరణ లేఖను అందజేయాలని నిర్ణయించారు. నవంబర్ 2న జిల్లా కలెక్టర్లకి జిల్లా జేఏసీల ద్వారా కార్యాచరణ అందజేత. నవంబర్ 4, 5 తేదిల్లో జిల్లాల్లోని ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల సమర్పణ, నవంబర్ 6న జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం. నవంబర్ 7 నుంచి 27 వరకు 10 ఉమ్మడి జిల్లాల్లో .. జిల్లా సదస్సుల నిర్వహణ. జనవరి 3, 4 తేదిల్లో నల్లబ్యాడ్జిలతో భోజన విరామ సమయంలో ప్లేకార్డ్సుతో నిరసన ప్రదర్శనలు, జనవరి 21న రాష్ట్ర వ్యాప్తంగా మౌన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించారు. జనవరి 23న రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీలను నిర్వహించాలని.. జనవరి 30న అన్ని జిల్లాలు, రాష్ట్ర రాజధానిలో మానవ హారాలను నిర్వహించాలని నిర్ణయించినట్టు జేఏసీ నాయకులు తెలిపారు.




# మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై హైకోర్టు తీర్పు వాయిదా

## ఏ పాస్‌పోర్టుపై ప్రయాణం చేస్తున్నారు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వ పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. అయితే, మంగళవారం నాడే తీర్పు వెలువడుతుందని అనుకు న్నప్పటికీ.. తీర్పు వాయిదా పడింది. ఈ క్రమంలో ఇన్ని రోజులు చెన్న మనేని రమేశ్ ఏ పాస్‌పోర్ట్ మీద ట్రావెల్ చేస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. జర్మనీ పాస్‌పోర్ట్ మీద ట్రావెల్ చేసారని చెన్నమనేని తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అలాగే.. ఇప్పటికీ జర్మనీ పాస్‌పోర్ట్ ఉందని న్యాయవాది తెలిపారు. పాస్‌పోర్ట్ ప్రామాణికం కాదని ఆయన తెలిపారు. అయితే ఇండి యన్ పాస్‌పోర్ట్ ఉందా అని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ క్రమంలో లేదని చెన్నమనేని తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో అన్ని వాద నలు పరిగణనలోకి తీసుకున్నామని హైకోర్టు తెలిపింది. తీర్పును బుధవారం నాటికి వాయిదా వేసింది.

# ఇది కుట్రా? లేదంటే ద్వేషమా?

## సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సమాధానం చెప్పాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. వివిధ హిందూ సంస్థల క్యాకర్తలను హింసిస్తూ వారిపై అక్ర మంగా కేసులు బనాయిస్తున్నారు. భారతీయ న్యాయసంహిత సెక్షన్ 176,సెక్షన్ 173 నిబంధనల కింద 3 క్రిమినల్ కేసులపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన పోలీసులు, అర్ధరాత్రి సమయంలో ఆ ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేసి సెక్షన్ 109 హత్యాయత్నంను చేర్చారరన్నారు. ఇది హిందూ సంస్థల సభ్యులను హింసింగలన్న కాంగ్రెస్ ఆలోచలను తెలియజేస్తుందన్నారు. ఇది కుట్రా? లేదంటే ద్వేషమా సమాధానం చెప్పాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో హిందూ వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



జూరాలలో ప్రస్తుత నీటిమట్టం

# జూరాల గేట్లు మూసివేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాల డ్యాంకు వరద పూర్తిగా తగ్గుముఖం పట్టింది. కర్ణాటక ఎగువ ప్రాంతం నుంచి వరద బంద్ అయిన కారణంగా మంగళవారం రాత్రి 9గంటలకు జూరాల ప్రాజెక్టుకు గేట్లను మూసివేశారు. మంగళవారం 6గంటలకు అందిన సమాచారం మేరకు జూరాలకు 64,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరగా 6గేట్ల ద్వారా 64816 క్యూసెక్కులు దిగువకు వదిలారు. రాత్రి 9గంటల సమాచారం మేరకు ఇన్‌ఫ్లో 48వేల క్యూసెక్కులు చేరగా డ్యాం అధికారులు గేట్ల మూసివేశారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 5.262టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. జూరాల నుంచి నెట్టెంపాడు 750క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1140, కుడి కాలువకు 720క్యూసెక్కులు, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 50క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి 41845 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది.

# విద్యుత్ షాక్‌తో నలుగురు రైతుల మృతి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విద్యుత్ షాక్‌తో 4 రైతులు మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండలం నాగులదేవుపల్లికి చెందిన రైతు పడాల దుర్గేశ్ (30) విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ పోల్ నుండి స్టార్టరు వరకూ ఉన్న సర్వీసు వైరు తెగి వరి కోత మిషన్‌తో పంట కోస్తున్న దుర్గేశ్ మీద పడటంతో షాక్ కొట్టి మరణించారు. అలాగే మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం యశ్వంతరావుపేట్‌కు చెందిన రైతు రాసుపల్లి కిషన్ (55) అడవి పందుల నుండి పంటను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ తీగ తగిలి పొలంలోనే చనిపోయారు. అలాగే సూర్యాపేట్ జిల్లా ఆత్మకూర్ మండలం పీపానాయక్ తండాకు చెందిన గగులోతు వెంకన్న (46) కిందికి వేలాడి ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలం నాగులపల్లికి చెందిన మునిపల్లి బాబు (35) అనే రైతు పొలం వద్ద మోటారు స్టార్టరు ఆన్ చేస్తుండగా షాక్ కొట్టింది. దీంతో వెంటనే మృతి చెందారు.

# హాస్టల్ విద్యార్థుల అదృశ్యం

## సాంఘిక సంక్షేమ శాఖ సీరియస్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భైంసా ఎస్సీ బాలుర హాస్టల్ నుండి నలుగురు విద్యార్థులు అదృశ్యం కావడంపై సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేయాలని, ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని స్పష్టం చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులు మూకుమ్మడిగా కనిపించకుండా పోవడం కలకలం రేపింది. హాస్టల్‌లోని చరణ్, రాకేష్, ఈశ్వర్, కేశవ్ అనే విద్యార్థులు మంగళవారం ఉదయం నుండి కనిపించకపోయారు. ఈ విషయం తెలుసుకున్న వార్డెన్ సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు అదృశ్యం కావడంపై సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.

# పురావస్తు శాఖ భూమిని కాజేసేందుకు కుట్ర

## సినీనిర్మాత శివరామకృష్ణ సహా ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, (తార్నాక) అక్టోబరు 22, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గంలో పురావస్తు శాఖకు చెందిన నాలుగు వేల కోట్ల రూపాయల విలువచేసే 84 ఎకరాల స్థలాన్ని కాజేసేందుకు తప్పుడుపత్రాలు సృష్టించిన టాలీవుడ్ నిర్మాత శివరామకృష్ణతోపాటు ఈ గోల్‌మాల్ వ్యవహారంలో అతనికి సహకరించిన మరో ఇద్దరిని ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివాదం ఇప్పటిది కాదు.. 2003 నాటిది. అప్పట్లో రాయదుర్గం పరిధిలోని పురావస్తు శాఖకు చెందిన 84 ఎకరాల స్థలాన్ని కాజేసేందుకు టాలీవుడ్ నిర్మాత శివరామకృష్ణ పక్కాగా స్కెచ్ వేశాడు. ఇందులో భాగంగా ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలో గల పురా వస్తు శాఖ ప్రధాన కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ కొత్తిని చంద్రశేఖర్ సహాయం తీసుకున్నాడు. సర్కారు భూమిని టాలీవుడ్ నిర్మాత శివరామకృష్ణకు చెం దినదిగా చెప్పేందుకుగానూ కొత్తిని చంద్రశేఖర్ తప్పుడు పత్రాలు తయారుచేశాడు. పురావస్తు శాఖ భూముల వివరాలు, వాటి సర్వే నంబర్లు తెలిసి ఉండడంతో నకి లీ పత్రాలను చంద్రశేఖర్ సులభంగానే తయారుచేశాడని పోలీసులు తెలిపారు.

దీంతోపాటు ఈ పత్రాలపై ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు అనేక జాగ్రత్తలు తీసుకున్నాడు. అనంతరం నిర్మాత శివరామకృష్ణ తనకు నమ్మకమైన బిల్డర్ మార గోని లింగంగౌడ్‌ను రంగంలో దించి సర్కారు భూమిలో పాగా వేశాడు.

దీనిపై పురావస్తు శాఖ 2003లోనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొదట ఈ కేసును సైబరాబాద్ పోలీసులు పరిశీలించిన ఆ తరువాత నిందితుడు ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలో ఉండడం, పురావస్తు శాఖ ప్రధాన కార్యాలయం కూడా అక్కడే ఉండడంతో దీని విచారణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్శిటీ పోలీ సులకు అప్పగించారు. అయితే దీనిపై నిర్మాత శివరామకృష్ణ కోర్టులో సవాల్ చేశాడు. ప్రభుత్వం కూడా దీనిపై సవాల్ చేసింది. ఇలా 2003 నుంచి 2024 వరకు అంటే రెండు దశాబ్దాలకుపైగా ఈ కేసుకు సంబంధించిన విచారణ పలు కోర్టులు దాటి సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. తన వద్ద ఉన్నవి అసలు పత్రాలేనని నిర్మాత శివరామకృష్ణ వాదించగా సర్కారు మాత్రం ఇవి నకిలీవని పేర్కొంది. చివరకు ఈ కేసు సుప్రీం కోర్టు లోనూ సుదీర్ఘంగా సాగింది.

చివరగా నిర్మాత శివరామకృష్ణ తనదని చెప్పుకున్న 84 ఎకరాల భూమి ప్రభుత్వానిదని సుప్రీంకోర్టు పేర్కొంది. అతను సమర్పించిన పత్రాలు నకిలీవని తేల్చింది. సుప్రీం కోర్టు తీర్పుతో ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు నిర్మాత శివరామకృష్ణతోపాటు పురావస్తు శాఖ ప్రధాన కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ కొత్తిని చంద్రశేఖర్, బిల్డర్ లింగంగౌడ్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

వార్త

విస్తృత అధ్యయనం కంటే ప్రయోజనకరమైన పఠనమే మనిషికి అపార ప్రతిభావంతుడిగా రూపొందిస్తుంది.

-గౌతమ బుద్ధుడు

# అవినీతిని నిర్మూలించలేమా?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు చేశారు, చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కానీఏదో ఒకరూపంలో అవినీతి అంతకంతకు పెరుగుతున్నదే తప్పత తగ్గడం లేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశవ్యాప్తంగా కానీ తెలుగు రాష్ట్రాల్లో కానీ అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు పదేపదే పాలకులు ప్రకటిస్తున్నారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి వేసేందుకు నడుంబిగించినట్లు చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో అవినీతి పెరిగిపోతున్నది. కిందిస్థాయిలో చిరు ఉద్యోగుల్లో ఉన్న అవినీతిని అదుపు చేసేందుకు దాడులు చేసి వలపన్ని పట్టుకొని కొన్ని చర్యలు తీసుకుంటున్నా ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి వినపడదు, కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, వనరుల తాహతును పరిగణనలోకి తీసుకొని ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువుచేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకుంటున్నట్లు ఏ పరిస్థితుల్లోనూ వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి పాలకులు కొంత కష్టపడాల్సి వస్తుంది. ఇది ఉన్నతస్థాయిలో పేరుకుపోయిఉంది. కోట్లాది రూపాయలు చేతులు మారినా ఏవో ఆరోపణలే తప్ప నిర్దిష్టమైన రుజువులతో వెలుగు చూసే అవకాశం లేకుండాపోతున్నది. ఇక మరొక రకం అవినీతి బాహాటంగా ప్రజలముందు వికృతరూపం ధరించినాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ అవినీతే ఆనోట, ఈనోట పడి విస్తృతంగా ప్రచారమై ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేసింది. గతంలో పాలించిన నేతల్లో కొందరు ఎంతటి అప్రతిష్టపాలైనారోబహిరంగ రహస్యమే. ఇక శాఖాపరంగా జరుగుతున్న అవినీతిగూర్చి పాలకులకు తెలియంది కాదు. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో ఈ అవినీతి పెరగడం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చిపెడుతున్నది. కష్టపడకుండా వీలైనంత తొందరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఉన్నతస్థాయిలో పెరగడం కొందరి అధికారుల్లో ఆశలు మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యతగలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. రాజకీయ అండదండలుంటే తమను ఏమీ చేయలేరనే ధైర్యం కొందరిలో పెరిగిపోతున్నది. ఈ విషయంలో పాలకులు చెప్పున్న మాటలు, చేతల్లో ఆచరించకపోవడంతో అవినీతికి అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. దిగజారిపోతున్న మానవతా విలువల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. రెవెన్యూశాఖతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి కూడా భిన్నంగాలేదు. ధర్మాస్పత్రుల్లో ఉచిత చికిత్స కరవైపోతున్నది. ఇక ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కరవులు వచ్చినా, వరదలు వచ్చినా, చివరకు సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈ అవినీతిపరుకుల కల్పతరువుగా మారిపోతున్నాయి. ఈఅవినీతిని నిరోధించేందుకు అధికారులున్నా ఊదురుగొట్టంవాడు ఉదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాల్లో ఉన్న లొసుగులు, దర్యాప్తులో జరుగుతున్న జాప్యం అవినీతిపరులకు కల్పతరువుగా మారుతున్నాయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా చిన్నచిన్న ఉద్యోగస్తులనే వలవేసి పట్టుకుంటున్నారే తప్ప పెద్దపెద్ద చేపల జోలికి వెళ్లే సాహసం చేయడం లేదు. అందుకు చట్టపరంగా వారికి ఉన్న ఇబ్బందులు వారికిఉన్నాయి. ఈ అవినీతి కొంతవరకైనా నియంత్రించాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే పైస్థాయి నుంచే ఈ శుద్ధి ప్రారంభించాలి. పెద్ద పెద్ద పదవుల్లో కీలకస్థానాల్లో ఉన్న అవినీతిపరులపై చర్యలు తీసుకోగలిగితే కిందిస్థాయిలో కొంత భయభక్తులు ఏర్పడతాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతి అరికట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఆప్రభావం కొంత కాలం కన్పించింది. ముఖ్యమంత్రికి తెలుస్తుందేమోనన్న భయం ఆనాటి నాయకుల్లో ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితులకు భిన్నంగాలేదు. అయితే తెలుగు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. యేటా వేలాదిరూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. ఇందులో ప్రతిపైసా ప్రజలే చెల్లిస్తున్నారనే వాస్తవాన్నిపాలకులు విస్మరించరాదు. ఇలా అప్పులుతెచ్చుకుంటున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అవినీతిని అదుపు చేయకుంటే ఎన్నివేల కోట్లఅప్పులు తెచ్చుకున్నా పన్నులరూపేణా ప్రజలముక్కు పిండి కోట్ల రూపాయలు వసూలు చేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

జీవితం అంతకంతకు తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.



నెహ్రూ

ఏదైతే శారీరకంగా గానీ, మానసికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.



స్వామి వివేకానంద

# ఆకలి లేని ప్రపంచ నిర్మాణ లక్ష్యం సాధ్యమేనా?

'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డిజి)' భాగ మైన 2030నాటికి ఆకలిలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యం ఆచరణసాధ్యం కాదని నివేదిక అభిప్రాయపడింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారత దేశంలో నెలకొని ఉన్న ఆకలి తీవ్రతను, పోషకాహారలేమిని, పొంచి ఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహారలోపాన్ని సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈనివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవటం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవటం ఆరోగ్య పరిరక్షణకొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలిసూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చటానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీన ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజల భవిష్యత్‌కు భద్రత కల్పించాల్సిన సమయమిది.

జి.కిషోర్ కుమార్

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సర కాలంలో పేదరికస్థాయిని నిర్ధారించటానికి, ఆకలి తీరుతెన్నులు కొలవటానికి ప్రపంచ ఆకలి సూచీ (జిహెచ్‌ఐ) అనేది ఒక ముఖ్యమైన సూచికగా పరిగణిస్తున్నారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన "గోబల్ హంగర్ ఇండెక్స్"నివేదిక ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచ వ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ఈ నివేదిక రూపొందించబడుతుంది. ఐర్లాండ్‌కు చెందిన 'కన్‌సర్న్ వరల్డ్‌వైడ్,' జర్మనీకు చెందిన వెల్ట్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మ పరిశీలన అనంతరం, నిపుణుల సమూహంతో తయారుచేసి, 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ "గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2024"ను 19వ ఎడిషన్‌గా విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ఆరోగ్యసంస్థ, యునిసెఫ్, ఎఫ్‌ఏఓ, డిహెచ్‌ఎస్, యుఎన్‌ఐజిహెచ్‌ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయని నివేదికలో పేర్కొన్నారు. ఆకలి సూచీ తీవ్రతను 100పాయింట్ల స్కేలు ప్రాతిపదికను నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' వుంటే ఆకలి లేని పరిస్థితులు, '100' వుంటే ఘోరమైన పరిస్థితులు నెలకొని వున్నట్లుగా భావిస్తారు. ఈస్కోరు 9.9 లేదా అంతకంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' వుందని, 20-34.9 మధ్యవుంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50లేదా అంతకంటే ఎక్కువ స్కోర్, నమోదైతే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు. ఆహారం సరిపడినంతగా దొరకకపోవటం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్), 5సంవత్సరాలలోపు పిల్లలలో ఎత్తుకుతగ్గ బరువు లేకపోవటం (చైల్డ్ స్టన్‌టింగ్), 5సంవత్సరాలలోపు పిల్లలలో తీవ్రమైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవటం (చైల్డ్ వాస్టింగ్), 5సంవత్సరాలలోపు సరిపడ పోషకాహారలేమి వలన, అనారోగ్యకరమైన వాతావరణం వలన జరుగుతున్న శిశుమరణాలు (చైల్డ్ మోర్టాలిటి)వంటి నాలుగు కీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని 'ప్రపంచ ఆకలి సూచీ' (జిహెచ్‌ఐ)ను లెక్కిస్తారు. వెయిటేజ్ పరంగా విశ్లేషించినప్పుడు, హంగర్ ఇండెక్స్‌లో పోషకాహార లోపానికి 1/3, చైల్డ్ స్టన్‌టింగ్‌కు 1/6, చైల్డ్‌వాస్టింగ్‌కు 1/6, శిశు మరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది. 127 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 27.3 హంగర్ స్కోరుతో భారతదేశం 105వ స్థానంలో నిలిచింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకర స్థాయిలో ఉన్న 41దేశాల జాబితాలో భారతదేశం చేరటంశోచనీయం. మొత్తం 127 దేశాల జాబితాలో 5 సంవత్సరాలలోపు పిల్లలలో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవటమనే సూచిక (చైల్డ్ స్టన్‌టింగ్)లో 35.5 శాతంగా నమోదై అత్యధిక స్థాయిలో నిలవటం ఆందోళనకరం. పిల్లల పోషకాహార లేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్‌వాస్టింగ్ అనేది తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15 శాతం కంటే ఎక్కువ వుంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్‌వాస్టింగ్ సూచికలో 18.7 శాతంగా నమోదై, పోషకాహారలోప తీవ్రతను ప్రతిబింబించింది. 5సంవత్సరాలలోపు శిశుమరణాల రేటు 2.9 శాతంగా నమోదైంది. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత



ఉగాండా, మొజాంబిక్, జింబాబ్వే, పాకిస్తాన్, నైజీరియా, సూడాన్, జాంబియా వంటి 22 దేశాలు మాత్రమే ఉండటం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన చైనా (4), శ్రీలంక (56), నేపాల్ (68), బంగ్లాదేశ్ (84) ర్యాంకులతో మనకంటే ముందు నిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 36 దేశాలు అత్యంత ప్రమాదకరస్థాయిలోను, 6దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి. అంతర్జాతీయ ఆకలి సూచీ స్కోరు ప్రపంచ వ్యాప్తంగా పరిగణించినప్పుడు 18.3శాతంగా ఉంది. పౌష్టికాహారలోపం ఉన్న ప్రజలసంఖ్య క్రమేపి పెరిగి సుమారు 733మిలియన్ల స్థాయికి చేరిందని, 2.8బిలియన్ మేర ప్రజానీకం ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారని నివేదిక ఉటంకించింది. అంతర్జాతీయ సంఘర్షణలు, వాతావరణ మార్పులు, గాజా, సూడాన్‌లో నెలకొని ఉన్న యుద్ధపరిస్థితులు, కాంగో, హయతి, మాలి, సిరియా వంటి దేశాలలో నెలకొని ఉన్న అంతర్గత ఘర్షణవంటి సవాళ్లు ఈ స్తబ్దతకు కారణాలన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గతంలో గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది. ఇది ఆకలి లెక్కలలో లోపభూయిష్టమైన పద్ధతులను అవలంబించిందని అభివర్ణించింది. కేవలం కొద్దిమంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించటం అర్థరహితమని ఆరోపించింది. నివేదికపై ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3శాతంగా, చైల్డ్ స్టన్‌టింగ్ 35.5 శాతంగా ఉంది. ఎస్‌ఓఎఫ్‌ఐ-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్లమంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తెల్పింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక-2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్', రక్తహీనత, పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలనుఅందించేందుకు 'ప్రధానమంత్రి మాతృవందనయోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్ధిదారులకు అందించేందుకునిర్దేశించిన 'జాతీయఆహారభద్రతాచట్టం', బడిపిల్లలకు 'మధ్యాహ్న భోజన పథకం', ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి 'ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజన' వంటి వివిధ పథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహారాన్ని పెంచేప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భాటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలిసూచీలో భారతదేశ స్థానంబహిర్గతం చేసింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించటానికి ప్రాతిపదికగా ఉన్న 4సూచికలు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి)లో భాగమనేది విస్మరించలేం. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి సాధించకుండా, 'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డిజి)' భాగమైన 2030నాటికి ఆకలిలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యం ఆచరణసాధ్యం కాదని నివేదిక అభిప్రాయపడింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారత దేశంలో నెలకొని ఉన్న ఆకలి తీవ్రతను, పోషకాహారలేమిని, పొంచి ఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహారలోపాన్ని సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవటం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవటం ఆరోగ్య పరిరక్షణకొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీవిధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలిసూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చటానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీన ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజల భవిష్యత్‌కు భద్రత కల్పించాల్సిన సమయమిది. ●

# రహస్య కెమెరాల అభద్రతలో మహిళలు

డా. చిట్యాల రవీందర్

సమాజంలో మహిళల భద్రతా సమస్యలు విస్తారంగా ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి. ట్రైల్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాల అమరిక. ఆ విధంగా వీడియోలు రికార్డు చేసి, ప్రతిఫలం లేకుంటే బట్టబయలు చేస్తామని మహిళలను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే సంఘటనలు వేగంగా పెరుగుతున్నాయి. రహస్యకెమెరాల గురించి భద్రతాచర్యల గురించి తెలుసుకోవాల్సిన అసవరం ఎంతైనా ఉంది. ట్రైల్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాలను అమర్చటం దురదృష్టకరం. ఈ కెమెరాలు మహిళల ఏకాంతాన్ని భంగపరుస్తాయి. వారికి నిత్యజీవితంలో భయాన్ని పెంచుతాయి. రహస్యంగా వీడియోలుతీసి, వాటిని బట్టబయలు చేస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే దుర్మార్గపు చర్యలవల్ల, దురాచారం వలన మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా సతమతమవుతున్నారు. 2023లో దేశవ్యాప్తంగా 200కి పైగా రహస్య కెమెరాల వ్యవహారాలు పోలీసులు నమోదు చేశారు. వీటిలో 50శాతం సంఘటనలు హోటల్స్‌లో, 30 శాతం ట్రైల్ రూమ్స్‌లో, 20 శాతం ఇతర ప్రైవేట్ ప్రదేశాల్లో జరిగాయి. 2023లో మొదటి అర్థభాగంలో 80 హోటల్ సంఘటనలు, 60 ట్రైల్‌రూమ్స్ సంఘట నలు వెలుగులోకి వచ్చాయి. 2023లో ముంబైలో 25 రహస్య కెమెరాల కేసులు నమోదుకాగా, ఢిల్లీలో 30, బెంగళూరులో 20, హైదరాబాద్‌లో 15 కేసులు నమోదయ్యాయి. 2022తో పోల్చుకుంటే 2023లో 35శాతం కంటే ఎక్కువ రహస్య కెమెరాల సంఘటనలు పెరిగాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అనేక భద్రతాచర్యలు తీసుకోవడం అవసరం. ప్రతిహోటల్, షాపింగ్‌మాల్స్‌లో మెరుగైన సిసిటివి వ్యవస్థలు అమలు చేయడం ముఖ్యం. దీనివల్ల ఎవరు, ఎక్కడ, ఎప్పుడు ఏంచేశారో తెలుస్తుంది. ఈవిధంగా ట్రైల్ రూమ్స్, హోటల్‌రూమ్స్‌ను క్షుణ్ణంగా పర్యవేక్షించడం సులభం అవుతుంది. ట్రైల్స్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాలను గుర్తిం చేందుకు ప్రత్యేక డివైజ్‌లు అమర్చాలి. ఇవి కెమెరాల సిగ్నల్స్‌ను గుర్తించి అలారం చేస్తాయి. మహిళలకు రహస్య కెమెరాలను గుర్తించగల శిక్షణ అందించాలి. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారిభద్రతపై అవగాహన పెంచాలి. ప్రత్యేక మహిళా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలి. రహస్య కెమెరాల కేసులో శీఘ్రవిచారణ చేయాలి. ప్రభుత్వం రహస్య కెమెరాల అమరికను కఠిన నిబంధనల ద్వారా నియంత్రించాలి. దీనిద్వారా నేరస్తులకు గట్టిహెచ్చరిక ఇవ్వవొచ్చు. 2023లో పూణేలో ఒక మహిళను ఆమె హోటల్‌రూమ్‌లో రహస్య కెమెరాతో రికార్డు చేసి, ఆ వీడియోతో డబ్బులు డిమాండ్ చేయడం జరిగింది. ఆమె పోలీసులకు సమాచారం అందించగా నిందితులను పట్టుకున్నారు. ఇటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ భద్రతాచర్యలను పాటించాలి. ప్రస్తుత గణాం కాలు కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. కాబట్టి వీటిని తగ్గించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం అనివార్యం. రహస్య కెమెరాల విషయంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, హోటల్స్, షాపింగ్ మాల్స్ కలిసి పనిచేస్తేనే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోగలం. మహిళలకు సురక్షితమైన పరిసరాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ●



# ప్రజావాక్కు



### ఎన్నికల సంఘం చొరవ చూపాలి

మన ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఈఅక్రమాల్లో అధికారపార్టీ ప్రమేయం అధికంగా ఉండటం, కేసులు నమోదు చేసినా, ఆ కేసులుపరిష్కారం కావడంలేదు. ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. 2017సంవత్సరంలో నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రిపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు ఎన్నికల సంఘం కేసు నమోదు చేయించినప్పటికీ ఆ కేసు పరిష్కారం కాలేదు. అలాగే 2021లో తిరుపతి లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం దర్యాప్తులో అక్రమాలు జరిగినట్లు బయటపడింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాడిరైతుకు భరోసా ఇవ్వాలి

ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత ప్రథమ స్థానంలో ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా లక్షల మంది పాడిని కుటీర పరిశ్రమగా చేపట్టి జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో అధిక శాతం మహిళలు ఉన్నారు. అసంఘటిత రంగం కావడంతో బ్యాంకులు కూడా వీరికి రుణాలు అంత సులువుగా మంజూరుచేయడం లేదు. తీరాఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పాలను ఉత్పత్తి చేసినా వారికి గిట్టుబాటు ధర లభించడంలేదు. పాడి రైతులకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్దిపేటజిల్లా

### కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

పదకొండువేల అరవై రెండు టీచర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం 70రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసిఅటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చారు. కొత్త టీచర్లతో కలిపి రాష్ట్రంలో 1.20 లక్షలమంది ఉపాధ్యాయులున్నారు. ఇటీవల టీచర్ల ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవివిరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15వేల ఖాళీలు ఉన్నాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### ఆలోచించండి!

మొబైల్ ఫోన్ అనేది నేడు మన జీవితంలో ఒక భాగం అయిపోయింది. ఇంట్లోనే కూర్చుని మొబైల్ ద్వారా మనకి కావలసినవి పొందుతున్నాం. మొబైల్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతేనష్టాలు కూడాఉన్నాయి. మన అవసరమైనంతవరకు సరైన విధంగా ఈమొబైల్‌ని వాడాలి. లేకపోతే చిక్కులోపడతాం. ఆర్థికంగా, మానసికంగా ఆరోగ్యపరంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడతాం. కాబట్టి టెక్నాలజీని స్మార్ట్‌గా ఉపయోగించాలి. ఏ విధమైన ప్రలోభాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా తప్పటడుగులు వేయకుండా మన అవసరాలకు, జ్ఞాన సముపార్జనకు, అనుబంధాలకు ఉపయోగిస్తే ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా జీవనం సాగిపోతుంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### కారుణ్య నియామకాలు చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ సిబ్బందికి కారుణ్య నియామకాలను ఇచ్చే విధంగా ఈ విధానాన్ని విద్యాశాఖ అడాప్ట్ చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. సుమారు 21 మంది మోడల్ స్కూల్స్ రెగ్యులర్ ఉపాధ్యాయులు అనారోగ్య కారణాలతోనూ, రహదారి ప్రమాదాల్లోనూ, కొవిడ్ సమయంలో రెగ్యులర్‌సర్వీసులో ఉండగా చనిపోయారు. వాళ్ల కుటుంబాలకు విద్యాశాఖలో, విద్యాశాఖ అనుబంధ కార్యాలయాల్లో లేదా జిల్లా యూనిట్‌గా కలెక్టరేట్ పరిధిలో లేదా గ్రామ, వార్డు సచివాలయంలో అర్హత గల కుటుంబాల్లో ఒక వ్యక్తికిఉద్యోగ నియామకాలు అందించాలని కుటుంబాలు అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొని ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాయి. ఒకఉద్యోగి చనిపోయినప్పుడు ఆ కుటుంబంలో ఒకరికి అర్హత గల కారుణ్య నియామకం ఇవ్వాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### న్యాయదేవతకు కొత్త రూపం

సుప్రీంకోర్టు వారు న్యాయదేవతకు కొత్తరూపం ఇచ్చారు. కళ్లకు గంతలుగా కట్టిన నల్లరిబ్బన్ తీసివేశారు. చేతిలో ఉన్న ఖడ్గాన్ని తొలగించి భారత రాజ్యాంగ ప్రతిని పెట్టారు. ఇది ఒట్టి అలంకరణేనా లేకఇందులో అంతర్థం ఏమైనా ఉన్నదా? ఇంతవరకు మన న్యాయదేవత సాక్ష్యాలను వినడమే గాని కళ్లతో వాస్తవ పరిస్థితుల్ని చూసి చలించిన పాపాన పోలేదు . ఇప్పుడు చెవులకు తోడు కళ్లు కూడా కలిశాయి. కాబట్టి అందులోనూ పవిత్రమైన రాజ్యాంగం చేత నుండగా ఇంకా మనకేల దిగులు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సమీకృత గురుకులాలకు సమస్యలు, ప్రతిబంధకాలెన్నో!



కొల్లు మధుసూదనరావు

తెలంగాణ ప్రభుత్వం పేదవిద్యార్థులందరికీ అంతర్జాతీయస్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో 28అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం అత్యంత హర్షణీయం. నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సమీకృత గురుకులాలకు 20 ఎకరాల భూమి సమకూర్చడం, ఒక్కో పాఠశాలకు 125 కోట్ల రూపాయలు వెచ్చించడం ఒక్కొక్క పాఠశాలలో 2500మంది విద్యార్థులు అభ్యసించే అవకాశం కలదు. టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు సిబ్బందికి నివాస సౌకర్యాలు సమకూర్చడం తరగతిగదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, క్రీడా మైదానాలు, యాంపి థియేటర్ వంటి అధునాతన సౌకర్యాలు ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు మొదలగు సమస్త సౌకర్యాలు కల్పించడం దేశానికే ఆదర్శవంతంగా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేయడం ముదవాహం. అయితే ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో పాఠశాల విద్యావ్యవస్థ అనేక సమస్యల్ని, సవాళ్లని ఎదుర్కొంటుంది. అంతేకాదు సమీకృత గురుకులాలకు కూడా ఎన్నో ప్రతిబంధకాలు ఎదురయ్యే అవకాశముంది. వాటిన్నింటిని పరిష్కరించగలిగినప్పుడు మాత్రమే నూతన గురుకులాల వ్యవస్థ విజయవంతమయ్యే అవకాశముంటుంది. పేద విద్యార్థుల పాలిట పెన్నిధిగా భావించే ప్రభుత్వ పాఠశాలలు పలు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బాలల భవితవ్యానికి పట్టంకట్టే విద్యాహక్కు చట్టం అమలు కారణంగా మౌలిక సదుపాయాలు సమకూరతాయని ఆశించినప్పటికీ ఆశాభంగమే ఎదురైంది. ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో కనీస వసతి సౌకర్యాలు సమకూరక, సంక్లిష్ట, సంకులిత పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి, నిర్మాణాత్మక కార్యక్రమం చేపట్టడానికి అవసరమైన నిధులు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలు, అసర్ నివేదికననుసరించి తెలంగాణలో 97 శాతం మాత్రమే పాఠశాలలో నమోదు అవుతున్నారు. వారిలో ఆరు నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు 30నుండి 40శాతం పాఠశాలలకు హాజరు కావడం లేదు. 14నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలు జాతీయంగా 13.2శాతం కాగా తెలంగాణలో 22.1 శాతం పాఠశాలలకు హాజరుకావడం లేదు. ఈ పరిస్థితిని అధిగమించాల్సిన అవసరం ఎంతైనాఉంది. మన రాష్ట్రంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత ప్రతికూల కారణంగా చదువు కొనసాగించలేని పేద విద్యార్థులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గురుకుల వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, బిసి మైనారిటీ గురుకులాలు 981 ఉండగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన కస్తూరిబా విద్యాలయాలు 35, నవోదయ పాఠశాలలు 9 నిర్వహించబడుతున్నాయి. గురుకుల పాఠశాల వ్యవస్థ వేలాది మంది



విద్యార్థుల్ని తీర్చిదిద్దుతూ, అధునాతన సౌకర్యాలు సమకూర్చకపోయినా నాణ్యమైన విద్య అందిస్తూ మంచి పేరు, ప్రఖ్యాతి సాధించాయి. అయితే ఈ గురుకుల పాఠశాలలో కేవలం 349కి మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి. 628 గురుకులాలు అద్దె చెల్లించలేకపోవడం ఇంటి యజమానులు తాళాలు వేసిన వైనాన్ని కూడా చూడాల్సిన విపత్కర పరిస్థితి ఏర్పడింది. ఇవికూడా ప్రభుత్వ గురుకులాలే. వీటిని సంరక్షించాల్సిన అవసరంఉంది. అంతేకాదువీటిని కూడా సమీకృత గురుకులాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని గుర్తించాలి. గతప్రభుత్వం రాష్ట్రంలో ఐదువేల పాఠశాలలు మూసివేశారని వెల్లడించింది. వీటిని పునఃప్రారంభించి గ్రామీణ పేదవిద్యార్థులందరికీ విద్యను అందించాలి. అంతేకాదు పాఠశాల విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలెన్నో అపరిష్కృతంగాఉన్నాయి. అయిదు డి.ఎ.ల బకాయిలు ఇవ్వాలి. పి.ఆర్.సి ప్రకటించాలి. ప్రైవేట్ కళాశాలలకు ఫీజురీయింబర్స్‌మెంట్ సంవత్సరాలుగా చెల్లించలేని కారణంగా వారుఆందోళన ఆరంభించారు. ఇలా ఎన్నోసమస్యలు పరిష్కరించాలి. అందుకు అవసరమైన నిధులు సమకూర్చాలి. ప్రభుత్వపాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా సమీకృత గురుకులాల్ని నెలకొల్పితే ప్రభుత్వపాఠశాలలో అభ్యసిస్తున్న పేద విద్యార్థులెందరినో పస్తులపాల్జేసి కొందరికిమాత్రం పంచభక్షపరమాన్నం వడ్డించినట్టుగా ఉంటుంది. సమీకృత గురుకులాలకు ఎదురయ్యే ప్రతిబంధకాలలో అతి ముఖ్యమైనది ఆర్థికవనరుల ఏర్పాటు, ప్రస్తుతం ప్రారంభించిన 28 పాఠశాలలకు రూ. 3,500 కోట్లు అవసరం ఉంటుంది. అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున విస్తరిస్తే 119 పాఠశాలలకు రూ.14,875కోట్ల వ్యయం చేయాల్సి ఉంటుంది. ఇంకా భూమి ధరకల్పితే రాష్ట్ర విద్యా బడ్జెట్ రూ.21,292కోట్ల కన్నా అధికంగా వ్యయంచేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికభారమే అవుతుంది. సమీకృత గురుకులాల్లో ఒక్కోదానిలో 2500మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నట్టు, నిర్మాణాలు, వసతి సౌకర్యాలు సమకూర్చనున్నారు. ఒక్కోనవోదయ పాఠశాలలో విద్యార్థులసంఖ్య కేవలం 550 మాత్రమే దానికి300 ఎకరాల భూమికేటాయించారు. 500 మంది విద్యార్థులతో గురుకులాల్ని నిర్వహించలేక భోజనం బాగాలేదని, వసతిసౌకర్యాలు సక్రమంగా లేవని విద్యార్థులు తరచుగాఆందోళన చేయడాన్ని మనం చూస్తూనే ఉన్నాం. ఆవాస విద్యాలయాలు 2500 మందితో నిర్వహించడం దుర్లభం పలుసమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంటుంది. దీనిపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. ఈ గురుకులాలు రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి తోడ్పడుతుందని భావిస్తే ఆశాభంగమే అవుతుంది. 28పాఠశాలలు ప్రారంభిస్తే అది కేవలం70వేలమంది విద్యార్థులకు, అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున విస్తరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోగల 143 మిలియన్ల విద్యార్థుల్లో కేవలం2,97,500 మంది ఎంపిక చేయబడిన పేద విద్యార్థులకు తోడ్పడుతుంది. అవసరమైన ఆర్థికవనరులు ఏర్పాటు చేసుకొని సమీకృత గురుకులాల్నివిజయ వంతంగా విస్తరించి కొనసాగించగలిగితే తెలంగాణలో పాఠశాల విద్యార్థులకు కుల, మత, భాష, లింగ ఆర్థిక వ్యత్యాసాలు సామాజిక స్థాయి, భౌతిక మానసిక విభేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన విద్యావిధానాన్ని కొనసాగించే అవకాశముంటుంది. ●

# జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఎంపిల వాగ్వాదం

# గ్లాస్‌సీసా పగులగొట్టిన టిఎంసి ఎంపి, చేతికి తీవ్రగాయాలు

## తదుపరి సమావేశానికి టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ సస్పెన్షన్



**న్యూఢిల్లీ,అక్టోబరు 22:** వక్ఫ్ చట్టాలకు తెచ్చిన సవరణల బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో టిఎంసి ఎంపి బిజెపి ఎంపిల మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఒకదశలో ఆగ్రహం చెందిన టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ గాజు సీసాను పగుల గొట్టడంతో ఆయనచేతికి గాయం అయింది. వెంటనే సిబ్బంది తేరుకుని ఆయనకు ప్రథమచికిత్స చేసి పంపించారు. వక్ఫ్‌బోర్డు బిల్లుకు తెచ్చిన సవరణలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటుచేసిన ఈ కమిటీలో టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ కూడా సభ్యులుగా ఉన్నారు. కల్యాణ్ బెనర్జీ గత డిసెంబరులో ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్‌ను మిమిక్రీ చేసి వార్తల్లో నిలిచారు. బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయ్‌తో జరిగిన వాగ్వాదంలో ఆయన తారస్థాయికి చేరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ టేబుల్‌పై ఉన్న గాజు సీసాను పగులకొట్టారు. ఆయన కుడిచేతికి గాయం కావడంతో ప్రాథమిక చికిత్స చేసారు. పార్లమెంటులో ఉన్న మెడికల్ సెంటర్‌కు ఆయన్ను రక్షణగా తీసుకెళ్లారు. కుడి బొటనవేలుపక్కన 1.5సెంటీమీటర్ల గాజు గాటుకు చికిత్సచేసారు. అలాగే చిన్నవేలుపై కూడా ఒక గ్లాస్ పగిలిన కోత ఉంది. ఆయన వెంటన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్; మజ్లిస్ ఎంపి పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీలు కూడా ఉన్నారు. ఈసంఘటన తర్వాత బెనర్జీ మీడియాతో మాట్లాడేందుకు తిరస్కరించారు. వచ్చే సమావేశానికి హాజరుకాకుండా ఆయన్ను సస్పెండ్ చేసినట్లు తేలింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపాదించారు. రెండు ఒడిశా సంస్థలు నివేదిక ఇచ్చిన సందర్భంలో ఈ ఘర్షణ చోటు చేసుకుంది. వాటిపై విపక్ష ఎంపిలు ప్రశ్నిస్తున్న తరుణంలో బిజెపి ఎంపికి టిఎంసి ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ఇద్దరు ఎంపిలమధ్య పతాకస్థాయికి చేరింది. అన్‌పార్లమెంటరీ పదజాలాన్ని కూడా ఉపయోగించారని తర్వాత కమిటీ చీఫ్ అభిప్రాయం వ్యక్తంచేసారు. దీనితో బెనర్జీ ఆగ్రహం పట్టలేక టేబుల్‌పై ఉన్న గ్లాస్ సీసాను పగులకొట్టారు. విపక్ష ఎంపిలు ఈ కమిటీని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదొక పక్షపాత కమిటీ అని బిజెపిని ఎంపి జగదాంబికా పాల్‌ను ఛైర్‌పర్సనగా తొలగించాలని నిబంధనలకు అనుగుణంగా ఈ కమిటీ పనిచేయడంలేదని, నైతిక విలువలు కూడా లేవని శివసేన అరవింద్ సావంత్ పేర్కొన్నారు. ఆగస్టులోనే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. విపక్ష ఎంపిలు నిరసనలతో జెపిసికి నివేదించారు. ఇదొక ప్రమాదకర చర్య అని సమాఖ్యవ్యవస్థపైనే దాడి అని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని విపక్షాలు పేర్కొన్నాయి. విపక్ష నాయకులు ఒవైసీ, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌లు కూడా వక్ఫ్ చట్టాలకు సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. పాలకమండళ్లలో ముస్లిమేతరులను నియమించడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. బిజెపికి చెందిన మూడుమిత్రపక్షాలు బీహార్‌సీఎం నితీష్ కుమార్ జెడియు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు టిడిపి పార్టీల వైఖరి ఇపుడు కీలకంగా మారింది. వక్ఫ్ సవరణల బిల్లుకు వ్యతిరేకంగానే వారు మాట్లాడారు. అలాగే ప్రతి బోర్డులోను కనీసం ఇద్దరు మహిళలు డైరెక్టర్లుగా ఉండాలని కూడా కొత్తసవరణలు సూచిస్తున్నాయి. ముస్లిం మహిళల సాధికారతకోసం ఈ సవరణలుచేసామని, ఇప్పటివరకూ పాతచట్టాల్లో ముస్లిం పిల్లలు,మహిళలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు.

# బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111ల నజరానా


## రాజస్థాన్ రాజ్‌పుత్ కర్ణిసేననేత ప్రకటన





**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** గుజరాత్‌లోని సాబర్మతి జైలులో ఉన్న మాఫియా డాన్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్‌చేసిన వారికి ఒక కోటి 11 లక్షల 11 వేల 111 రూపాయలు బహుమతిగా ఇస్తామని రాజ్‌పుత్ క్షత్రియ కర్ణిసేన ప్రకటించింది. ఈ క్యాష్‌ఫర్ మర్డర్ అవార్డును క్షత్రియ కర్ణిసేన నాయకుడు రాజ్‌షెకావత్‌ప్రకటించారు. ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేది హత్యకు ప్రతీకారంగానే ఈ నగదు రివార్డును ప్రకటించినట్లు తెలిపారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులే గోగామేదిని ఆయన నివాసంలోనే కాల్పులు జరిపి హత్యచేసారు. గత ఏడాది డిసెంబరునెలలో గోగామేధితననివాసంలో టీ సేవిస్తున్న సమయంలోనేఆయనతో కూర్చుని ఉన్న ఇద్దరు దుండగులు కాల్పులుజరిపి ఆయన్ను హత్యచేసారు. ఆయన సెక్యూరిటీ గార్డును కూడా తీవ్రంగా గాయపరిచారు. షూటర్లలో ఒకటయిన నవీన్‌సింగ్ షెకావత్‌కూడా కాల్పుల్లో చనిపోయాడు. ఈ హత్యజరిగిన కొద్దిసేపటికే గోల్డీబ్రార్, లారెన్స్ బిష్ణోయ్ అనుచరుడుగా భావిస్తున్న రోహిత్ గోదారా ఈ హత్యను తామే చేసినట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. నేను రోహిత్ గోదారా కపూర్సారి గోల్డీబ్రార్ సోదరుడినని చెప్పుకున్న గోదారా సుఖ్‌దేవ్ గోగామేది హత్యకు తామే బాధ్యులమని ప్రకటించి మా శత్రువులను కడతేర్చడమే మాలక్ష్యమని ప్రకటించాడు. రాజస్థాన్ వ్యాప్తంగా రాజ్‌పుత్‌సేనలు భారీ ఆందోళనలు నిర్వహించాయి. రాజ్‌పుత్‌నేత హత్యకు బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్ణిసేన, రాజ్‌పుత్ సామాజికవర్గంపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది. రాజస్థాన్‌లో రాజకీయ మార్పిడి జరుగుతున్న తరుణంలో ఈసంఘటన తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి గద్దె దించి పాలనపగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. తన విడియో సందేశంలో ఇపుడు కర్ణిసేన నేత రాజ్ షెకావత్ మాట్లాడుతూ లారెన్స్ బిష్ణోయ్ మా విలువైన వజ్రాన్ని చంపివేసాడని, అమర్ షహీద్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేధీజీ ఆత్మశాంతిం చాలంటే బిష్ణోయ్ అంతం కావాల్సిందేనని చెప్పుకొచ్చాడు. గోగామేది హతనయతర్వాత పోలీసులు అశోక్ మేఘవాల్ అనే కీలక నింది తుడుతోపాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేసారు. విభిన్నరాష్ట్రాల్లో దర్యాప్తు చేసారు. ఎన్ఐఎ ఈ కేసుదర్యాప్తు చేసింది. మొత్తం రాజస్థాన్, హర్యానాల్లోని 31 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. భారీ సంఖ్యలో పిస్తోళ్లు, ఆయుధ సామగ్రి, మొబైల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు,డిజిటల్ విడియోరికార్డర్లు, ఆర్థిక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. గోగామేధి హత్యకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న రోహిత్ గోదారాను మాత్రం గుర్తించలేదు. నిఘా వేగుల సమాచారం ప్రకారం గోదారా నకిలీపాస్‌పోర్టుసాయంతో పవన్‌కుమార్ పేరిట భారత్‌నుంచి పరారయినట్లు తేలింది. ఇంటర్‌పోల్ ఆతడికోసం రెడ్‌నోటీస్ జారీచేసింది. కెనడాలో ఉన్నట్లుగా ఇంటర్‌పోల్ గుర్తించింది. గోదారాపై 32 క్రిమినల్‌కేసులు రిజిస్టరు అయి ఉన్నాయి. వాటిలో సొమ్ములకోసం దోపిడీ దౌర్జన్యం, హత్య వంటి కేసులే ఉన్నాయి. భారత్‌కు మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్‌లో గోదారా కూడా ఒకరు.



# కోల్‌కతా వైద్యురాలి తండ్రి అమిత్‌షాకు లేఖ

## దీక్షలు విరమించిన కోల్‌కతా వైద్యులు

**కోల్‌కతా, అక్టోబరు 22:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హత్యాచార ఘటనలో మృతురాలి కుటుంబం న్యాయం కోసం డిమాండ్ చేస్తోంది. తమకు సాయం చేసేవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తంచేస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు మృతురాలి తండ్రి రాసిన లేఖలో ఇదే అంశాలను పొందుపరిచారు. నా కుమార్తెకు జరిగిన అమానవీయ ఘటన తర్వాత మా కుటుంబం అంతా తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మేం నిస్సహాయులమనే భావన కలుగుతోంది. ఈ కేసు త్వరితగతిన పూర్తయ్యేందుకు మా కుమార్తెకు న్యాయం జరిగేందుకు మీ మార్గదర్శకత్వం ఉపయోగపడు తుందని నమ్ముతున్నానని, ఇదే విషయమై మిమ్మల్ని కలుసుకునే అవకాశం కల్పించాలని ఆయన లేఖలో రాసారు. మంత్రికి ఆయన తన లేఖను ఈమెయిల్‌చేసారు. ఈ హత్యాచార ఘటన తర్వాత తీవ్రస్థాయిలో ఆందోళనలు జరిగాయి. సంజయ్‌రాయ్ ఏకైక నిందితుడని సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. మరోపక్క తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ వైద్యవిద్యార్థులు నిరవధిక నిరాహారదీక్షలుచేపట్టిన విరమించారు. దీక్షల్లో కొందరి ఆరోగ్యం క్షీణించడంతో అప్రమత్తం అయిన బెంగాల్ ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. అవి సఫలంకావడంతో వారు దీక్ష విరమించారు. రాష్ట్ర ఆందోళనను విరమించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రికి బాధిత కుటుంబంలేఖలు రాయడం ఇపుడు బెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నిరవధిక దీక్షలు పునరుద్ధరించిన వైద్యులు పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇచ్చిన హామీలతో దీక్షలు ఉపసంహరించాలని నిర్ణయించారు.దీనితో ఇప్పటి వరకూ ఎదుర్కొన్న రోగుల ఇబ్బందులకు తెరపడింది. ఔట్‌పేషెంట్, అత్యవసర వార్డుల్లో విధుల్లోకి చేరేందుకు వైద్యులు అంగీకరించడంతో సమ్మెవిరమణతో సమస్య సుఖాతమైందని టిఎంసి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన షాలిమార్ ఎక్స్‌ప్రెస్



**నాగ్‌పూర్, అక్టోబరు 22:** షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. 18029 నెంబరు గల ఈ ఎక్స్‌ప్రెస్ రైలులోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే లోకోపైలట్ అప్రమత్తం అయి రైలును వెంటనే నిలిపివేయడంతో పెనుముప్పు తప్పినట్లయింది. ఈ ఘటనలో ప్రయాణీకులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగర సమీపంలో గల కాలమ్నా రైల్వేస్టేషన్‌కు కొద్దిదూరంలో ఈఘటన చోటుచేసుకుంది. రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సిన కొన్ని రైళ్లనునిలిపివేసారు. మరికొన్ని రైళ్లను దారిమళ్లించారు. ప్రస్తుతం పట్టాలు తప్పిన బోగీలను సరిచేసి మళ్లీట్రాక్ ఎక్కించే పనులు కొనసాగుతున్నాయి. ఈపునరుద్ధరణ పనులు పూర్తయితే రైలు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. రైలు పట్టాలు తప్పినదృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఎస్‌వన్, ఎస్‌టూ కోచ్‌లతో పాటు గూడ్స్‌కోచ్ పట్టాలు తప్పినట్లు తేలింది. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి గాయాలు ఎవ్వరికీ కాలేదని తేలింది. అధికారులు ఆప్రాంతంలో తక్షణ చర్యలు చేపట్టారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు

## 16 మందికి తీవ్రగాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం




**జబల్‌పూర్, (మధ్యప్రదేశ్), అక్టోబరు 22:** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మంగళవారం ఉదయం ఖమారియాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సెంట్రల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌వద్ద ఈ పేలుడు జరిగింది. బాంబులు, ఇతర మందుగుండు సామగ్రిని ఇక్కడ తయారుచేస్తుంటారు. ముగ్గురిపరిస్థితి విషమంగాఉండటంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాంబు ఫిల్లింగ్ ప్రక్రియలో హైడ్రాలిక్ వ్యవస్థ దెబ్బతి నడంతో ఎఫ్-6 సెక్షన్‌లోని 200 మందికి ఈ పేలుడు ప్రభావం తీవ్రంగా సోకిందని తేలింది. ఈపేలుడుశబ్దం సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకూ విని పిస్తుందని కూడా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఫ్యాక్టరీ సమీపంలో నివసిస్తున్న నివాసితులు ఇదొక భూకంపం అని భయపడి ఇళ్లనుంచి పరుగులు కూడా తీసారు. ఫ్యాక్టరీ జనరల్‌మే నేజర్, ఇతర సీనియర్ అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిశీలన చేసారు. అయితే ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం చేయలేదు.



# ఉదయనిధి మరోమారు 'సనాతన' దుమారం

**చెన్నై, అక్టోబరు 22:** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోమారు ఆ వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. గత ఏడాది సెప్టెంబరులో చేసిన తన వ్యాఖ్యలను తప్పుగా అర్థంచేసుకున్నారని చెప్పారు. ద్రవిడనేతలు పెరియార్, మాజీ సీఎంలు సిఎన్ అన్నాదురై, ఎం కరుణనిధి అభిప్రాయాలే తాను చెప్పానని అన్నారు. మహిళలను చదువుకునేందుకు అనుమించడంలేదని, వారు ఇల్లు విడిచి బయటకు రాకూడదని, భర్తలు మరణిస్తే వారు కూడా చచ్చిపోవాలని, పెరియార్ దీనిని తీవ్రంగా ఖండించారని ఉదయనిధి గుర్తుచేసారు. తానిప్పుడు పెరియార్, అన్నాదురై, కళైనార్(కరుణానిధి) మాటలనే చెప్పానని ఉదయనిధి వివరించారు. సీఎం స్టాలిన్ కుమారుడయిన ఉదయనిధి గత ఏడాది సెప్టెంబరులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ మలేరియాతో పోల్చారు. దానిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సనాతన నిర్మూలన సదస్సులో మాట్లాడుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీసాయి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం సమానత్వానికి వ్యతిరేకమని ఉదయనిధి అన్నారు. అయితే తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఒక్క తమిళనాడులోనే కాదు దేశవ్యాప్తంగా తనపై కేసులు నమోదయ్యాయని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని, అయితే చెప్పాల్సిన అవసరం లేదని నా వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉన్నానని అన్నారు. నేను కళైజ్ఞర్ మనవడినని, క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని ఉదయనిధి తేల్చిచెప్పారు.





# భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం

## శిథిలాల కింద చిక్కుకున్న 12మంది వెలికితీతకు రక్షణ బృందాలు

**బెంగళూరు, అక్టోబరు 22:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో సుమారు 12 మంది వరకూ ఈ శిథిలాలకింద చిక్కుకున్నట్లు తేలింది. మంగళవారం బెంగళూరులో కురిసిన అకాల వర్షాలకుగాను నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయింది. తూర్పు బెంగళూరులోని బాబుసపల్యా ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ముందు శిథిలాలను తొలగించి చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు రక్షణ బృందాలు అక్కడకు చేరాయి. ఇప్పటివరకూ ముగ్గురిని వెలికి తీసినట్లు తేలింది. అతిభారీ వర్షాల కారణంగా బెంగళూరులోని లోతట్టుప్రాంతాలు చెరువుల్లా మారిపోయాయి. యెలహంకలోని అపార్టుమెంట్ కాంప్లెక్స్, బెంగళూరు సరిహద్దులు మొత్తం పడవల్లో తిరిగేపరిస్థితి తలెత్తింది. భారీ ఎత్తునవరదలు పొంగినట్లుగా నగర శివార్లు తయారయ్యాయి. డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ ప్రకృతిని నిలువరించలేమని, అయితే ప్రజలు ఇబ్బందులు పాలుకాకుండా అన్నిచర్యలుచేపట్టామన్నారు. దుబాయి, ఢిల్లీల్లో ఏంజరుగుతుందో అందరూ చూస్తున్నారని, ఢిల్లీలో కాలుష్యం, దుబాయిలో వర్షాలు దంచి కొడుతున్నాయన్నారు. వాస్తవానికి ఇవి కరువు పీడితప్రాంతం అయినా కూడా వర్షాలు కుంభవృష్టితో కురిసాయన్నారు. అదే స్థితి దేశంలోని అనేక ప్రాంతాల్లో చోటుచేసుకుంది. వరద సహాయక బృందాల నుంచి సమాచారం తీసుకుంటున్నామని, తక్షణ సహాయక చర్యలు చేపట్టినట్లు మంత్రి వివ రించారు. నగరంలోని వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడికక్కడ భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. ఈ నీటికి చేపలు కూడా కొట్టుకురావడంతో స్థానికులు చేపలు పట్టేందుకు పోటీపడ్డారు. భారీ వర్షాలు, వరదల కారణంగా బెంగళూరు ప్రజలకు ఎన్నడూలేని ఇక్కట్లు ఎదురయ్యాయి. కొన్ని చోట్ల వరదనీరు ఏకంగా ఇళ్లలోకే ప్రవేశించింది. దాంతో కింద కాలుపెట్టలేక మంచాలపైనా, టేబుళ్లపైనే గడపాల్సిన దుస్థితి నెలకొంది. అటు ఆంధ్రప్రదేశ్ లోనూ దానా తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కుంభ వృష్టికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి.



# ఇజ్రాయెల్ ప్రతీకారదాడులకు అమెరికా బాధ్యత వహించాల్సిందే

## ఇరాన్ దౌత్యవేత్త కీలక వ్యాఖ్యలు

**టెహ్రాన్, అక్టోబరు 22:** హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత ఈ యేడాది అక్టోబర్ 1న ఇరాన్ ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కార్ తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే అందుకు అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయూద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయేద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్, భద్రతా మండలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమపై ఇజ్రా యెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్య సమితి ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది అని ఇరావని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇక, అక్టోబర్ 1న ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి.ఇందుకు ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రెకెత్తిస్తున్నాయి.



# ఎస్4 అనే కోడ్‌నేమ్‌తో న్యూక్లియర్ సబ్ మెరైన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** అణుశక్తికి పదును పెట్టుకోవడంలో భారత్ మరో అడుగు ముందుకు వేసింది. విశాఖ తీరంలో నౌకాదళం అణుసామర్థ్యంతో కూడిన దేశ తొలి బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ కలిగిన 4వ జలాంతర్గామిని ఆవిష్కరించినట్లు సమాచారం. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది. దామగుండంలో విఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మర్నాడే ఈ కార్యక్రమం జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ యేడాది ఆగస్టులో ఎస్ఎస్‌బిఎన్ అరిఘాత్‌ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నౌకాదళానికి అందచేశారు. వచ్చే ఏడాదికి ఈ శ్రేణిలో నాలుగో సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిధమాన్‌ను సిద్ధం చేయనున్నట్లు నేవీ అధికారులు పేర్కొన్నారు. ఇండో, పసిఫిక్ రీజియన్‌లో శత్రువులను ఎదుర్కొవడంలో జలాంతర్గాములు మెరుగైన పాత్ర పోషిస్తాయని నాడు వెల్లడించారు. సాధారణంగా భద్రతా కారణాల రీత్యా వీటిని తొలుత కోడ్ నేమ్‌లతో పిలుస్తారు. ఈ క్రమంలోనే ఐఎన్ఎస్‌కు చక్రకు ఎస్1 అని పేరు ఇవ్వగా ఎస్2గా అరిహంత్, ఎస్3గా అరిఘాత్, ఎస్4గా అరిధమాన్ ఉన్నాయి. తాజాగా ఆవిష్కరించిన సబ్‌మెరైన్‌కు ఎస్4 అని కోడ్‌నేమ్ ఇచ్చారు. దీనికి త్వరలోనే అధికారిక పేరు ఇవ్వనున్నారు. ఈ న్యూక్లియర్ సబ్ మెరైన్‌ను దాదాపు 75 శాతం స్వదేశీ టెక్నాలజీతో తయారుచేశారు.

3,500 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణించగల కె4 న్యూక్లియర్ బాలిస్టిక్ క్షిపణులను అమర్చే సామర్థ్యం వీటికి ఉంది. ఈ క్షిపణులను నిట్టనిలువుగానూ ప్రయోగించే వీలు ఉంటుంది. ఎస్ఎస్‌బిఎన్ శ్రేణిలో తొలి తరం అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లో 750 కిలోమీటర్ల రేంజ్ గల కె15 న్యూక్లియర్ క్షిపణులను అమర్చే వీలుండగా ఆ తర్వాత అప్‌గ్రేడ్ చేసిన సబ్‌మెరైన్‌లలో కె4 క్షిపణులను అమర్చే సామర్థ్యం ఉంది.

# ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి కొమురం భీం

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి కొమురం భీం అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆయన ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సిబ్బంద వర్గాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించేలా ప్రేరణ ఇచ్చాయని పేర్కొన్నారు. మంగళవారం కొమురం భీం జయంతి సందర్భంగా తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొమురం భీం త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెదవాగు నదిపై ప్రాజెక్టును చేపట్టిందని గుర్తు చేశారు.



కొమురం భీం స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి నియంతృత్వాన్ని తుద ముట్టించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కొము రంభీం ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తున్నదనీ, మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**తెలంగాణ సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను సహించం**

తెలంగాణ గంగా జమున సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏ మాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు.

ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటనపై స్పందించిన మంత్రి సురేఖ మానసిక దుర్బలురు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారనీ, సమాజంలో అలజడులు సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని స్పష్టం చేశారు. ముత్యాలమ్మ గుడి ఘటనలో కొంత మంది అల్లరి మూకలు మతసామరస్యానికి భంగం కలిగేలా చేస్తున్నారనీ, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనల పట్ల సంయమనం పాటించాలనీ, హైదరాబాద్ నగర మతసామరస్యాన్ని కాపాడాలని మంత్రి సురేఖ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

# సిఎం రేవంత్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

## ఫిర్యాదును స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసులు

### కెసిఆర్‌కు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి: బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సహా, కేటీఆర్, హరీశ్‌రావును బెదరిస్తూ, హింసను ప్రేరేపిస్తూ భయకంపితులయ్యేలా అనుచితవ్యాఖ్యలు చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్‌నేతలు గెల్లు శ్రీనివాసయాదవ్, పల్లె రవికుమార్, రామచంద్రనాయక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, నోముల భగత్, గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీయం హోదాలో ఉండి ఆయన మాట్లాడే భాష బాగోలేదని, కేసీఆర్‌తో సహా కేటీఆర్, హరీష్‌లకు ప్రాణహానిని ఉందని, వారికి ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

ఈ నెల19న కూడా చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్ సద్భావనా యాత్రలో సైతం బుల్డోజర్‌ముందు అడ్డంగా పడుకోవాలి, ఎపుడు పడుకుంటావో చెప్పు అంటూ మరోసారి సీయం బెదిరింపులకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఇలా బెదిరింపులకు పాల్పడుతున్నారని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా..పోలీసులు ఫిర్యాదును స్వీకరించారు.

# తెలంగాణలో 24 లక్షల సభ్యత్వ నమోదు పూర్తి

## బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 24 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయిందని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాం చందర్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందన్నారు. సెప్టెంబరు 2న మొదలైన కార్యక్రమంలో అక్టోబరు 15వ తేది వరకు నిర్ణయించారు. దేశంలో మహారాష్ట్ర, జార్ఖండ్‌తో పాటు ఉప ఎన్నికల దృష్టాల అక్టోబరు 30వ తేది వరకు పొడగించారన్నారు. ప్రతి రోజు 45వేల చొప్పున సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. మిస్‌కాల్డ్ ద్వారా సుమారు నాలుగు లక్షల మంది, ఆన్‌లైన్ ద్వారా 20లక్షల మంది మెంబర్‌షిప్ జరిగిందన్నారు. మొత్తం తెలంగాణలో 24లోల సభ్యత్వ నమోదు పూర్తయిందన్నారు. సుమారు 100 మెంబర్ షిప్‌పైగా చేసిన వారే యాక్టీవ్ మెంబర్‌షిప్‌లో చేరుతారన్నారు. అక్టోబరు 17వ తేది నుంచి 9వేల మంది యాక్టీవ్‌లో చేరారని అన్నారు. కేవలం బిజెపిలో మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందన్నారు. బిజెపిలో ప్రజాస్వామ్య పద్దతిలో సాంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. యువకులు, మహిళలు, రైతులు అన్ని వర్గాల ప్రజల నుంచి సభ్యత్వాలు స్వీకరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యాదర్శి కొల్లి మాధవి, గోలి మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

# రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్య పెంచుతాం

## టిజిఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో టీజీఎస్‌ఆర్టీసికి చెందిన బస్సులో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా యాజమాన్యం దృష్టికి వచ్చాయనీ, రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటోందనీ, ఇందుకు అనుగుణంగా బస్సులను ఎప్పటికప్పుడు ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. అయినా, కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ విపరీతంగా ఉంటున్న విషయం సంస్థ దృష్టికి వచ్చిందన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతామనీ, ఆ దిశగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు ఉంచుకుని ఫుట్ బోర్డు ప్రయాణం చేయకుండా సహకరించాలని విద్యార్థులకు ఈ సందర్భంగా సజ్జన్నర్ విజ్ఞప్తి చేశారు.

# ఒటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం ద్వారా పెండింగ్ బిల్లులను చెల్లించి ఆలస్య రుసుముతో పాటు వడ్డీపై రాయితీ పొందాలని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ పథకం ఈనెల 31వ తేది వరకు అమలులో ఉంటుందని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నల్లా బిల్లులను చెల్లించి, నగర ప్రజలకు తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ సేవలు అందిస్తున్న జలమండలికి సహకరించాలని కోరారు. మరింత సమాచారం కోసం జలమండలి వెబ్‌సైట్‌లోగానీ, 155313కిఫోన్ చేయవచ్చునన్నారు.

# కాంగ్రెస్‌పై బురద చల్లడమే కెటిఆర్ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లడమే మాజీ మంత్రి కెటిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు రాజభోగాలు అనుభవించి, ఇప్పుడు అవన్ని దూరం అవ్వడంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు. దామగుండంకి భూమి కేటాయించినప్పుడు తొమ్మిది లక్షల చెట్లు ఉన్నాయని కెటిఆర్‌కి ఎందుకు గుర్తులేదు.




తొమ్మిది లక్షల చెట్లు అని తెలిసి ఎందుకు జిఓ ఇచ్చారన్నారు. కెటిఆర్ జిఓలో ఏముందో తెలుస్తా నీకు, ఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉంది. ఇదెందుకు చెప్పడం లేదన్నారు. ఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉందన్నారు. తొమ్మిది లక్షలచెట్లు పొతాయని తెలిసి ఎందుకు జిఓ ఇచ్చారన్నారు.

రాడార్ వ్యవస్థలో 1000 కిలోమీటర్ ఉన్న సిగ్నల్ అందిస్తుందన్నారు. సముద్ర మట్టానికి ఎత్తులో ఉన్న దామగుండం ఉంది కాబట్టి రాడర్‌ను పెట్టారన్నారు. ఇవన్ని కెటిఆర్‌కు తెలియదని, అంతా బుక్ నాలెడ్జ్, ప్రాక్టికల్ నాలెడ్జ్ లేదన్నారు. సిఎం రేవంత్ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు దామగుండంలో రాడార్‌కి శంకుస్థాపన చేశారు. కేంద్ర నిర్ణయానికి సిఎం రేవంత్ మద్దతు ఇచ్చారన్నారు.

## ఎఐసిసి డేటా, టెక్నాలజీ సెల్ వైస్‌చైర్మన్‌గా ఖాలిద్ సైఫుల్లా

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమతితో ఏఐసిసి డాటా, టెక్నాలజీ సెల్ వైస్ చైర్మన్‌గా ఖాలిద్ సైఫుల్లా సయ్యద్‌ను నియమించారు. పార్టీ జనరల్ సెక్రటరీ కె.సి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు.

# వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కొట్లాడేది కమ్యూనిస్టులే

## సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వెనుకబడిన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం కమ్యూనిస్టులేనని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి(ఏఐడీఆర్ఎం) 2వ జాతీయ మహాసభల సన్నాహక సమావేశంలో కూనంనేని పాల్గొన్నారు. కె యేసురత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, నాయకులు ఎం బాలనరసింహ, పాలమాకుల జంగయ్య, డీజే సాయిలు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటుహక్కును కల్పించడం మహత్తరమైనదన్నారు. సమ న్యాయకల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తుందన్నారు. తరతరాలుగా అణచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడి, పీడనల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక, దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం, విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని పోరాడుతున్న సంఘం అఖిలభారత దళిత హక్కుల పోరాట సంఘం అన్నారు. సంఘం 2వ జాతీయ మహాసభలు జనవరి 5 నుంచి 7 వరకు హైదరాబాద్ నగరంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

# హిందూ ప్రజలు, సంస్థలపై ముఖ్యమంత్రికి ద్వేషం

## మత విద్వేషాలు సృష్టించే వారిని ఏనాడూ నియంత్రించలేదు

### బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** హిందూ ప్రజలు, సంస్థల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వేషభావంతో ఉన్నారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీది ఒకటే కల్చర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మతవిద్వేషాలు సృష్టించే వారిని ఏనాడూ నియంత్రించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మతోన్మాదులకు ఆశ్రయం ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నా, నియంత్రించే ప్రయత్నం చేయలేదన్నారు.

హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడిన విషయంలో ప్రశ్నిస్తున్న వారిపై సంఘ విద్రోహశక్తులుగా, మతోన్మాదులుగా, దుర్మార్గులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అన్నారు. కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నర ఖష్టాల్లో ముఖ్య మంత్రులను మార్చాలన్న సైతం మత కలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. 1978లో రమీజా బీ హత్య కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో మత కలహాలు చెలరేగాయని ఇలా ఎన్నో ఉన్నా యన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చాలచోట్ల ఉన్మాదంతో జిహాదీ పేరుతో బాంబు దాడులకు పాల్పడిన ఘటనలు ఉన్నాయ న్నారు. తెలంగాణలో పది సంవత్సరాల పాలన లో మతకలహాలతో జరిగిన దాడుల్లో వంద లాది మంది చని పోయా రన్నారు. ఇలాంటి భయా నక పరిస్థితుల తరువాత ఏ షాపుకెళ్లినా, జన సమర్ధంగా ఉన్న



ప్రాంతాలకు మెటల్ డిటెక్టర్లు లేకుండా అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై, సమాజాన్ని అస్థిరపరిచే టెర్రరిస్టుల మీద ఉక్కు పాదం మోపారన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై దాడి ఘటన తరువాత హిందూ ప్రజానీయం ఆత్మగౌరవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని కించపరిచే ప్రసంగాలు చేస్తున్నది ఎవరో తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సంఘ విద్రోహ శక్తుల కుట్రలను నిగ్గ తేల్చాలన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హిందూ ప్రజల ఆత్మ గౌరవాన్ని విశ్వాసాన్ని కాపాడటంతో విఫల మైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంఐఎం మెప్పుకోసం, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నందునే బిజెపి పోరాటం చేస్తుందన్నారు. అన్ని మతాలను సమానంగా చూసే దేశం భారతదేశం అన్నారు. బిజెపి నాయకుల ఇండ్లలోకి వెళ్లి పోలీసులు వేధించాలని సూస్తే సహించేది లేదన్నారు. ముందస్తు అరెస్టులు, హౌజ్ అరెస్టులతో అణచివేయాలని అనుకోవడం దుర్మార్గం అన్నారు.

# ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డితో ఒయు వైస్‌ఛాన్సర్ ప్రొ. కుమార్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డితో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉప కులపతి (వీసీ) ప్రొఫెసర్ ఎం కుమార్ భేటీ అయ్యారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మంగళవారం ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. ఈ నెల 17న ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి బాధ్యతలు తీసుకోగా.. ఆ తరువాత ఈ నెల 18న రాష్ట్రంలోని 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించగా.. అందులో ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఎం కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఓయూ వీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విద్యారంగం పరిస్థితిపై ఇరువురు చర్చించారు. భవిష్యత్తు విద్యావిధానంపై కూడా చర్చించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి కోసం తీసుకోవల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను పంచుకున్నట్టు తెలిపారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని అందించటం ద్వారా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెరుగుపరచవచ్చని అభిప్రాయపడ్డారు. ఉన్నత విద్యామండలి నాయకత్వంలో విశ్వవిద్యాలయాలుగా తామంతా కలిసి పనిచేస్తామని ప్రొఫెసర్ కుమార్ తెలిపారు. తెలంగాణలో పెద్ద యూనివర్సిటీ అంతేకాకుండా 107 సంవత్సరాల చరిత్ర కలిగి ఉండటమే కాకుండా.. రాష్ట్రంలో అత్యంత ప్రభావితమైన యూనివర్సిటీ కావడంతో.. ఇద్దరు భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్-1 కొత్తగా బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను కూడా ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# 20,000 లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పుర కమిషనర్

**పెబ్బేరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** పెబ్బేరులోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ఎసిబికి చిక్కాడు. మున్సిపల్ జనరల్ ఫండ్స్ కింద 2023లో జరిగిన పనులకు 3, 7, 10 వార్డుల్లో పెబ్బేరుకు సంబంధించిన కాంట్రాక్టర్ మూడు పనులను పూర్తి చేశాడు. ఒక్కొక్క బిల్లు 83 వేల 930 రూపాయలు మూడు బిల్లులకు గాను 2 లక్షల 50 వేల బిల్లులకు పనులు చేసి సంవత్సరం



మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు

కావస్తున్న ఇంతవరకు బిల్లులు కాలేదని కమిషనర్‌తో ఎన్నోసార్లు చెప్పుకున్న బిల్లులు రిలీజ్ చేయ లేదని కాంట్రాక్టర్ వెల్లడించారు. ఇదే తరుణంలో కాంట్రాక్టర్ కమిషనర్లు సంప్ర దించగా బిల్లులు కావాలంటే రూ. 25,000 ఇయ్యాలని లేకుంటే నాకు సంబంధం లేదని ఆదేశాలు జారీ చేశాడు. ఆ క్రమంలో కాంట్రాక్టర్ రూ. 20,000 ఇస్తానని ఒప్పందం చేసుకొని కాంట్రాక్టర్ ఎసిబిని ఆశ్రయించారు. దాంతో ఎసిబి అధికారులు పథకం ప్రకారమే 12 గంటలకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్నారు. అదే సమయంలో కాంట్రాక్టర్ పెబ్బేర్ కమిషనర్‌కు 20,000 నగదు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అనంతరం కమిషనర్‌కు సంబంధించి హైదరాబాద్ వారి ఇంట్లో కూడా సోదాలు చేస్తు న్నట్టు చెప్పారు. పుర కమిషనర్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తామని ఎసిబి, డిఎస్పీ బి కృష్ణగౌడ్ తెలిపారు.

# హోటల్‌లో కుక్క వెంటపడడంతో మూడో అంతస్తు నుంచి పడి యువకుడు మృతి

## చందానగర్ వివి ఫ్రైడ్ హోటల్‌లో ఘటన

### సిసి కెమెరాలో రికార్డైన దృశ్యాలతో పోలీసుల విచారణ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), అక్టోబరు 22, ప్రభాతవార్త:** కుక్కలంటే భయం ఓ యువకుడి ప్రాణం తీసింది. ఓ హోటల్‌లో కుక్క వెంటపడటంతో భయంతో ఒణికిపోయిన యువకుడు కుక్క నుంచి రక్షించుకునే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు హోటల్ మూడో అంతస్తునుంచి కిందకు పడి మృత్యువాతపడ్డాడు. ఈ హృదయవిదారక సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోనికి వెళితే.. రామచంద్రాపురంలోని ఆశోక్‌నగర్‌లో తెనాలికి చెందిన యువకుడు ఉదయ్ కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఆదివారం తన స్నేహితులతో కలిసి చందానగర్‌లోని వీవీ ఫ్రైడ్ హోటల్‌కు వెళ్లాడు.

హోటల్ మూడో అంతస్తు బాల్కనిలోనికి వెళ్లగానే ఒక్కడే ఉన్న ఓ పెంపుడు కుక్క ఉదయ్ వెంట పడటంతో దాని నుంచి తప్పించుకునే క్రమంలో హోటల్ కిటికీ నుంచి కిందకు పడ్డాడు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు, స్నేహితులు ఉదయ్‌ను రక్షించే ప్రయత్నం చేశారు. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమ్తిం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఉదయ్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

దీంతో ఉదయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకోగా సోమవారం రాత్రి వరకు బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్త పడటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు హోటల్ మూడవ అంతస్తులోనికి కుక్క ఎలా వచ్చింది అనేదానిపై కూడా అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమారాలలో రికార్డయ్యాయి. ఈ ఘటనపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, వేముల రామకృష్ణ తదితరులు

# కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్ రూ. 20 వేలకు పెంచాలి

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పెరిగిన ధరల ప్రకారం 16లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను 5500నుంచి 20వేలకు పెంచాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో బర్కత్‌పురాలో వేలాదిమందితో మహార్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు పెంచాలని -ఉద్యోగుల జీతాలు పెంచుతారు మా స్కాలర్‌షిప్‌లు పెంచరా అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లిచాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తియినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని దీంతో ఉన్నత కోర్సుల్లో సీట్లు వచ్చినా చదవలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా కాలేజీ కోర్సుల చదువున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ సంవత్సరానికి 5500 చెల్లిస్తే అవి దేనికి సరిపోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 20వేలు, కర్ణాటకలో 15వేలు స్కాలర్‌షిప్ ఇస్తే తెలంగాణలో కేవలం 5500మాత్రమే ఇస్తున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకుని మొదటి ప్రాధాన్యత ఇచ్చిబడ్జెట్ కేటాయించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, రాజేందర్, సతీష్, ఉదయ్‌నేత, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సందర్శించిన త్రివిధ దళాలు, అఖిల భారత సర్వీసు అధికారులు

## కార్యక్రమాన్ని వివరించిన చిన్నారెడ్డి, దివ్య

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 23, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ఎంతో బావుందని, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికా రుల బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. మంగళవారం మహాత్మాజ్యోతి బాపులే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారుల బృందం పరిశీలించింది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణీ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ప్రజలు ప్రజాభవన్‌లో తమ సమస్యలు విన్నవించుకునేందుకు భారీగా తరలి వస్తుండటం విశేషం అని ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్యలతో బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా వారికి ప్రజావాణిని నిర్వహిస్తున్న తీరును చిన్నారెడ్డి, దివ్యలు వారికి వివరించారు. బృందం అడిగిన పలు ప్రశ్నలకు వారు సమాధానం ఇచ్చారు. ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజలు ఆర్జీలు అందజేసిన వెంటనే సమస్యలు విని ప్రజావాణీ పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపుతామంటూ వారు వివరించారు. ముఖ్యమంత్రి ప్రజావాణీ పేరుతో దరఖాస్తు దారులకు అక్‌నాలెడ్జ్ మెంట్ ఇస్తామని, ప్రజల సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరం ఫాలో అప్ ఉంటుందని, చిన్నారెడ్డి, దివ్యలు వారికి వివరించారు. అర్జీలు స్వీకరించి వాటిపై ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారు అధికారుల బృందానికి వివ రించారు. ప్రజావాణీ కార్యక్రమం ప్రాంతాన్ని బృందం సందర్శిం చింది. ప్రజావాణీ గురించి పూర్తిగా తెల్సుకున్న అధికారుల బృందం ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డి అధికారి మాధవీ రావులపాటి కూడా పాల్గొన్నారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 518**

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్‌శాఖకు సంబంధించి 82, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 72, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 55, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 1 దరఖాస్తు ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

**దుబాయిలో తప్పిపోయిన హైదరాబాద్ యువకుడు**

తమ కుమారుడు దుబాయికి వెళ్ళి తప్పిపోయాడని ఎలాగైనా వెతికి పెట్టాలని ప్రజావాణిలో తల్లిదండ్రులు పిర్యాదు చేశారు. హైదరాబాద్ గౌలిగూడకు చెందిన తల్లిదండ్రులు నూగురు కుముదిని, గౌతంల కుమారడు రాహుల్‌రాజ్ (32)అనేయువకుడు ఉద్యోగం కోసం విజిట్‌వీసాపై దుబాయికి వెళ్ళి జాడతెలియకుండా పోయాడు. ఈనెల 14న దుబాయికి చేరుకున్న తమ కుమారుడు రాహుల్ 19న దొంగలు కొట్టేశారని అందులో ఉన్న డబ్బులు కూడా పోయాయని తమకు ఫోన్‌చేసి చెప్పాడని ఆతర్వాత అతనిమొబైల్ స్విఛ్ఛాప్ అయినయందని తల్లిదండ్రులు మంగవారం ప్రజాభవన్‌లోని 'ప్రవాసీ ప్రజావాణి'లో వినతిపత్రం అందించారు.



ప్రజావాణిని సందర్శించిన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం.



## అసెంబ్లీ ఆవరణలో కొమురంభీమ్ జయంతి

నివాళులు అర్పించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** ఆదివాసీ పోరాటయోధుడు,గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి సందర్భంగా అసెంబ్లీ మెంబర్స్ లాంజ్‌లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ గడ్డం ప్రసాద్‌కుమార్,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి,విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎమ్మెల్యేలు పదుమ బొజ్జు, మండలి సభ్యులు బొగారపు దయానంద్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు భారం లేనట్టేనా?

### రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం!

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కరెంట్ వినియోగదారులపై అదనపు భారం వేసేందుకు తెలంగాణ విద్యుత్ సంస్థలు చేసిన ప్రతిపాదనలపై వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. ముఖ్యంగా ప్రతిపక్షాలు, వివిధ వర్గాల నుండి అభ్యంతరాలు, విమర్శలు వస్తుండటంతో దీనిపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉండటంతో విద్యుత్ చార్జీల పెంపు, అదనపు భారం వంటి వాటిపై పునరాలోచనలో పడింది. ఈ నేపథ్యంలోనే విద్యుత్ అదనపు భారాలు మోపకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. విద్యుత్ సంస్థలు నష్టాలు వస్తున్నా, వాటిని భరించాలే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ సామాన్యులు, పేదలపై భారాలు వేయవద్దని విద్యుత్ పంపిణీ సంస్థలకు సూచించింది. మరోవైపు విద్యుత్ అదనపు భారాల విషయమై పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఈ నెల 21వ తేదీ నుండి బహిరంగ విచారణను ప్రారంభించింది. హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ విచారణ జరుపుతోంది. ఈ బహిరంగ విచారణలో అభిప్రాయాలు ఎలా వచ్చినా ప్రజలపై అదనపు భారాలు మోపేందుకు మాత్రం అంగీకరించ కూడదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

## సింగరేణికి ప్రతిష్టాత్మక అవార్డు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బొగ్గు ఉత్పత్తి కంపెనీలలో ప్రమాద రహిత గనులకు కేంద్రం అందిస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డు ఈ సారి సింగరేణికి దక్కింది. సింగరేణికి చెందిన రామగుండం-3 ఏరియాలోని ఆర్‌జి ఓపెన్ కాస్ట్-1 గని, ఇల్లందు ఏరియాలోని జవహర్ ఖని ఓపెన్ కాస్ట్ గని ఈ అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ వేడుకల్లో ఈ అవార్డును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి, సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ అందుకున్నారు.

## ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు 16,913 మంది దరఖాస్తు

### నేటితో ముగియనున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్‌కి మంగళవారం సాయంత్రం వరకు 16,913 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సుమారు 5786 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరైనట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. సోమవారం నుంచి విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. నేటి(బుధవారం)తో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియనుంది.

## లబోదిబోమంటున్న బాధితులు

### హెచ్‌ఎండిఎ వెబ్‌సైట్‌లో వందలాది అక్రమ లేఅవుట్లు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఎ పరిధిలో వందలాది అక్రమ లేఅవుట్లు వెలిశాయి. అక్రమ లేఅవుట్ల వివరాలు హెచ్‌ఎండిఎ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం కావడంతో బాధితులు లబోదిబో మంటున్నారు. హెచ్‌ఎండిఎ పరిధిలోని చాలా గ్రామాలలో అక్రమ లేవుట్ వెలిశాయి. దీంతో చాలా మంది బాధితులు హెచ్‌ఎండిఎ కార్యాలయాలకు చేరుకుంటున్నారు. ప్రధానంగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఈ అక్రమ లేఅవుట్లు ఉన్నాయి. ఈ పంచాయతీ లేఅవుట్లలను రిజిస్ట్రేషన్ చట్టం 2007 సెక్షన్ 19 సెక్షన్ 22(1),(ఈ) కింద నిషేధిత జాబితాలో పెట్టడంతో దరఖాస్తుదారులు హెచ్‌ఎండిఎ అధికారులను సంప్రదిస్తున్నారు. భూముల క్రయవిక్రయాల సమయంలో ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయరు. ప్రభుత్వ, ఇతర వివాదాలున్న వాటిలో ఈ జాబితాలో సర్వే నెంబర్లతో సహా చేర్చుతున్నారు. ఆయా సర్వేనెంబర్లలోని ఇళ్లని ఎవరైనా రిజిస్ట్రేషన్‌కు ముందుకువస్తే అధికారులు అడ్డుకోవడానికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## చిత్రనిర్మాణాలకు ఉత్తరాఖండ్ ఇతోధిక ప్రోత్సాహం

### సిఎం పుష్కర్‌సింగ్‌ధామిని ప్రశంసించిన నటుడు మోహన్‌బాబు

**డెహ్రాడూన్, అక్టోబరు 22:** ఉత్తరాఖండ్‌లో చలనచిత్ర నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం పట్ల ప్రముఖ నటుడు మోహన్‌బాబు ముఖ్యమంత్రిని అభినందించారు. కేదార్‌నాథ్ యాత్రలోభాగంగా ఆయన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చలుజరిపారు. ఉత్తరాఖండ్ ఫిలిమ్ పాలసీతో చలనచిత్రాలు మరిన్ని నిర్మించేందుకు వీలవుతుందని, ప్రకృతి సౌందర్యాల కలయికగా ఉన్న ఈ ప్రాంతం చలనచిత్ర నిర్మాణాలకు ఎంతో అనువుగా ఉంటుందని అన్నారు. ఈసందర్భంగానే ముఖ్యమంత్రి ధామి మాట్లాడుతూ రాష్ట్రంలో చిత్రనిర్మాణాలకు అన్ని వసతులు కల్పించేందుకు వీలుగా సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టామని, రాష్ట్రంలో నిర్మాణాలకు ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నదని అన్నారు.

## ఐడిఎఫ్ గుర్తించిన హెజ్‌బొల్లా రహస్య సొరంగం

### అందులో భారీగా బంగారం, నోట్ల కట్టల గుట్టలు!

**జెరూసలేం, అక్టోబరు 22:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను చంపిన నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగుతామని లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరింత భీకర పోరుకు సిద్ధమైన ఐడిఎఫ్.. ఈసారి హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ ఉగ్రవాద గ్రూపునకు చెందిన ఓ రహస్య బంకర్‌ను తాము గుర్తించినట్లు సంచలన ప్రకటన చేసింది. ఓ ఆస్పత్రి కింద ఉన్న ఈ రహస్య సొరంగంలో భారీగా నోట్ల గుట్టలు, బంగారం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) అధికార ప్రతినిధి డేనియల్ హగారీ టెలివిజన్ ప్రసంగంలో వెల్లడించారు. హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై వరుసగా దాడులు చేస్తున్నాం. ఆదివారం రాత్రి జరిపిన దాడుల్లో ఓ బంకర్‌ను ధ్వంసం చేశాం. అందులో లక్షల డాలర్ల నగదు, బంగారాన్ని గుర్తించాం. ఇజ్రాయెల్ దాడికి ఈ నగదును వినియోగిస్తున్నారు.

# డ్రోన్ రాజధాని ఎపి



సమ్మిట్ ప్రారంభ సందర్భంగా ఎపి సిఎం చంద్రబాబు ఆవిష్కరించిన డ్రోన్

### ●భవిష్యత్తులో గేమ్‌ఛేంజర్ కానున్న రాష్ట్రం ●15రోజుల్లో డ్రోన్ పాలసీ వెల్లడి ●రౌడీషీటర్లపై నిఘాకు కూడా డ్రోన్‌లే ●జాతీయస్థాయి డ్రోన్ సమ్మిట్ ప్రారంభించిన ఎపిసిఎం చంద్రబాబు




మంగళవారం జ్యోతి ప్రజ్వలనతో డ్రోన్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డ్రోన్ రాజధానిగా తీర్చి దిద్దేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. డ్రోన్ టెక్నాలజీ భవిష్యత్తులో గేమ్‌ఛేంజర్ కానున్నదన్నారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024 ప్రారం భమైంది.రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు,50 స్టాళ్ళలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు న్నాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈ సదస్సును సీఎం చంద్రబాబు నాయుడు ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులన్నారు,హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు. ఆ రోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మిం చామన్నారు. అమెరికా వెళ్ళి 15 రోజుల పాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు.విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారన్నారు. డ్రోన్ సమ్మిట్‌లో యువత,విద్యార్థులు ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలన్నారు.ఈ డ్రోన్ సమ్మిట్‌లో ప్రతి ప్రదర్శన స్టాల్‌ను విద్యార్థులు ఈ రెండు రోజుల్లో ఎక్కువగా చూడాలన్నారు. సదస్సులో జరిగే చర్చలు, కీలక పన్యాసాల సారాంశాన్ని క్రోడీకరించి రాష్ట్రాన్ని డ్రోన్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్నారు. ఎన్ని శాఖల్లో డ్రోన్ల వినియోగానికి అవకాశం ఉందో అంచనా సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల విని యోగించే శాఖల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీ లించాలన్నారు. కర్నూలు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కుల డ్రోన్ హబ్ కోసం 360 ఎకరాలు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో 35వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యమన్నారు, 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తేవాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లతో భూసార పరీక్షలు,పంట దిగుబడి అం చనాలు,తెగులు సోకిన ప్రాంతాన్ని గుర్తించి అక్కడే పురుగు మందులు పిచికారీ చేసి తక్కువ ఖర్చులో పనిచేసు కోవచ్చునన్నారు.దోమల నివారణ, విద్యుత్తు లైన్లు,రహదారుల పర్యవేక్షణతో పాటు పలు రంగాల్లో డ్రోన్ల వినియోగానికి వెసులుబాటు ఉంటుందన్నారు. శాంతి భద్రతలు పరిరక్షణకు వినియోగిస్తా మన్నారు. పోలీసు శాఖలో విస్తృతంగా ఉపయో గించేందుకు కృషి చేస్తామన్నారు. డ్రోన్లతో రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతామన్నారు.ఏపీలో ఐటీ, నాలెడ్జ్ ఎకానమీని ఏపీలో 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు,ఎవ్వరైనా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారు. దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకుని వచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని ఆక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామ న్నారు. ఆ తరువాత, ఒక దాని తరువాత మరోకటి ముందుకు తీసుకుని వెళ్ళామన్నారు. ఇప్పుడు చెబుతున్నా హైదరాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సిటి అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇండియా బ్రాండ్‌ను ప్రమోట్ చేసారన్నారు. డిజిటల్ కరెన్సీ విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. విజయవాడలో వరదల్లో డ్రోన్ల వినియోగించి ఆహారం, మంచినీరు అం దించావన్నారు. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చునన్నారు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పటికి కొత్త ఆలోచను చేస్తుంటారు. యువతతో పోటీ పడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుం టారు. దేశాభివృద్ధికి ఎప్పుడు ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్ళలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్ళలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుం దన్నారు.ఈజ్ ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకు నేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కన్వెన్షన్ సెంటర్ వద్ద ఒక డ్రోన్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంత్రులు సవిత,బీసీ జనార్ధనరెడ్డి. అచ్చెన్ననాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .డ్రోన్ సమ్మిట్‌లో బాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చబద్రబాబు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు కలిసి చూసారు.ఏ డ్రోన్‌ను ఏ పని చేస్తుందో అడిగి తెలుసు కున్నారు.

## డ్రోన్ షోకు 5 గిన్నెస్ రికార్డులు

**విజయవాడలో ఆకాశంలో అద్భుతం, 5,500 డ్రోన్ల ప్రదర్శన**

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పున్నమి ఘాట్ వద్ద మంగళవారం రాత్రి ఆకాశంలో అత్యంత అద్భుతంగా డ్రోన్ షోను నిర్వహించారు.సీఎం చంద్రబాబు ఈ షోను ప్రారంభించారు.జాతీయ స్థాయిలో నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా ఈ షో జరిగింది.ఈ ప్రదర్శన ఐదు గిన్నిస్ బుక్ రికార్డులతో చరిత్ర సృష్టించింది.దేశంలోనే తొలిసారిగ 5,500ల డ్రోన్లుతో భారీ ప్రదర్శన ఆకాశానికి అరకిలో మీటర్లు ఎత్తున అద్భుతమైన రీతిలో జరిగింది.ఈ ప్రదర్శనను తిలకించేందుకు విజయవాడ నగరవాసులు భారీగానే పున్నమి ఘాట్ తరలివచ్చారు. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల వారు చూసే విధంగా ఏర్పాట్లు చేసారు.మొత్తం అయిదు ప్రాంతాల్లో డిస్‌ప్లేలు ఏర్పాటు చేసారు. డ్రోన్ షోతో పాటు లేజర్ షోలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నారు. నత్య విద్యార్థిని లు సంప్ర దాయక నర్తనాలతో ఆలరించారు.డ్రోన్లుతో ఆకాశంలో ఆయా సంస్థల వారు రకరకాల కళాకృత్తులను ప్రదర్శించారు.క్షణాల్లో డ్రోనులు చిత్ర విచిత్ర దృశ్యాలను సృష్టించాయి,ఇండియన్ పోస్టల డ్రోనులు,జాతీయ స్థాయిలో వివిధ కట్టాడలకు సంబంధించిన అంశాలను డ్రోన్ షోల్లో చూపించారు.హ్యాకథాన్‌లో విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులను అందచేసారు.లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ క్రియేషన్, లార్జెస్ట్ ప్లేన్ పార్మేషన్, డ్రోన్ల ద్వారా అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన,ఏరియల్ లోగోతో మొత్తం అయిదు ప్రపంచ రికార్డులు ఈ డ్రోన్ షో సాధించింది.గిన్నిస్ బుక్ ప్రతినిధులు డ్రోన్‌షో రికార్డు ధృవీకరణ పత్రాలను సీఎం చంద్రబాబుకు అందించారు..సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు కింజరపు అచ్చెన్ననాయుడు,బిసి జనార్దనరెడ్డి సవిత,అనిత.నారాలోకేష్, శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, యల మంచిలి సుజనా చౌదరి. గద్దె రామ్మోనరావు తదితర రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు,పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజ రయ్యారు.ఎంతో ఆసక్తి డ్రోన్ షోను తిలకించారు.



మంగళవారం డ్రోన్ షోలో లేజర్ షో దృశ్యం

## జెఎల్ పోస్టులను విడుదల చేసిన టిజిపిఎస్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** తెలంగాణలో జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలను టిజిపిఎస్సీ ప్రకటించింది. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే, అయితే,పలు జెఎల్ పోస్టులకు సంబంధించి మంగళవారం ప్రొవిజినల్ లిస్టు విడుదలైంది. ఎంపికైన వారి వివరలను టిజిపిఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## మంత్రి కొండా సురేఖపై రూ.100 కోట్ల పరువునష్టం దావా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** తనపై నిరాధార ఆరోపణలు,వ్యక్తిగత దాడులు చేసేవారిపై పోరాటం చేస్తానని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రిసెడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్ని స్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కెటిఆర్ తాజాగా ఎక్స్(ట్విట్టర్) వేదికగా ఒక పోస్ట్ చేశారు. మంత్రి కొండా సురేఖ దురుద్దేశ పూరితమైన,చౌకబారు వ్యాఖ్యలకుగానూ ఆమెపై రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేశానని తెలిపారు. చాలా కాలంగాణ నిరాధార ఆరోపణలకు అడ్డూ అదుపూ లేకుండా పోయాయని, కొంతకాలంగా సోషల్ మీడియా ద్వారా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక నుంచి అలాంటి ఆరోపణలు చేయకుండా కట్టడి చేయాలని, నేను ఎల్లప్పుడూ వ్యక్తిగత విమర్శల కంటే ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. రాజకీయ విమర్శల పేరుతో చౌకబారు ఆరోపణలు చేసేవారికి ఈ వ్యాజ్యం ఒక గుణపాఠం అవుతుందని అనుకుంటున్నానని కెటిఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## దేశంలో ఎన్నికల ప్రక్రియ తీవ్రఆందోళనకరం

### హర్యానా, ఇతర రాష్ట్రాల ఎన్నికలపై అనేక అనుమానాలు

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చింతా మోహన్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బ్యాలట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వ హించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతున్న అమెరికావంటి అగ్రరాజ్యాలు సైతం వారి ఎన్నికలు బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. భారతదేశంలో జరగుతున్న ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఆందోళన గురిచేస్తుందని ఇటీవల జరిగిన హర్యానా ఎన్నిక లతోపాటు దేశంలోని పలు ప్రాంతాల్లో జరగుతున్న ఎన్నికలపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. మూసీ ప్రక్షాళనపై సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన మంచిదేనని మేధావులు, ఆయా రంగాల నిపుణులతో విస్తృతంగా చర్చించి ముందుకు వెళితే బాగుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుండగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి నానాటికి దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 40ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకునే చంద్రబాబు తిరుపతి లడ్డూ విషయంలో తప్పుగా మాట్లాడి ఆయన ఇమేజ్‌ను తగ్గించుకున్నారని అన్నారు.

## శక్తివంతమైన తెలుగు నాటకరంగ సౌధం లక్ష్మీనరసింహారావు

### రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీచైర్మన్ జూలూరి గౌరీశంకర్

### వైభవంగా కోదాటి శతజయంతి నాటకోత్సవాలు



నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న గౌరీశంకర్, వాణీదేవి, బాద్మి శివకుమార్, రామచందర్, సాధుశ్యాం తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 22, ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలో ఎంతో శక్తివంతమైన తెలుగు నాటకరంగానికి సంబంధించిన సౌధం వంటివారు కోదాటి లక్ష్మీనరసింహారావు అని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. నాటకం, సాహిత్యం, కళలు ఘనత వహించిన తెలుగు సమాజానికి గొప్ప వారసత్వ సంపద ఎన్నటికీ తరగనిదని, సమాజానికి మార్గదర్శి అని స్పష్టం చేశారు. సర్వమత సామరస్యానికి, సమానత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నాటకం నిలబడిందన్నారు. నాటకరంగానికి వారి కృషిని మననం చేసుకోవడమంటే మనల్నిమనం, సమాజాన్ని, మట్టిని గౌరవించుకోవడం, ప్రేమించుకోవడం లాంటిదని వివరించారు.

సమాజం కళలు, సంస్కృతితో పటిష్టంగా నిర్మించబడతాదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫిలిం డెవపల్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ తొలిమాండలిక నాటక రచయిత కోదాటి లక్ష్మీనరసింహారావు శత జయంతిని పురస్కరించు కొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామా రావు కళామంది రంలో ఈరోజు మంగళవారం, రేపు బుధవారం రెండురోజుల పాటు జరిగే నాట కోత్సవాలు తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు జూలూరి గౌరిశంకర్, తెలంగాణ శాసనమండలి సభ్యురాలు సురభి వాణీదేవి, గుమ్మడి గోపాలకృష్ణ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ తొలి అధ్యక్షుడు బాద్మి శివకుమార్, సమాఖ్య అధ్యక్షుడు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి సాధుశ్యాం ప్రసాద్ తదితర కార్యవర్గ సభ్యు లతో కలిసి కె.లక్ష్మీనర సింహారావు చిత్రపటానికి పుష్పాంజలితో ఘన నివాళులర్పించి జ్యోతిప్రకాసనం చేసి నాటకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ పీపుల్స్ థియేటర్ సమర్పణలో కె.ఎల్.నరసింహారావు రచన, మేకా రామకృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఉంగరాల వేళ్ళ నాటిక అద్భుతం ప్రదర్శింపబడి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుని ప్రశంసలందుకుంది.

## కలెక్టర్ సంతకం ఫోర్జరీ!

### ములుగు జిల్లాలో కలకలం రేపుతున్న పోడు భూముల నకిలీ పట్టా పాసుపుస్తకాల దందా

### కలెక్టర్, డిఎఫ్ఓ, ఐటిడిఎ పిఓ సంతకాలు సైతం ఫోర్జరీ

### తెరవెనుక సూత్రధారులుగా ఓ పార్టీ నేత హస్తమున్నట్లు పుకార్లు

**ములుగు జిల్లా క్రైం, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో పోడు భూములకు సంబంధించి నకిలీ పట్టా పాసు పుస్తకాల దందా రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. కొందరు అక్రమార్కులు వక్రమార్గాన డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో ఈ అక్రమ దందాకు తెరలేపారని తెలుస్తోంది. కొందరు అటవీ శాఖ అధికారులు, బ్యాంకులలో ఉండే బ్రోకర్లు ఈ తతంగం వెనుక సూత్రదారులుగా ఉన్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. టెక్నాలజీని అందిపుచ్చుకొని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కంప్యూటర్ యుగంలో ఆ టెక్నాలజీని దుర్వినియోగపరుస్తూ సమాజానికే సవాలు విసురుతున్న అక్రమార్కుల దందా బట్టబయలైంది. పల్లెలలో సైతం భూముల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్న ఈ వేల 40 వేలకే నాలుగు ఎకరాల భూమి అంటే ఎవరైనా ఆగుతారా...? నకిలీ పాసు పుస్తకాల దందాలో బేరం కుదిరిందే మొదలు పని పక్కాగా జరిగితే కాసుల కమిళషన్లు లెక్కేసుకోవడమే తరువాయి... ములుగు జిల్లా కేంద్రంలో అటవీ భూముల పోడు పట్టాలను ఆసరాగా చేసుకొని ఏజెన్సీ గ్రామాల్లో 1/70 చట్టం అమలులో ఉండగానే పోడు పట్టాల పంపిణీ గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న భూదందా ఇది. ములుగు జిల్లాలో పోడు భూముల పట్టాలకి నకిలీ పాసు పుస్తకాలు తయారుచేసి అడ్డదారులలో బ్యాంకులో రుణం పొందే తంతు వెలుగు చూసింది. విషయం పూర్వపరాలలోకి వెళితే ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన కొందరు రైతులు లతమ పేరుపై నాలుగు ఎకరాల చొప్పున పోడు భూముల పట్టాలు పొందినట్లు తెలిసింది. పట్టాలు పొందిన రైతులు జంగాలపల్లి యూనియన్ బ్యాంక్‌లో సంప్రదించి తమకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. నిబంధనల ప్రకారం గిరిజనులకే పోడు పట్టాలు రావాలి. కానీ గిరిజనేతరులకు పోడు పట్టాలు రావడం ఏమిటని సందేహం వచ్చిన బ్యాంక్ మేనేజర్ పట్టాలను తీసుకెళ్లిన వారిని మందలించినట్టు తెలిసింది.

దీంతో మూకుమ్మడిగా పట్టాలు పొందిన వారంతా ములుగు జిల్లా కేంద్రంలోని మరో బ్యాంకుకు వెళ్లి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు వినికిడి. సదరు బ్యాంకు మేనేజర్ నాలుగు ఎకరాల భూమికి రూ. లక్షా 30 వేల చొప్పున వ్యవసాయ రేణాలు మంజూరు చేసి ఇన్సూరెన్స్ కింద రూ. 30 వేల చొప్పున కట్ చేసుకున్నట్లు తెలిసింది. పట్టా వచ్చిన భూమి ఎక్కడ ఉందో తెలియని సంబంధిత వ్యక్తులు వచ్చిన రుణం ఇంతకు ఇంత నయం అనుకొని బ్యాంక్ మేనేజర్ చెప్పిన దానికి ఒప్పుకొని ఇచ్చిన రుణాలు తీసుకున్నట్లు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతున్నది. ప్రస్తుతం రుణాలు పొందిన వ్యక్తులు మరి కొందరికి సైతం పట్టాలు అందిస్తామని చెప్పి గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి డబ్బులను వసూలు చేసినట్లు ములుగు పరిసర ప్రాంతాల్లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

పోడు భూముల నకిలీ పట్టా పాసు పుస్తకాలతో రుణం పొందుతున్న వైనం ఆనోట... ఈ నోట... నానుతూ చివరికి ములుగు అటవీ శాళఖ అధికారుల చెవిన పడింది. పోడు భూముల నకిలీ పట్టా పాసు పుస్తకాలు పొందిన వ్యక్తులు ములుగు ఏపీజీవీబీ బ్యాంక్లఓ రుణాలు పొందడానికి ప్రయత్నిస్తున్న విషయం బయటకు పొక్కింది. దీంతో హుటాహుటిన ములుగు ఎఫ్ఆర్ఓ శంకర్ తన బృందంతో ఏపీజీవీబీ బ్యాంకుకు చేరుకొని పోడు భూముల పట్టా పాసు పుస్తకాలను పరిశీలించి అవి నకిలీవని ధ్రువీకరించి స్వాధీనం చేసుకున్నారు. పోడు భూముల నకిలీ పట్టా పాసుపుస్తకాల తయారు ముఠా గుట్టు చేదించారు. చందవతళ్ భద్రు (నర్సంపేట) అనే అనుమాని తుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అనేక విషయాలు బయటపడ్డాయి. తాటిపాముల రాజు, గణేష్ ప్రింటర్స్ వరంగల్‌కు చెందిన వ్యక్తి పోడు భూముల నకిలీ పట్టా పాసు బుక్కులు తయారు చేసి ఇచ్చి ఒక్కొక్క పుస్తకానికి 2500 తీసుకున్నాడని కలెక్టర్, డిఎఫ్ఓ, ఐటిడిఏ పివో సంతకాలు కూడా ఫోర్జరీ చేశాడని తేలింది.

## 'రైల్వేకు దానా తుఫాన్ ఎఫెక్ట్'

### నేటి నుంచి తూర్పు వెళ్లే అనేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దానా తుఫాన్ ప్రభావంతో నేటి నుంచి తెలుగు రాష్ట్రాల నుండి తూర్పు వెళ్ళే అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న బుధవారం 18రైలు సర్వీసులను,24న గురువారం 37రైలు సర్వీసులను,25న శుక్రవారం 14రైలు సర్వీసులను,26న శనివారం మరో రైలు సర్వీసును,27న ఆదివారంతో కలిపి మొత్తం ఐదురోజుల్లో 71రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికులు తమకు సంబంధించిన పూర్తి వివరాలను సమీప రైల్వేస్టేషన్లలోని విచారణ కేంద్రాలకు వెళ్ళి సంప్రదించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

**తెలుగు రాష్ట్రాల నుంచి కాచిగూడ-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు**

తెలుగు రాష్ట్రాల మీదుగా దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ- తిరుపతి-కాచిగూడల మధ్య నడుపుతున్న ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమలోని కర్నూలు, డోన్,గుత్తి, ఎర్రగుంట్ల,కడప, రాజంపేట, రేణిగుంటల మీదుగా కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే రైలునంబరు 07063ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29,అక్టోబరు 05,12 తేదీల్లో మంగళవారాల్లో కాచిగూడ నుంచి తిరుపతికి బయలుదేరే రైలును రద్దు చేశారు. అలాగే తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడకు ఈ నెల 30,అక్టోబరు 06,13 తేదీల్లో బుధవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయలుదేరే రైలు నంబర్ 07064ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# హ్యాపీ బర్త్ డే వన్ అండ్ ఓన్లీ ఇండియన్ సూపర్ స్టార్



ప్రభాస్.. ఈ ఒక్క పేరు బాక్సాఫీస్ తారకమంత్రమై పాన్ వరల్డ్ అంతటా మార్మోగుతోంది. టాలీవుడ్‌లోహీరోలు పేరు తెచ్చుకోవటం చూస్తుంటాం. కాని టాలీవుడ్‌కే పేరు తెచ్చిన స్టార్ హీరో ప్రభాస్. ఆయన నంబర్ వన్ ఇండియన్ సూపర్ స్టార్ అని చెప్పేందుకు మాటలు కాదు ఆయన క్రియేట్ చేస్తున్న నెంబర్స్, రికార్డ్స్ తిరుగులేని నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రభాస్ సినిమాల బాక్సాఫీస్ నెంబర్స్ ట్రేడ్ పరంగా ఒక స్కేలింగ్ అయితే ప్రభాస్ సినిమా వస్తుందంటే పిల్లల నుంచి పెద్దల దాకా థియేటర్స్‌కు వెళ్లటం ఒక ఫినామినా. ఎప్పుడో ఒకసారి సినిమా చూస్తాం అనే మలి వయసు పెద్దలు కూడా ప్రభాస్ సినిమాకు థియేటర్స్‌కు కదలటం ఆయన ఒక యూనివర్సల్ యాక్సెప్టెన్సీ ఉన్న స్టార్ అని తెలియజేస్తుంటుంది. అందుకే బాక్సాఫీస్ దగ్గర డే1 రికార్డ్స్, ఫస్ట్ వీక్ రికార్డ్స్, వరల్డ్ వైడ్ హయ్యెస్ట్ గ్రాస్, రికార్డ్ స్థాయి ఓవర్సీస్ కలెక్షన్స్ సాధ్యమవుతున్నాయి. ప్రభాస్ చుట్టూ ఉన్న పాజిటివ్ వైబ్స్ ప్రేక్షకుల్ని ఇంతలా ఆకర్షిస్తున్నాయని అనుకోవచ్చు. సలార్‌లో ప్రభాస్ హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసినప్పుడు ఆ కటౌట్‌కు కొన్ని కొన్ని నమ్మేయాలి డ్యూడ్ అనుకున్నారు ఆడియెన్స్. అదీ స్క్రీన్ ప్రెజెన్స్‌లో ప్రభాస్‌కున్న చరిష్మా. బాహుబలి నుంచి పాన్ ఇండియా జైత్రయాత్ర మొదలుపెట్టిన ప్రభాస్ ఆ తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు. వెయ్యికోట్ల రూపాయల గ్రాస్ రీజనల్ స్టార్స్‌కే కాదు, ఎంతోమంది బాలీవుడ్ స్టార్స్‌కు కూడా ఒక నెరవేరని కల, సాధ్యం కాని ఫీట్. కాని ప్రభాస్ అలవోకగా బాహుబలి 2, కల్కి 2898 ఎడి సినిమాలతో రెండుసార్లు థౌజండ్ క్రోర్‌గ్రాస్ మూవీస్ చేశాడు. బాహుబలి 2 డే1, 200 కోట్ల రూపాయలు వసూలు చేయటం ట్రేడ్ వర్గాలను అవాక్కయ్యేలా చేసింది. ఈ సినిమా కోసం ప్రభాస్ వెయ్యిరోజుల శ్రమ, కలెక్షన్స్ రూపంలో రిజల్ట్ ఇచ్చింది. కల్కి 2898ఎడి మూవీ 1100 కోట్ల రూపాయల గ్లోబల్ గ్రాస్ కలెక్షన్స్ చేయటం ప్రభాస్ రీసెంట్‌గా క్రియేట్ చేసిన ఒక సెన్సేషన్. ప్రభాస్ బిగ్ హీరోనే కాదు, బిగ్ టికెట్ హీరో అని ఈ బ్లాక్ బస్టర్స్ ప్రూవ్ చేస్తున్నాయి. ప్రభాస్ సినిమా అంటే ప్రొడ్యూసర్స్, ట్రేడ్ సెక్టార్‌లో ఒక గట్టి నమ్మకం ఏర్పడింది. ఆయన సినిమాల మీద ఎంతైనా ఖర్చు పెట్టొచ్చు, ఆపెట్టుబడికి ప్రభాస్ స్టార్‌డమ్, బాక్సాఫీస్ స్టామినానే పూచీ. అందుకే వందల కోట్ల రూపాయలతో బడ్జెట్‌తో ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు నిర్మిస్తున్నాయి. ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌసెస్. మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీనిర్మిస్తున్న ది రాజా సాబ్, ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టి సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమా, ప్రభాస్ చేస్తున్న హ్యూజ్ ప్రాజెక్ట్స్.

వీటిలో ది రాజా సాబ్ వచ్చే ఏడాది ఏప్రిల్ 10న థియేటర్స్‌లోకి రాబోతోంది. మిగతా మూవీస్ చిత్రీకరణలో వివిధదశల్లో ఉన్నాయి. ప్రభాస్ స్టార్‌గానే కాదు వ్యక్తిగానూ అంతే గొప్పవారు. తనను ఇంత పెద్దస్టార్‌ను చేసినఅభిమానులు, ప్రేక్షకులంటే ఆయనకు ఎంతో ప్రేమ. అందుకే సొసైటీలో ఏ విపత్తు జరిగినా ప్రభాస్ ముందుగా స్పందిస్తుంటారు. మిగతా స్టార్స్ కంటే రెట్టింపు డొనేట్ చేస్తుంటారు. ఈ ఏడాది కేరళలో వయనాడ్ విలయానికి విపత్తు సాయంగా తనవంతు రూ.2 కోట్లు ఇచ్చారు.

# 'మజాకా' క్రూషియల్ వైజాగ్ షెడ్యూల్ ప్రారంభం

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కు ధమాకా మేకర్ త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఈ మాస్ ఎక్స్‌ప్లోజివ్ ఎంటర్‌టైనర్ న్యూ షూటింగ్ షెడ్యూల్ వైజాగ్‌లో ప్రారంభమైంది. 20 రోజుల లెంగ్తీ షెడ్యూల్‌లో, సందీప్ కిషన్, ఇతర ముఖ్యమైన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నందున ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. సంక్రాంతి బుల్లోడు అవతార్‌లో సందీప్‌కిషన్‌ను ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. పర్ఫెక్ట్ సంక్రాంతి సినిమాగా ప్రామిస్ చేసింది. ఈ మూవీలో రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకుడు త్రినాథరావు నక్కినతో సక్సెస్‌ఫుల్ అసోసియేషన్‌ని కొనసాగిస్తూ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు రాశారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్న మార్క్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.






# 'బఘీర' చూసి ఆడియెన్స్ బ్లెస్ చేయాలి

ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బఘీరతో అలరించబోతున్నారు. విలేకరుల సమావేశంలో హీరో శ్రీమురళి సినిమా విశేషాలని పంచుకున్నారు.

**బఘీర ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?** ప్రశాంత్ నీల్ ఫస్ట్ స్టోరీ ఇచ్చారు. నన్ను ఈ స్టోరీ చేయమని చెప్పారు. ఆయన అంటే నాకు చాలా ఇష్టం.

**తెలుగు చాలా చక్కగా మాట్లాడుతున్నారు?** మా అత్తగారిది నెల్లూరు. ఇంట్లో వైఫ్, అత్తగారు తెలుగు మాట్లాడుతారు. అలా వచ్చింది.

**ఈ క్యారెక్టర్ కోసం మూడేళ్ల జిమ్ ట్రైనింగ్ తీసుకున్నారని విన్నాం?** అవునండి. క్యారెక్టర్ అలాంటిది. నేను నిజానికి ఫుడ్ లవర్‌ని. చికెన్, మటన్, రైస్ అన్ని ఇష్టంగా తింటాను.

**డైరెక్టర్ డాక్టర్ సూరి గురించి?** ప్రశాంత్ నీల్ స్టోరీ ఇచ్చారు. డైరెక్టర్ సూరి 100శాతం కథని అద్భుతంగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు.

**ప్రశాంత్ నీల్ సపోర్టు ఎలా ఉండేది?** నాకు ప్రశాంత్ నీల్ సపోర్టు ఎప్పుడు ఉంటుంది. టీంలో అందరం డిస్కస్ చేసుకునేవాళ్లు. ప్రశాంత్ నీల్‌కి గ్రేట్ విజన్ ఉంది.

**ఈ సినిమా షూటింగ్‌లో మీకు గాయాలు అయ్యాయని విన్నాం?** షూటింగ్‌లో అవి కామన్. నిజంగా ఈ సినిమా చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని.

**రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి?** ఫెంటాస్టిక్. నేను ప్రకాష్‌రాజుకి పెద్ద ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్‌పీరియన్స్. అయన్నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**మీ నుంచి తెలుగులో వస్తున్న మొదటి సినిమా ఇది, ఈ సినిమానే తీసుకురావడానికి కారణం?** ఇది మా ప్రొడక్షన్ కాల్. చాలా మంచి సినిమా చేశా. దేశమంతా చూడదగ్గ సినిమా ఇది.

**అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ గురించి?** అజనీష్ ది బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. ఆయన డిఫరెంట్ సినిమాలు చేస్తుంటారు. మిగతా సినిమాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో చాలా డిఫరెంట్ మ్యూజిక్ ఉంటుంది.

**ఉగ్రం2 అనౌన్స్ చేశారు కదా..అందులో మీ క్యారెక్టర్ గురించి?** అది నాకు తెలయదండి. మీరు ప్రశాంత్ నీల్‌ని అడగాలి. ఆయనతో వర్క్ చేయడానికి నేను ఎదురుచూస్తున్నాను.

**ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 20 యేళ్లు పూర్తయింది కదా..ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది?** ఫెంటాస్టిక్ జర్నీ. నా సినిమాలన్నీ ఇష్టపడి చేశాను. మిస్టేక్స్ నుంచి నేర్చుకున్నాను. ఇంకా బెట్టర్ మూవీస్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను.

**మల్టీ స్టారర్ సినిమాలు చేయడానికి ఆసక్తి చూపుతారా?** కథ బావుండి, కథలో నా క్యారెక్టర్ ఇంపార్టెన్స్ ఉంటే మల్టీ స్టారర్స్‌లో పార్ట్ అవడం నాకు ఇష్టమే.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?** త్వరలోనే చెబుతాను.

# డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ మూవీ 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ సురేష్‌కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్‌చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. 'పొట్టేల్ అక్టోబరు 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'పొట్టేల్' మీ దగ్గరికి ఎలా వచ్చింది? ఇందులో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** ఈ ప్రాజెక్ట్ గురించి మొదట నిర్మాత నిశాంక్ కాల్ చేసిన చెప్పారు. తర్వాత డైరెక్టర్ సాహిత్ కథ చెప్పారు. కథ చాలా బావుంది. అయితే ఇంతకు ముందు మదర్‌గా ఒక వెబ్ సిరీస్ చేశారు. మళ్లీ మదర్ అంటే సిమిలర్ అవుతుందేమో అనుకున్నాను. అయితే ఇందులో చదువు అనే పాయింట్ చాలా నచ్చింది. ఇంత మంచి కాన్సెప్ట్ కథలో ఎలా అయిన పార్ట్ కావాలని చేశాను. చేసిన తర్వాత తెలిసింది. ఆ సిరీస్‌లో చేసిన రోల్‌కి ఇందులో రోల్‌కి కంప్లీట్ డిఫరెన్స్ వుంది. ఎక్కడా పోలిక లేదు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**
-ఇందులో నా క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటుంది. ట్రైలర్‌లో ఎక్కువ రివిల్ చేయలేదు. సినిమాలో అందరూ సర్‌ప్రైజ్ అవుతారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు బుజ్జమ్మ. ఈసినిమా తర్వాత బుజ్జమ్మ అనన్య అని పిలుస్తారు. అంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ క్యారెక్టర్‌ని డైరక్టర్ చెప్పినట్లు చేశాను.

**ట్రైలర్ రిలీజ్ తర్వాత రియాక్షన్ ఏమిటి?**
- అన్ ఎక్స్పెక్టెడ్‌గా చాలా మంది ఫ్రెండ్స్ కాల్ చేసి ట్రైలర్ అదిరిపోయిందని చెప్పారు. వకీల్ సాబ్ మినహిస్తే ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో వన్‌ఆఫ్‌ది బెస్ట్ ట్రైలర్ అని చెప్పారు.

**'పొట్టేల్' టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?**
-పొట్టేల్ ఇంటిగ్రల్ పార్ట్ ఆఫ్ ది స్టోరీ. పొట్టేల్ లేకపోతే ఈ కథలేదు. పొట్టేల్ పరుగెత్తుతూ వెళ్తున్నప్పుడు కొండ అడ్డం వస్తే దాన్ని ఢీకొడుతుంది. కానీ ఆగతు. అది పొట్టేల్ నేచర్. ఈ సినిమాలో మా హీరో క్యారెక్టర్ కూడా అలాగే ఉంటుంది. ఏ ప్రాబ్లం వచ్చిన ముందుకు వెళ్లడమే కానీ వెనక్కు వచ్చే సమస్యేలేదు. అలా రెండు విధాలుగా ఈ సినిమా టైటిల్‌కి జస్టిఫికేషన్ వచ్చింది.

**యువతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
- యువ వెరీ టాలెంటెడ్. మేమిద్దరం ఇన్ఫోసిస్‌లో వర్క్ చేసేవాళ్లం. అక్కడ ఆయన షార్ట్ ఫిలిమ్స్ వచ్చేసేవాళ్లు. ఆయనతో ఎప్పుడూ నేరుగా మాట్లాడలేదు. కానీ ఆయన చేసిన షార్ట్ ఫిలిమ్స్. ఆ ఫ్యాషన్‌తో ఇన్స్పైర్ అయి ఇండస్ట్రీలోకి వచ్చాను. ఈ సినిమాలో చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేస్తున్నాను. పర్ఫార్మెన్స్ చాలా అద్భుతంగా చేశారు. ఆడియెన్స్‌కు తప్పకుండా నచ్చుతుంది.

**ఈ సినిమా మేజర్ హైలెట్స్ ఏమిటి?** ఈ సినిమాకి మెయిన్ హైలెట్. కమర్షియల్ ఎలిమెంట్స్‌ని, మేసేజ్‌ని, తెలంగాణ కల్చర్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసిన సినిమా ఇది. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ చాలానచ్చింది.యువ, పాప మధ్య వచ్చే సీన్స్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ వల్ల చాలా ఎమోషనల్‌గావుంటాయి. యాక్టర్స్ అందరి పెర్ఫామెన్స్‌లు అద్భుతంగా వుంటాయి.

**ఈ సినిమాలో లెర్నింగ్ ఎక్స్‌రియన్స్ ఏంటి?**
-కథ, క్యారెక్టర్, డైరెక్టర్ అప్రోజ్ అయ్యే విధానం బాగుంటే సినిమా చేయొచ్చు అనే ఫీలింగ్ ఉండేది.







# 'మట్కా' సలోని ఫస్ట్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమాలో ప్రతి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. సలోని క్యారెక్టర్‌ని పద్మగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. సలోని చీరకట్టులో హుందాగా కనిపించారు. సాడ్ నెస్, స్ట్రెంత్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసిన ఈ పోస్టర్ సినిమాలో ఆమె క్యారెక్టర్ డెప్త్ తెలియచేస్తోంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవిశంకర్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డివోపి: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్: కిలారి లక్ష్మి, పిఆర్‌వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



# 'లక్కీభాస్కర్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక



వైవిధ్యభరితమైన సినిమాలు, పాత్రలతో దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. దుల్కర్ సినిమాలను ఖచ్చితంగా థియేటర్లలో చూసి అనుభూతి చెందాలనే ప్రేక్షకుల నమ్మకాన్ని ఆయన పొందగలిగారు. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' వంటి ఘన విజయాలను సొంతంచేసుకున్న దుల్కర్, తన తదుపరి చిత్రం 'లక్కీభాస్కర్' కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి, ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'సాధారణ మనిషి యొక్క అసాధారణ ప్రయాణం'గా 'లక్కీభాస్కర్' చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. ఇక ఇప్పుడు చిత్ర బృందం, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'లక్కీ భాస్కర్' ట్రైలర్‌ను ఆవిష్కరించింది. హైదరాబాద్‌లోని ఏఎంబీ సినిమాస్‌లో ట్రైలర్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, '14 నెలల తర్వాత నా నుంచి వస్తున్న సినిమా 'లక్కీభాస్కర్'. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇది నాకు చాలా ప్రత్యేకమైన చిత్రం. హాస్యం ఉంటుంది, భావోద్వేగాలు ఉంటాయి, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలు ఉంటాయి. సంగీతం బావుంటుంది. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను' అన్నారు. కథానాయిక మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ఇప్పటి వరకు నేను చేసిన పాత్రల్లో సుమతి పాత్ర నాకు బాగా ఇష్టమైన పాత్ర. ఈ 'లక్కీ భాస్కర్' అనే మనసుకు దగ్గరైన చిత్రం ఈ సినిమాలో భాగం కావడం చాలా సంతోషంగా వుంది. నాకీ అవకాశమిచ్చిన వెంకీ, వంశీలకు ధన్యవాదాలు. అక్టోబరు 31న థియేటర్లలో కలుద్దామని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ, సినిమాలో ప్రతి సన్నివేశం కొత్తగా ఉంటుంది. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది' అన్నారు. 'లక్కీభాస్కర్' ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. డబ్బు కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే భాస్కర్ పాత్రలో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. అతను మంచివాడు చెడ్డవాడిగా ఉండాలనుకోవడం లేదు. తాను తలచుకుంటే ఏదైనా చేయగలిగే అంత ధనవంతుడు కావాలని అనుకుంటాడు. బాగా డబ్బు సంపాదిస్తే శ్వాస కూడా గౌరవించబడుతుంది అనేది అతని సిద్ధాంతం. భాస్కర్ పాత్రలో దుల్కర్ సల్మాన్ అద్భుతంగా ఒదిగి పోయారు. సుమతి పాత్రలో మీనాక్షి తనదైన ముద్రవేశారు. దుల్కర్ సల్మాన్‌తో ఆమె సన్నివేశాలు కట్టిపడేశాయి. భారతీయ సినిమాకి అద్భుతమైన ప్రదర్శనలతో కూడిన వైవిధ్యభరితమైన డ్రామాని అందిస్తున్నట్లు ట్రైలర్‌తో స్పష్టమవుతోంది. ప్రముఖ ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి తన అద్భుతమైన కెమెరా పనితనంతో 80-90ల బొంబాయి నగరంలోకి మనల్ని తీసుకెళ్లారు. బొంబాయిని పునర్నించే విస్తృతమైన సెట్‌లను రూపొందించడంలో అప్పటి వాతావరణాన్ని సహజంగా కనుల ముందు నిలిచేలా చేయడంలో కళా దర్శకుడు బంగ్లాన్ ప్రతిభ అడుగడుగునా కనిపిస్తోంది. ప్రముఖ స్వరకర్త జి.వి. ప్రకాష్‌కుమార్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు అదనపు బలంగా నిలిచింది. ఇప్పటికే పాటలతో విశేషంగా ఆకట్టుకుంటున్న ఆయన నేపథ్యం సంగీతంతో అద్భుతాలు సృష్టించబోతున్నారని ట్రైలర్‌తో చెప్పేశారు. జాతీయ అవార్డు గ్రహీత నూలి కూర్పు ఈ చిత్రాన్ని మరింత అందంగా మలచనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న 'లక్కీభాస్కర్' చిత్రం తెలుగు, మలయాళం,తమిళం, హిందీ, కన్నడ భాషల్లో అక్టోబరు 31న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# 'ధూం ధాం' సినిమా టీజర్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'.సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. నవంబర్ 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతుంది. ఈ నేపథ్యంలో స్టార్ డైరెక్టర్ మారుతి 'ధూం ధాం' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ చాలా బాగుందని చెప్పిన మారుతి, మూవీ టీమ్‌కు తన బెస్ట్ విషెస్ అందించారు. హీరోహీరోయిన్లు చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ లవ్ స్టోరీతో 'ధూం ధాం' సినిమా టీజర్ ప్రారంభమైంది. ఈ లవ్ స్టోరీతో పాటు తండ్రీకొడుకుల మధ్య ఎమోషనల్ బాండింగ్ ఈ సినిమాలో చూపించబోతున్నట్లు టీజర్‌తో తెలుస్తోంది. చేతన్ కృష్ణ చేసిన విలేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటోంది. వెన్నెల కిషోర్ పెళ్లి సందడిలో డిజైన్ చేసిన కామెడీట్రాక్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది. లవ్, ఫ్యామిలీ, ఎమోషన్, యాక్షన్, కామెడీ.. ఇలా థియేటర్‌లో ప్రేక్షకుడు చూసి ఎంజాయ్ చేసే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో "ధూం ధాం" టీజర్ ఇంప్రెస్ చేస్తోంది.నటీనటులు- చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్, సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు. టెక్నికల్ టీమ్- డైలాగ్స్: ప్రవీణ్ వర్మ, కొరియోగ్రఫీ: విజయ్ బిన్ని, భాను, లిరిక్స్: సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి, ఫైట్స్: రియల్ సతీష్, పబ్లిసిటీ డిజైనర్స్: అనిల్, భాను, ఆర్ట్ డైరెక్టర్: రఘు కులకర్ణి, ఎడిటింగ్: అమర్ రెడ్డి కుడుముల, సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ్ రామస్వామి, మ్యూజిక్: గోపి సుందర్, స్టోరీ స్క్రీన్‌ప్లే: గోపీ మోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శివ కుమార్, పిఆర్‌ఓ: జిఎస్‌కె మీడియా, ప్రొడ్యూసర్: ఎంఎస్ రామ్ కుమార్.



# అదృష్టం అంటే ఈమెదే !



అది 1915 ఏప్రిల్ 14. అట్లాంటిక్ మహా సముద్రంలో టైటానిక్ ఓడ ప్రయాణి స్తోంది. రాత్రి 11.40గం. విధులు నిర్వహిస్తోన్న నర్సు 'వయొలెట్ జెసాప్'తో సహా అందరూ నిద్రలోకి జారుకుంటున్నారు. అంతలో ఆమెకో పెద్ద అరుపు వినిపించింది. వచ్చి చూస్తే.. ఓడ భారీ మంచుకొండను ఢీకొట్టిందని తెలుసుకుంది. ఈలోపే అధికారులు ఆమెకు మహిళలనీ, పిల్లలనీ లైఫ్బోట్స్‌లోకి ఎక్కించే బాధ్యత అప్పగించారు. కానీ, అందులోకి ఎక్కడానికి వాళ్లంతా భయపడుతుంటే. ధైర్యం నింపడానికి వయొలెట్‌ను మొదట బోట్‌లోకి ఎక్కమన్నారు అధికారులు. పడవలో కూర్చొన్న ఆమె ఒళ్లో ఓ శిశువును ఉంచి రక్షించమన్నారు. ఆ రాత్రి 1500 మంది చనిపోగా బతికిన 705 మందిలో తను కూడ ఒకరు. ఆ తరవాత. మొదటి ప్రపంచయుద్ధ సమయంలో 'బ్రిటిష్ రెడ్‌క్రాస్'లో చేరారు. గాయాలైన సైనికులను 'బ్రిటానిక్ ఓడలో బ్రిటన్‌కు తీసుకెళ్తున్నారు. దురదృష్టవశాత్తు ఓ భారీ బండరాయికి ఢీకొని ఆ ఓడ మునిగిపోతోంది. ఈ సమయంలో లైఫ్‌బోట్లకు ఓడ అడుగు భాగంలోని బ్లేడ్లు తగిలి ముక్కలు ముక్కలుగా అయిపోతున్నాయట. అది గమనించిన వయొలెట్ తన పడవలోంచి నీటిలోకి దూకేసింది. అప్పుడు ఓ బ్లేడు తగిలి తన తలకు తీవ్రగాయమైంది. అదృష్టవశాత్తూ కెప్టెన్ ఇంజిన్‌ను ఆపేయమని చెప్పడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. నిజానికి వయొలెట్ టైటానిక్ కంటే ముందు 'ఒలింపిక్' ఓడలో నర్సుగా పనిచేసింది. 1911లో ఈ ఓడ అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు హెచ్ఎమ్ఎస్ హాక్ అనే మరో ఓడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు ఓడలూ బాగా దెబ్బతిన్నాయి. ఆ సమయంలో వయొలెట్‌ను రక్షించారట అక్కడి అధికారులు. అలా మొదటిసారి ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్న వయొలెట్‌కు టైటానిక్ అద్భుత అవకాశమనీ. అందులో ఉద్యోగం కోసం ప్రయత్నించమనీ స్నేహితులు చెప్పారట. అలా టైటానిక్‌లోకి వచ్చిందీమె. ఇలా ఒలింపిక్, టైటానిక్, బ్రిటానిక్.. మూడు అతిపెద్ద ఓడ ప్రమాదాల నుంచీ బయటపడి మిస్ అనసింకబుల్ అయ్యారీమె. ఆ తరవాతా 42 ఏళ్లపాటు ఈ వృత్తిలోనే కొనసాగారు. రిటైర్ అయ్యాక 1950లో ఓ రోజు రాత్రి వయొలెట్‌కి ఫోన్‌కాల్ వచ్చింది మీరు టైటానిక్ మునిగిపోయినప్పుడు ఓ బిడ్డను కాపాడారట నిజమేనా? అన్నది అవతలి వ్యక్తి ప్రశ్న. దానికి వయొలెట్ 'అవును' అని సమాధానమిచ్చింది అప్పుడా వ్యక్తి నవ్వి 'ఆ బిడ్డను నేనే' అన్నారట. □

# యువతకీ, మహిళలకీ ఉపాధి కల్పిస్తూ..




సమాజానికి కొంతైనా తిరిగిచ్చేయాలి.. ఇదేదో సినిమా డైలాగ్ కాదు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్సార్) మనదేశంలోకి రాకముందే.. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే దీన్ని తమ స్లోగన్‌గా చేసుకుంది నాట్కో ఫార్మా. అందుకోసం ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ని తన బిడ్డగా భావించారు. ఆ ఇంటి కోడలు స్వాతి నన్నపనేని. ట్రస్ట్ హెడ్‌గా ఆహారం, ఆరోగ్యం, విద్య, జీవన నైపుణ్యాలు, ఉపాధి కల్పన.. వంటివాటి ద్వారా పేదలకు శక్తినీ ఆత్మవిశ్వాసాన్నీ ధైర్యాన్నీ కలిగిస్తూ దుర్గమ్మలా రక్షణనిస్తున్నారు. ఆమె గూర్చి తెలుసుకుందాం..

చిన్నప్పటినుంచీ 'నేనేంటీ.. ఏం చేయాలీ.. అన్న ప్రశ్న నన్ను వేధించేది. అందుకు నేను చదివిన రిషీవ్యాలీ స్కూల్, నీకంటూ ఓ వ్యక్తిత్వం ఉండాలనే నాన్న మాటలూ కారణం కావచ్చు. మాది వైజాగ్, నాన్న కంఠమణి రత్నకుమార్ న్యాయవాది. అమ్మ రమాదేవి. మా ఇంట్లో వేడుకలేవైనా ఆర్భాటాలు ఉండవు. ఆ రోజుల్లో వృద్ధాశ్రమాలకు తీసుకెళ్లేవారు. నాన్న కూడా రిషీవ్యాలీ విద్యార్థి ప్రపంచం పట్ల అవగాహన వస్తుందని చిన్నప్పుడే నన్నూ, అక్కనీ అక్కడ చేర్పించారు. పచ్చని పదును పెట్టేవి. ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ, పిజి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఫిల్ చేశా. అందులో నా రిసెర్చ్ టాపిక్.. ఆఫ్రికన్ అమెరికన్ విమెన్ ఇన్ లిటరేచర్ ఒకప్పుడూ ఆఫ్రికా తప్ప ఏ దేశంలోనైనా సాహిత్యంలో పురుషులదే హవా. కానీ అమెరికాకి బానిసలుగా వచ్చి పల్లెపదాలు పాడుతూ పనులు చేస్తూ ఆఫ్రికా మహిళలు ఎదిగిన తీరు, ఆత్మవిశ్వాసానికి ఆశ్చర్యపోయా. అన్నీ ఉన్నా మనకు లేని ఆ ధైర్యం వాళ్లకెలా వచ్చింది అనిపించేది.

**ఆడపిల్లల సంఖ్య పెరిగింది...** పెళ్లయ్యాక ఓరియెంట్ లాంగ్‌మన్ పబ్లిషింగ్ హౌస్‌లో పిల్లల సాహిత్యం, సోషల్ సైన్సెస్ పుస్తకాల విభాగానికి ఎడిటర్‌గా చేరా. మా సిఒఓ నందిని ప్రోత్సాహంతోనే ఆక్స్‌ఫర్డ్‌కి వెళ్లా. అక్కడి చదువు నాలో కష్టపడే తత్వాన్ని పెంచింది. తిరిగొచ్చాక ఓరియెంట్ లాంగ్‌మన్‌లోనే చేరా. ఓసారి మామయ్య వెంకయ్య చౌదరి నన్నపనేని మన దగ్గరే చేయొచ్చు కదా అనడంతో అవగాహన పెంచుకోవడానికి తండాలూ నక్సల్ ప్రభావిత ఊళ్లకెళ్లా. వాళ్ల కష్టాలు చూశాక.. వాళ్లేం పాపం చేశారు అనిపించేది. కుటుంబం బాగుండాలంటే తల్లి బాగుండాలని గర్భిణులకి పోషకాహారం అందివ్వడం మొదలుపెట్టా. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా అంగన్‌వాడిలనూ తీర్చిదిద్దుతున్నా. స్కూళ్లకి సౌకర్యాలు కల్పించడం, పునర్నిర్మాణమూ చేస్తున్నాం. ఈమధ్య కొత్తూరులో ఆధునిక సౌకర్యాలతో స్కూలు కట్టిచ్చాం. అక్కడికొచ్చిన టీచర్లు ఇత చక్కని ప్రభుత్వ పాఠశాలను ఎక్కడా చూడలేదు అన్నారు. ప్రకృతిలోనూ పాఠాలు చెప్పే ఏర్పాట్లూ ఉన్నాయక్కడ. పరిశుభ్రమైన టాయ్‌లెట్లతో ఆడపిల్లల సంఖ్య పెరిగింది. ఇలా ఎన్నో స్కూళ్లను పునరుద్ధరించాం. స్పోర్ట్స్ ప్రాజెక్టులు, కెరియర్ కౌన్సెలింగ్‌తోపాటు గురుకుల ప్రవేశపరీక్షలూ రాయిస్తున్నాం. యువతకీ మహిళలకీ ఉపాధి కల్పించాం.

**లక్షలమందికి సేవలు....** ఓసారి నీలోఫర్ ఆసుపత్రిలో ఇద్దరు మృతశిశువులను చేతిలో పెట్టుకుని ఏడుస్తున్న తల్లిని చూశా. కనీసం కూర్చోవడానికి స్థలం లేదామెకు. అది చూసి తట్టుకోలేకపోయా. అక్కడో అవుట్ పేషెంట్ వార్డుని కట్టిచ్చా. గ్రామీణుల కోసం మొబైల్ క్లినిక్‌లు, ఎంఎన్‌జెలో పీడియాట్రిక్ పేలయాటివ్ కేర్, గుంటూరులోని జీజీహెచ్‌లో రూ.45కోట్లతో క్యాన్సర్ సెంటర్ వంటివీ ఏర్పాటు చేశాం. నిజానికి ప్రభుత్వాసుపత్రుల్లో మంచి వైద్యులున్నా రద్దీ కారణంగా ఓపిగ్గా చెప్పే తీరుఇక ఉండటం లేదు. అందుకే గాంధీ ఉస్మానియా, నీలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్, సరోజినీదేవి..వంటివాటిల్లో రోగుల్నీ గైడ్ చేసేందుకే కౌన్సెలర్లను పెట్టాం. ప్రభుత్వ సంస్థలతో కలిసే మేం సేవల్ని అందిస్తున్నాం. తెలుగురాష్ట్రాల్లో 50కి పైగా ఊళ్లల్లో లక్షలమందికి మా సేవలు అందించాం.

నిజానికి ప్రభుత్వమే పెద్ద ఎన్జీవో. ప్రభుత్వ స్కూళ్లా ఆసుపత్రుల్లో చదువు బాగుండదనీ సౌకర్యాల్లేవన్న కారణంతో జనం వాటికి దూరమవకూడదు. ప్రభుత్వానికీ అన్నీ చేయడం కుదరకపోవచ్చు. అందుకే ఆ ఖాళీని మేం భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ట్రస్ట్ సేవలు మొదట్లో సంతృప్తికోసం చేశా. ఇప్పుడు సమాజం పట్ల బాధ్యతగా భావిస్తున్నా. ఈ క్రమంలో ఎన్నో పురస్కారాలు అందుకున్నా.. ఈ రెండు దశాబ్దాల ప్రయాణం.. నన్ను నాకు పరిచయం చేసింది. ఏ డిగ్రీల్లోనూ దొరకని జ్ఞానాన్ని పొందా. దైవత్వాన్ని మించిన భావన అది. అందుకే సిఎస్ఆర్ అన్న పరిమితి పెట్టుకోలేదు. మాకిద్దరు పిల్లలు. వాళ్లతోపాటే ట్రస్ట్ కూడా నాకు బిడ్డే. సేవలకు సంబంధించి మామయ్య మావారు రాజీవ్ చాలా ప్రోత్సమిస్తారు. నేను ట్రస్ట్ పనుల్లో బిజీగా ఉంటే పిల్లల బాధ్యత రాజీవ్ తీసుకుంటారు. మా సిబ్బంది, వాలంటీర్లు.. గ్రామాల్లోనే ఉండి బాధ్యతగా విధుల్ని నిర్వర్తిస్తారు. సేవ అంటే.. ఇవ్వడం, తీసుకోవడం కాదు ఎవరి మనోభావాలూ దెబ్బతినకుండా గౌరవం తగ్గకుండా చూసుకోవడం కూడా. ఆ దిశగానే శక్తిమేరకు పనిచేస్తున్నా. □

# పొగడ్తకూ ఓ లెక్క ఉంది !

**'ఫస్ట్‌ర్యాంకుకు రెండు మార్కులు తగ్గితే కోప్పడతావు. ఇన్ని మార్కులు తెచ్చుకున్నానని ప్రశంసించవు ప్రతి సారీ వంద శాతం వస్తేనే.. అంటారు కొంత మంది తల్లులు.** పిల్లలను పొగిడితే చెప్పినమాట వినరు అనుకోకుండా సందర్భంబట్టి కాస్తంత పొగిడి



చూడండి అంటున్నారు నిపుణులు. అది వారికి ప్రోత్సహించి లక్ష్యసాధనవైపు నడిపించేలా ఉండాలట. అలాగే పొగడ్లకూ ఒక లెక్క ఉందట.

పిల్లలు సంతోషిస్తారని లేదా పొగడ్త ఇవ్వకపోతే బాధపడతారని కాకుండా నిజాయితీగా ప్రశంసించాలి. అది కూడా నిర్దష్టంగా ఉండాలి. తను చేసిన పని వల్ల లేదా చదువులో ముందుండటంతో కలిగే ప్రయోజనాలను వివరించి పొగడాలి. భవిష్యత్తులో ఈ మార్గాన్నే అనుసరించాలనే సూచన పిల్లల మెదడుకు చేరాలి.

- ఇతరులపై తను చూపించే ప్రేమ, పక్కవారికి సాయం చేసే గుణం వంటివి ప్రదర్శించినప్పుడు మీ పొగత్తన తప్పనిసరి. మున్ముందు కూడా ఆ తత్వాన్ని అలవరుచుకోవడం ఎంత మంచి విషయమో చెప్పి మరీ ప్రశంసించాలి.
- పిల్లలు కష్టపడి ప్రయత్నిస్తున్నప్పుడు ప్రశంస ప్రోత్సాహపూర్వకమైనదిగా ఉండాలి. ప్రశంసాపూర్వకమైన చిన్న సంజ్ఞ కూడా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.
- మంచి పని చేసినప్పుడే కాదు. వాళ్లల్లో ప్రతికూలమైన ప్రవర్తన కనిపించినప్పుడు కూడా సానుకూల శ్రద్ధ కనబరుస్తూ ప్రశంసలు కలపాలి. ఎలాగంటే, గతంలో నువ్వెంతో మంచిగా ఉన్నావు.ఇప్పుడెందుకిలా ప్రవర్తిస్తున్నావు అని విమర్శనాత్మకంగా లేదా గట్టిగా అరవకుండా, అదే పదాలను మృదువుగా చెప్పాలి. పిల్లలు ప్రతికూల అభిప్రాయాలకంటే, అందులోని ప్రశంసకే స్పందిస్తారు.
- అతిగా ప్రశంసించడం నివారించుకోవాలి. అతిశయోక్తి చేయకూడదు. ఎందుకంటే ఇది నిజమైన పొగడ్త ప్రాముఖ్యతను తగ్గస్తుంది.
- మనకు నచ్చింది చేశారని కాకుండా, పిల్లల తీసుకునే చిన్న చిన్న నిర్ణయాలు వారి లోఆ్యన్ని సాధించగలరనే నమ్మకం కలిగినప్పుడు ప్రశంసించాలి. అది వాళ్లలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలిగే నైపుణ్యాలను పెంచుతుంది. □


# ప్రసవానంతరం ఫిట్‌గా ..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను సొంతం చేసుకోవచ్చు. అయితే..ప్రసవానంతరం కూడా ఈ ఎక్సర్‌సైజ్ రొటీన్‌నుకొనసాగిస్తే శారీరకంగా, మానసికంగా మేలు కలుగుతుందంటున్నారు నిపుణులు.ప్రసవానంతర ఒత్తిడి నుంచీ బయటపడచ్చుంటున్నారు. ఈ క్రమంలో బిడ్డ పుట్టిన తర్వాత వ్యాయామాలు చేయడం వల్ల కలిగేప్రయోజనాలేంటో తెలుసుకుందాం ...



**వైద్యుల సలహా తప్పనిసరి......**


బిడ్డ జన్మనిచ్చిన తర్వాత కొందరు మహిళలు స్వయంగా తిరిగి తమ వ్యాయామం రొటీన్‌ని మొదలుపెడుతుంటారు. పొట్ట త్వరగా తగ్గించుకోవడానికి కాస్త కఠినమైన వ్యాయామాలు చేసే వారూ లేకపో లేదు. అయితే దీనివల్ల సత్ఫలితాల కంటే దుష్ప్రభావాలే ఎక్కువంటు న్నారు నిపుణు లు. అందుకే ప్రసవానం తరం వ్యాయామాలు మొదలు పెట్టాలనుకుంటే మాత్రం. ఎప్పుడు మొదలుపెట్టాలి? ఏయే వ్యాయామాలు చేయాలి? ఎంతసేపు చేయాలి? తదితర విషయాల్లో డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి అని చెబుతున్నారు. ప్రయోజనాలెన్నో..



- ◆ ప్రెగెన్సీ సమయంలో చాలామంది మహిళలు బరువు పెరగడం సహజం. కాబట్టి వ్యాయామం వల్ల శరీరంలోని క్యాలరీలు తగ్గి తద్వారా బరువు తగ్గే అవకాశం ఉంటుంది.
- ◆ ప్రసవానంతరం శరీరంలోని అవయవాలు కాస్త బలహీనంగా, సున్నితంగా తయారవుతాయి. కాబట్టి బరువులెత్తడం, వేగంగా చేసే పనులు.. మొదలైనవి చేయకపోవడం మంచిది. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఫిట్‌గా తయారవడానికి వాకింగ్ చేయడం ముఖ్యం. ఈ క్రమంలో వంగినట్లుగా కాకుండా నిటారుగా నడవాలి.
- ◆ ప్రసవానం తరం చాలామంది మహిళల్లో శక్తిస్థాయిలు క్షీణిస్తాయి. ఫలితంగా నీరసపడిపోతారు. మళ్లీ వారి శరీరానికి శక్తి అందాలంటే వ్యాయామం మంచి సాధనం.
- ◆ తల్లైన తర్వాత చాలామంది అధిక బరువు, పొట్ట, నిద్రలేమి.. వంటి సమస్యల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు సాధన చేయడం మంచిది.
- ◆ వ్యాయామం వల్ల రాత్రుళ్ల నిద్ర బాగా పడుతుంది.ఇది మానసిక ప్రశాంతతను అందిస్తుంది.
- ◆ ప్రసవానంతరం కొంతమంది మహిళల్లో నడుంనొప్పి, కాళ్ల నొప్పులు, వంటి సమస్య లొస్తాయి. వీటికీ వ్యాయామం చక్కటి పరిష్కారం అంటున్నారు నిపుణులు. □

# అందుకే 'గుడ్డు' కావాలట..!

ఇతర అల్పాహారాల్లో లభించని పోషకాలు కోడి గుడ్డులో ఉంటాయి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు,కార్బొహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు..ఇవన్నీ ఇందులో పుష్కలంగా లభిస్తాయి. దీనివల్ల గలిగే ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..



- పిల్లలకు అందించే ఆహారంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఉండే విటమిన్ ఎ, ల్యూటిన్, జియాకానసంథిన్.. లాంటి యాంటీఆక్సిడెంట్లు కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడడంతో పాటు రేచీకటి నుంచి విముక్తి కలిగిస్తాయి.
- జీవక్రియలు, సక్రమంగా సాగడంతోపాటు ఆరోగ్యంగా ఉండడానికి కోడిగుడ్డులోని ప్రొటీన్లు తోడ్పడతాయి.
- . తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్లు, ఖనిజాలు ఉండేకోడిగుడ్డు.. ఎముకలు, కండరాలు.. దృఢంగా తయారు కావడానికి తోడ్పడుతుంది.ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.
- . శరీరం, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుడ్డులో అధిక మొత్తంలో ఉంటాయి.
- ఉదయం పూట ఇతర అల్పాహారానికి బదులు గుడ్డు తీసుకునే వారు బరువు తగ్గుతారని ఓ అధ్యయనంలో వెల్లడైంది.
- . శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోకపోవటం వల్ల ప్రస్తుతం చాలామంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. దీంతో అనేక సమస్యలు పొంచి ఉంటున్నాయి. అందువల్ల విటమిన్ డి ఎక్కువగా ఉండే గుడ్డును ఆహారంలో చేర్చుకోవటం మంచిది
- . ప్రొటీన్లతో నిండిన గుడ్డులో మనకు అవసరమైన అన్నిరకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా చేసినప్పుడు తిరిగి శక్తిని పుంజుకోవటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. □

# అరవైల్లోనూ అందంగా ..

చాలా మందికి 30 దాటగానే చర్మం ముడతలు పడడం, గీతలు ఏర్పడడం.. వంటి వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ఇక వీటిని కవర్ చేసుకోవడనికి మేకప్‌ను ఆశ్రయించే వారే ఎక్కువ. ఫలితంగా సహజ సౌందర్యం దెబ్బతింటుంది. కానీ తైవాన్ మహిళలకు వయసును దాచుకునే పనే లేదు. మేకప్ అవసరం అంతకన్నా లేదు. ఎందుకంటే అక్కడ అరవై ఏళ్ల అమ్మమ్మలు కూడా అందమైన అమ్మాయిల్లా కనిపిస్తుంటారు. ఈవయసు లోనూ వారి చర్మం అంత కోమలంగా, ప్రకాశవంతంగా ఉంటుంది మరి! ఇంతకీ, వయసు పెరుగుతున్నా వన్నె తరగని అందంతో ప్రపంచాన్ని ఆకట్టుకుంటోన్న ఈ ముద్దుగుమ్మల సౌందర్య రహస్యాలేంటో తెలుసుకుందాం ..



**సహజసిద్ధమైన పదార్థాలతో...** అత్యవసర నూనెలు, షియా, బటర్, వెదురు, హెర్బల్ టీలు.. వంటి పూర్తిగా సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన సౌందర్య ఉత్పత్తుల్ని వాడడం. ఇంట్లో దొరకే పదార్థాలతోనే తమ అందాన్ని సంరక్షించుకోవడం.. ఈ చిట్కాలే తైవాన్ మహిళల్ని నవయవ్వనంగా ఉంచుతున్నాయట.

**గువా షాతో.. ఇన్‌స్టంట్ అందం....** గువా షా.. క్వార్ట్జ్ లేదా జేడ్ రాయితో తయారుచేసిన ఈ సహజసిద్ధమైన సాధనాన్ని ప్రస్తుతం ప్రపంచమంతా వినియోగిస్తోంది. అయితే నిజానికి ఇది పుట్టింది చైనాలోనే. ప్రాచీన కాలం నుంచే అక్కడ మహిళలు దీన్ని ఉపయోగిస్తున్నారు. తైవాన్ మహిళల సౌందర్య రహస్యమూ ఇదే! కోమలంగా, సున్నితంగా ఉండే ఈ రాయితో ముఖం, మెడపై మర్దన చేసుకోవడం వల్ల.. ఆయా భాగాల్లో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే గువా షాతో మర్దన చేసుకోవడం వల్ల మనం ఉపయోగించే సౌందర్య ఉత్పత్తుల్ని చర్మం సులభంగా గ్రహించగలుగుతుందట! తద్వారా ఇన్‌స్టంట్ అందాన్ని సొంతం చేసుకోవచ్చంటున్నారు తైవాన్ ముద్దుగుమ్మలు.




**ఆహారం, వ్యాయామం!** ప్రొటీన్‌లో ఉండే అమైనో ఆమ్లాలు చర్మంలో కొలాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. తద్వారా చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ ప్రయోజనాల్ని పొందడానికే తైవాన్ మహిళలు ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్ని తమ మెనూలో చేర్చుకుంటారు. ముఖ్యంగా పుట్టగొడుగులు, బ్లాక్‌రైస్, సముద్రపు నాచు, నల్ల నువ్వులు, మచా టీ, గోజీ బెర్రీస్, ఎరుపు రంగు డేట్స్. వంటివి వారి రోజువారీ ఆహారంలో తప్పకుండా ఉంటాయట! అంతే కాదు, నరకమం తప్పకుండా వ్యాయామాలు చేయడం కూడా తమ సౌందర్య రహస్యంలో భాగమే అంటున్నారు తైవాన్ భామలు.

**జుట్టుకు పోషణ :** వివిధ రకాల జుట్టు సమస్యల్ని తగ్గించుకోవడానికి హెయిర్ స్ప్రేలు, షాంపూలు వాడడం మనలో చాలామందికి అలవాటు! కానీ ఎలాంటి జుట్టు సమస్యనైనా సహజసిద్ధమైన పదార్థాలతోనే తగ్గించుకుంటామంటున్నారు తైవాన్ మహిళలు. అల్లంతో ప్రత్యేక పద్ధతుల్లో తయారుచేసిన షాంపూ, పెర్ల్ పౌడర్-రోజ్ వాటర్ కలిపి తయారుచేసిన హెయిర్ మాస్క్. □

# అతి సర్వత్రా వర్జయేత్

**ఆధ్యాత్మికం**



**ఈ సృష్టిలో ఆశలు, కోరికలు** ఉన్నది కేవలం మానవులకే ఇలాంటి ఆశలు, కోరికలు ఇంకే రకముయిన పశు, పక్షాదులకు, జంతుజాలానికి ఉండవు. అవి కేవలం అవి తినే ఆహారం కోసం తిరగడం, కౄరజంతువులయితే వాటికంటే చిన్నవాటిని వేటాడి తింటాయి. అంతేకానీ తరువాతి రోజు కోసం ఏదీ దాచిపెట్టుకోదు. కానీ మనిషి మాత్రం తినేఆహారం బాగా యిష్టమయినదయితే కడుపులో యిమిడే పరిస్థితి లేకున్నా, అజీర్తి అయ్యేవిధంగా ఉన్నా కూడా జివ్వా రుచికోసం ఒక ముద్ద ఎక్కువే తినే ప్రయత్నం చేస్తాడు.ఇంకా కొన్నిసార్లున ఇంకొక పూటకోసం, రేపటి కోసం కూడా దాచిపెట్టుకుని తత్వం మనిషిది. ఒకప్పుడు ఏ పూటకు ఆ పూట తిండి దొరికితే చాలు అనే స్థితినుండి తినే తిండి పాడయినామంచిదే పారేద్దాం అనేఆలోచనాలు చేసే స్థాయికి మనిషి దిగజారిపోయాడు. మనం తినే ఆహారం మనకి సరిపోయినంతమేరకే తిన్నట్లయితే మిగిలిన ఆహారం ఇంకొకరి కడుపు నింపుతుంది. ఆ విషయం ఆలోచించకుండా కేవలం మన స్వార్థానికే ఆలోచిస్తున్నాము. ఎంతసేపు మనిషి మన అనగా తన, తన కుటుంబం, పిల్లలు, వారసులు ఇలాంటి ఆలోచనలతో అవినీతిగా సంపాదించడం, కూడబట్టడం చేస్తున్నాడు తప్ప సంఘం గురించి గానీ, వ్యవస్థ గురించిగానీ ఆలోచించే పరిస్థితిలో లేడు. ఇక కోరికలయితే హద్దేలేదు. ఉండటానికి ఒక్క ఇల్లు లేని వారు ఎంతోమంది ఉన్నారు. అక్రమంగా సంపాదించి ఇండ్ల మీద యింట్లు కట్టుకున్నవారు కూడా ఉన్నారు. అయితే ఇక్కడ ఎవరి సంపాదన, వారి కర్మఫలంవారిదే. కానీ కాస్తయినా ఎదుటివారిగురించి ఒక్క క్షణం కూడా ఆలోచించరు. కేవలం ఆస్తులు కూడబెట్టడం, ఆహారం దాచిపెట్టుకోవడం మాత్రమే యితర అన్ని విషయాల్లో కూడా మనిషి ఇలాగే జీవిస్తున్నాడు. అయినా ఆశలు, కోరికలు అనేవి గొప్ప గొప్ప ఋషుల్ని, మునుల్ని, చక్రవర్తుల్ని, దేవాధిదేవతలనే పాతాళానికి తొక్కేశారు. మానవత్రులం అందులో కలివేలంలో ఇలాంటి దుశ్చర్యలు అతిసాధారణంగా చెప్పుకోవచ్చు. ఎవరు ఎంత ధనవంతులయినా, ఆరోగ్యరీత్యా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఎంతటి విద్యావంతులు, మేధావులయినా కర్మ ఏండేరోజు వచ్చిందంటే క్షణాల్లో నాశనమయిపోతారు. ఏది అతిగా చేయకూడదు. అందుకనే పెద్దలు ఎనాడో 'అతి సర్వత్రా వర్జయేత్' అన్నారు. అతిగా చేయడం, ఆలోచించడం అన్ని అనర్థాలకు మూలమేనని చెప్పడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు. బలిచక్రవర్తి అంతటి గొప్ప దానగుణం కలిగిన వాడు ఇంకొకడు లేడు. దానం వలననే బలైనవాడు బలిచక్రవర్తి అంతటి గొప్పదాన గుణం కలిగిన వాడు ఇంకొకడు లేడు. దానం వలననే బలైనవాడు బలిచక్రవర్తి. అదే విధంగా అతి పిసినారి తనం వలన పాడయినవాడు దుర్యోధనుడు. క్షణికావేశం, అతి కోపం వలన పాడయిన వాడు విశ్వామిత్రుడు. రావణాసురుడు ఎంతటి గొప్ప విద్యావంతుడు. మోహపుబుద్ధి ఆయన్ను అధఃపాతాళానికి తొక్కేసింది. ఇలాంటి ఆశలు కోరకలు మనిషి తన ఆధీనంలో ఉంచుకోలేకపోతున్నాడు. కాబట్టే కోరికలు గుఱ్ఱాలవుతాయి.

- పర్వతాల శ్రీనివాస్

# కారం బిస్కెట్లు



కావలసినవి : బియ్యప్పిండి: కప్పు, మైదాపిండి: పావు కప్పు, ఉప్పు: కొద్దిగా, అల్లంతురుము: చెంచా, కరివేపాకు రెబ్బలు : రెండు: కొత్తిమీర తరుగు: రెండు పెద్ద చెంచాలు, పిచ్చిమర్చి: రెండు, పెరుగు: రెండు పెద్ద చెంచాలు , నూనె: వేయించేందుకు సరిపడా.

**తయారు చేసే విధానం :** బియ్య ప్పిండి, మైదాపిండి, ఉప్పు, ఉల్లం తురుము, పచ్చిమర్చి తరుగు, కొత్తిమీరు, కరివేపాకు ఓ గిన్నెలోకి తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. ఇందులో పెరుగూ కలిపాక నీళ్లు పోస్తూ పూరీపిండిలా చేసుకోవాలి. స్టైమీద బాణలి పెట్టి, వేయించేందుకు సరిపడా నూనె వేయాలి. బియ్యప్పిండిని చిన్నచిన్న చపాతీల్లో వత్తి బిస్కెట్లలా కోసుకుని కాగుతోన్న నూనెలో వేసి ఎర్రగా వేయించి తీసుకోవాలి. ఇవి రెండుమూడు రోజుల వరకూ నిల్వ ఉంటాయి. □

# వరుస ఓటములు

## రంజీ ట్రోఫీలో ఆంధ్రపై గుజరాత్ విక్టరీ



**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు వరుస ఓటములును ఎదుర్కొంటోంది. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండో పరాజయం ఎదురైంది. మాజీ ఛాంపియన్ గుజరాత్ జట్టుతో ముగిసిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు ఒక్క వికెట్ తేడాతో ఓటమి పాలైంది. ఆంధ్ర నిర్దేశించిన 144 పరుగుల విజయ లక్ష్యాన్ని గుజరాత్ జట్టు 50.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 131 పరుగుల వద్ద గుజరాత్ 9వ వికెట్‌ను చేజార్చుకోగా, అర్జన్ నాగ్‌వాస్‌వాలా 16 పరుగులు, 1 ఫోర్ చేసి నాటౌట్‌గా గుజరాత్ జట్టును గట్టెక్కించాడు. ఆంధ్ర జట్టు స్పిన్నర్ లలిత్ మోహన్ 76 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టి తమ విజయంపై ఆశలు రేకెత్తించాడు. శశికాంత్‌కు ఒక వికెట్ దక్కగా, మరో వికెట్ రనౌట్ రూపంలో వచ్చింది. అంతకు ముందు ఫాలోఆన్ ఆడుతూ ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 203 పరుగుల స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జటుటన 90.5 ఓవర్లలో 297 పరుగులకు ఆటౌట్ అయింది. శ్రీకర్ భరత్ 47 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు, వాసుమ విహారి 32 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, నితీశ్‌కుమార్‌రెడ్డి 34 పరుగులు, 6 ఫోర్లు, త్రిపురాణ విజయ్ 30 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. గుజరాత్ బౌలర్లలో అర్జన్ నాగ్‌వాస్‌వాలా 4 వికెట్లు తీయగా, సిదార్ధర్ద్ దేశాయ్ 3 వికెట్లు, రవి బిష్ణోయ్ 3 వికెట్లు పడగొట్టారు.

# హర్మన్ ఒక్కరే

## మహిళల వరల్డ్ కప్ బెస్ట్ టీమ్ ప్రకటించిన ఐసిసి




మహిళల టీ 20 ప్రపంచ కప్-2024 విజేతగా న్యూజిలాండ్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాను 32 పరుగల తేడాతో ఓడించి ఒలి ప్రాపంచ కప్ ట్రోఫీని న్యూజిలాండ్ ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఈ మెగా ఈవెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనపరచిన ప్లేయర్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఇప్పుడు ప్రకటించింది. ఈ టీమ్‌కు దక్షిణాఫ్రికా సారధి లారా వోల్‌వార్టన్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. వోల్‌వార్ట్ తన అద్భుత కెప్టెన్సీ, ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఫైనల్‌కు చేర్చింది. 12 మంది సభ్యులు కలిగిన ఈ జట్టులో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాల మహిళల క్రికెట్ టీమ్‌ల నుండి చెరో ముగ్గరుకి అవకాశం లభించింది. అయితే ఈ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్ బెస్ట్ టీమ్‌లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్ దక్కింది. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు ఒక్కరికే చోటు దక్కింది. భారత్ జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరడంలో విఫలమైనా 4 ఇన్నింగ్స్‌లలో కలిపి హర్మన్2అర్థ సెంచరీలతో సహా, 133.92 స్ట్రయిక్ రేట్‌తో 150 పరుగులు సాధించింది. ఇక ఈ వరల్డ్ కప్ బెస్ట్ టీమ్‌లో లారా వోల్‌వార్ట్ (కెప్టెన్), తజీమిస్ బ్రిట్స్, నాస్‌కులు లెకొ ఎమ్‌లాబా (దక్షిణాఫ్రికా), అమేలియా కెర్, రోజ్‌మేరీ మయిర్, ఈడెన్ కార్సన్ (న్యూజిలాండ్), డియంద్రా డాటిన్, ఆఫీ ఫ్లెచర్ (వెస్టిండీస్), డానీ వ్యాట్ (ఇంగ్లండ్), మెగాన్ షూట్ (ఆస్ట్రేలియా), నిగార్‌సుల్తానా (బంగ్లాదేశ్), హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) ఉన్నారు.

## ఆసియా కప్‌లో సెమీస్‌కు

# యువ భారత్

### 10.5 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో యుఎఇ చిత్తు

**ఢిల్లీ:** యువ భారత్ ఆటగాళ్లు దుమ్ము రేపుతున్నారు. అవకాశ్నా అందిపుచ్చుకుంటూ అదరగొడుతున్నారు. ఏసీసీ మెన్స్ టీ20 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తమ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ భరతం పట్టిన భారత్, మలి మ్యాచ్‌లో ఇప్పుడు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యుఏఈ) జట్టును చిత్తు చేసింది. ఒమన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని టీమిండియా 7 వికెట్ల తేడాతో యుఏఈపై విజయదుందిభి మోగించింది. తద్వారా వరుసగా రెండు విజయాలతో గ్రూప్-బిలో 4 పాయింట్లతో సెమంఈస్ బెర్తు ఖరు చేసుకుంది. తొలుత







రసిక్ సలామ్ 3/15, రమణ్ తీప్ సింగ్ 2/7 ధాటికి యుఏఈ 16.5 ఓవర్ల లో 107 పరుగులకు ఆలౌట్ అయింది. రాహుల్ చోప్రా 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి ఆకట్టుకోగా, మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. భారత్ యువ బౌలర్ల ధాటికి యు ఏఈలో 8 మంది బ్యాటర్లు రెండెంకల స్కోరు అందుకోలేకపోయాడు. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ బౌలర్లున చెలరేగడంతో యుఏఈ బ్యాటర్లు చేష్టఉడిగిపోయారు. ముఖ్యంగా రసిక్ సలామ్ స్వింగ్ బౌలింగ్‌తో ఆకట్టు కున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను మప్పు తిప్పలు పెట్టాడు. ఇక ఈ స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ 8 పరుగులతో నిరాశపరిచినా, అభిషేక్ శర్మ 24 బంతుల్లో 58 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్స్‌లు, కెప్టెన్ తిలక్ 18 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో లక్ష్యం వైపు సాఫీగా సాగారు. ఈ మద్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న అభిషేక్ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టు కున్నాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 4 భారీ సిక్స్‌లతో చెలరేగాడు. సుకుమారన్ బౌలింగ్‌లో తిక్ ఔట్ కావడంతో రెండోవికెట్‌కు 73పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది. తిలక్‌ను అనుసరిస్తూఅభిషేక్ పెవిలియన్ చేరినా నేహాల్ వధేరా 6 పరుగులతో నాటౌట్‌గాను, అయూశ్ బదోని 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచి 10.5 ఓవర్లలో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు. యుఏఈ బౌలర్లు షఫీ రహమాన్, ఫారుఖ్, సుకుమారన్ ఒక్కో వికెట్ తీశారు. మూడు వికెట్లతో రాణించిన రసిక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కాగా తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఈ నెల 23న ఒమన్‌తో తలపడనుంది.




# టీమిండియా ప్రక్షాళన

### టెస్ట్‌లో ఘోర ఓటమి ఫలితం

### సిరాజ్, రాహుల్, రిషబ్ ఔట్

### ఆత్మశోధనలో భారత్ క్రికెట్ బోర్డు

**ఢిల్లీ:** ఇటీవల జరిగిన తొలి టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఎంతో శ్రమించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆత్మ శోధనలో పడింది. తప్పెక్కెడ జరిగిందో అని విశ్లేషించుకునే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో వచ్చే మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు వీలుగా టీమిండియాను ప్రక్షాళన చేసే పనిలో పడినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సారి హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై వేటు పడనున్నట్లు సమాచారం. విదేశీ పేస్ పిచ్‌లపై రాణించనట్లు స్వదేశీ వికెట్లపై సత్తా చాటలేకపోతున్నందున ఈ నిర్ణయాన్ని తీసుకోనుంది. సొంత గడ్డపై 13 టెస్టులు ఆడిన ఈ స్టార్ క్రికెటర్ కేవలం 19 వికెట్లును మాత్రమే తన ఖాతాలో వేసుకున్నాడు. అయిదే విదేశాల్లో మాత్రం రాణిస్తూ అతను 17 టెస్టుల్లోనూ 61 వికెట్లు తీయడం విశేషం. ?టీవల భారత్ పిచ్‌లు కొంత పేస్‌కు అనుకూలిస్తున్నప్పటికీ సిరాజ్ పెద్దగా రాణించలేకపోతున్నాడు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో అతడు కేవలం 2 వికెట్లే తీశాడు. అయితే అనుభవం దృష్ట్యా సిరాజన్‌నే సెలక్టర్లు ఎంపిక చేసుకున్నప్పటికీ, ఫామ్ ప్రకారం చూస్తే యంగ్ ప్లేయర్ ఆకాశ్ దీప్‌కు ఈ ఛాన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తోంది. ఆడిన మూడు టెస్టుల్లో ఆకాశ్ 23.12 సగటుతో 8 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మూడు మ్యాచ్‌లూ స్వదేశంలో ఆడినవే కావడం విశేషం. కాగా ఇదే సమయంలో పుణె మ్యాచ్‌లో ఇద్దరు పేసర్లకే స్థానం ఇవ్వాలనుకుంటే అప్పుడు బుమ్రాకు తోడుగా సిరాజ్ స్థానంలో ఆకాశ్‌ను ఆడించాలనే చర్చ జరుగుతోంది. మరోవైపు బ్యాటింగ్ లైనప్‌లోనూ మార్పులు చేసయునుంది. మెడ నొప్పితో తొలి టెస్టుకు దూరమైన యంగ్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, నెమ్మదిగా కోలుకుని రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి తీసుకునేందుకు తొలి టెస్టులో 150 పరుగలతో అద్భుత శతకం సాధించిన సర్ఫరాజ్ ఖాన్‌ను వదులుకునే పరిస్థితి ఎంత మాత్రం లేదనే వాదన తెరముందుకు వచ్చింది. ఇక బెంగుళూరులో పేలవ ఫామ్ కనపరచిన స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి, అయితే పుణె సిరీస్ కోసం రాహుల్‌ను సెలక్టర్లు మరో అవకాశం ఇచ్చే సూచనలు కూడా ఉన్నాయి. తొలి టెస్టులో మోకాలి గాయం వల్ల రోజున్నర పాటు ఆటకు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఆ తర్వాత కష్టపడ బ్యాటింగ్ చేశాడు. కానీ ఆ నొప్పి మాత్రం తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. దీంతో రెండో టెస్టుకు అతడిని దూరం పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో పంత్ ఆడకపోతే మాత్రం అతడి స్థానంలో శుభ్‌మన్ జట్టులోకి రావడం, రాహుల్, సర్ఫరాజ్ కొనసాగడం ఖాయమని మరో ఆలోచన చేస్తోంది. కానీ పంత్ ఆడేందుక వస్తే మాత్రం రాహుల్‌పై వేటు పడొచ్చని చెబుతున్నారు.

# తొలి టెస్టులో బంగ్లాదేశ్ ఎదురీత

### దక్షిణాఫ్రికాపై 101 పరుగుల వెనుకంజ

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో స్వంత గడ్డ మీద బంగ్లాదేశ్ ఎదురీదుతోంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ఢాకా వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా బంగ్లాదేశ్ 101 పరుగుల వెనుకంజలో ఉంది. బంగ్లా సెకండ్ ఇన్నింగ్స్‌లో షద్మాన్ ఇస్లాం 1 పరుగు, మొమినుల్ హక్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఘోరంగా విఫలమయ్యారు. ఇక నజ్ముల్ హసన్ షాంటో 23 పరుగులతో ఔట్ కాగా, మహ్మదుల్ హసన్ జాయ్ 38 పరుగులు, ముష్ఫికర్ రహీం 31 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రబాడ సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బంగ్లా బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 4 పరుగుల వద్ద రబాడ, షద్మాన్ ఇస్లాం, మొమినుల్ హక్ వికెట్లు పడగొట్టాడు. షాంటో వికెట్ కేశవ్ మహారాజ్‌కు దక్కింది. అంతకు ముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్ కీపర్ కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. వెర్రిన్‌కు వియాన్ ముల్దర్ 54 పరుగులు, డీన్ పైడిట్ 32 పరుగులతో సహకరించారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో టోనీ డి జోర్జి 30 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 27 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 23 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు తీయగా, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ సఫరీ బౌలర్ల ధాటికి 106 పరుగులకే ఆలౌట్ అయింది. రబాడ 3 వికెట్లు, వియాన్ ముల్దర్ 3 వికెట్లు, కేశవ్ మహారాజ్ 3 వికెట్లు తీసి బంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హసన్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.

# వాణిజ్యం

# నిరాశపరచిన హ్యుండాయ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 22:** దేశంలో ఐపిఒల మార్కెట్ పెద్ద బూమ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చిన ఐపిఒల్లో 95శాతం లాభాల్లోనే లిస్ట్ అయిన విషయం విదితమే. ఈ క్రమంలోనే వచ్చిన ఆటో దిగ్గజ సంస్థ ఐపిఒ మంగళవారం దలాల్ స్ట్రీట్ సూచీల్లో జాబితా చేయబడింది. మొదటి నుంచే పెద్దగా ఇన్వెస్టర్ల నుంచి ఆదరణ కొరవడిన ఐపిఒ చివరికి నిరాశాజనకమైన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. దేశంలోనేకాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఐపిఒగా వచ్చిన హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపిఒ భారతీయ స్టాక్‌మార్కెట్లలో అడుగుపెట్టింది. అయితే ఇది బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం నిరాశనే మిగిల్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లో ప్రీమియం చాలా తక్కువగా ఉండడం ఇన్వెస్టర్లలో అనుమానాలను కలిగించిన విషయం విదితమే. దీంతో ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో కంపెనీ షేర్లు ఒక శాతానికి పైగా డిస్కౌంటెడ్ ధర వద్ద జాబితా అయ్యాయి. మ్యూటెడ్ లిస్టింగ్ చాలా మంది ట్రేడర్లను నిరాశకు గురిచేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.1,960కి విక్రయించిన విషయం విదితమే. అయితే లిస్టింగ్ సమయంలో ఎన్ఎస్ఇలో ఒక్కో స్టాక్ 1,934 ధర వద్ద జాబితా అవగా, బిఎస్ఇలో ఒక్కో షేరు రూ.1,931 ధరకు అడుగుపెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లకు లాభాల మాట పక్కన పెడితే ఒకశాతానికిపైగా లిస్టింగ్ నష్టం మిగిలింది. ఐపిఒ ద్వారా హ్యుండాయ్ సంస్థ రూ.27,870.16 కోట్లు సమీకరించింది. భారత్‌లో ఇప్పటి వరకు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఏ సంస్థ కూడా ఇంత మొత్తం సమీకరించలేదని చెప్పొచ్చు. అక్టోబరు 15-17 మధ్య సబ్‌స్క్రిప్షన్ జరగ్గా ధరల శ్రేణి రూ.1865-1960గా పేర్కొంది. ఒక్కో లాట్ కింద 7 షేర్లను ఖరారు చేసింది. ముందు నుంచే సబ్‌స్క్రిప్షన్ అంతలా జరగలేదు. ఇన్వెస్టర్లు పెద్దగా ఆసక్తి చూపించలేదు. గ్రే మార్కెట్లో ప్రీమియం కూడా అంతంతమాత్రంగానే చూయించింది. 5శాతం అటుఇటుగా లిస్టవుతుందని అంచనా వేయగా అదే నిజమైంది. దీంతో అతిపెద్ద ఐపిఒలు తుస్సుమంటున్నాయని మరోసారి రుజువైంది. ఇక కంపెనీ వ్యాపారం గురించి పరిశీలిస్తే మే 1996లో స్థాపించబడిన హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుండాయ్ మోటార్ గ్రూప్‌లో ఒక భాగం. ప్రయాణీకుల వాహనవిక్రయాల ఆధారంగా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుగా ఉంది. కంపెనీ నాలుగు చక్రాల ప్యాసింజర్ వాహనాల తయారీతో పాటు ట్రాన్స్‌మిషన్‌లు, ఇంజిన్‌ల వంటి భాగాల తయారీ వ్యాపారంలో కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 1,366సేల్స్ పాయింట్లు, 1,550 సర్వీస్ పాయింట్ల నెట్ వర్క్ కలిగి ఉంది.




# ఉద్యోగులను తొలగించడం అవాస్తవం: ఫోన్‌పే



**ముంబై, అక్టోబరు 22:** ఆన్‌లైన్ పేమెంట్ సేవల సంస్థ ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించినట్లు వచ్చిన వార్తలను కొట్టిపారేసింది. దీనిపై స్పష్టతనిస్తూ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదని పేర్కొంది. అయితే కస్టమర్ సపోర్ట్ విభాగంలోని ఉద్యోగులు తగ్గిపోవడానికి కారణాన్ని తెలియచేసింది. ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ కార్యకలాపాల్లో 90శాతం ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తోంది. దాంతో గత ఐదేళ్లలో 60శాతం ఉద్యోగులను తొలగించినట్లు పలు మీడియా సంస్థలు ప్రచరించాయి. గతంలో ఈ విభాగంలో ఉన్న 1,100మంది ఉద్యోగులను 400కు తగ్గించినట్లు తెలిపాయి. దీనిపైకంపెనీ తాజాగా స్పందించింది. ఏఐ, ఆటోమేషన్ వల్ల కంపెనీలో ఉద్యోగులను తొలగించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు. గడచిన ఐదేళ్ల కాలంలో కస్టమర్ సపోర్ట్ విభాగంలో ఏఐను వాడుతున్నాం. అదేసమయంలో కొత్తగా ఆ విభాగంలో స్టాఫ్‌ను నియమించలేదు. అలాగని ఉన్నవారిని బలవంతంగా తొలగించలేదు. ఐదేళ్ల కిందట ఈ విభాగంలో ఉన్న సిబ్బంది వివిధ కారణాలతో ఉద్యోగం మానేశారు. అయితే కొత్త స్టాఫ్‌ను నియమించకపోవడం వల్ల వీరి సంఖ్య తగ్గినట్లు కనిపించింది అని ఫోన్ పే ప్రకటన విడుదల చేసింది. ఏఐ వల్ల ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కస్టమర్ సర్వీస్ విభాగంలో కొత్తగా కొలువులు సృష్టించే అవకాశం ఉండడం లేదు. ఏఐ వల్ల ఈ విభాగంలో పని చేస్తున్న వారు ఇతర రంగాలకు మారాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే ఏఐకు శిక్షణ ఇచ్చే విభాగంలో సరైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొరత ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికే సర్వీస్ సెక్టార్‌లో పని చేస్తున్న వారు నిరాశపడకుండా తమ రంగంలో ఏఐకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు. దాంతో ప్రస్తుతం ఉద్యోగం కోల్పోయినా భవిష్యత్తులో మెరుగైన నైపుణ్యాలు సాధన చేస్తే మంచి ఉద్యోగం దొరికే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# సెబి చీఫ్‌కు కేంద్రం క్లీన్ చిట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** వరుస వివాదాల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు చైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌కు ఉపశమనం లభించింది. సెబి చీఫ్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ వచ్చిన ఆరోపణల వ్యవహారంలో కేంద్రం ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనం వెల్లడైంది. ఈ ఆరోపణల వ్యవహారంపై పార్లమెంటరీ ప్రజా పద్దుల కమిటీ ఇటీవల చేపట్టిన దర్యాప్తు ముగిసింది. అయితే మాధబి గానీ, ఆమె కుటుంబసభ్యులు గానీ తప్పు చేసినట్లుగా దర్యాప్తులో ఎలాంటి ఆధారాలు లభించలేదని సదరు వర్గాలు చెప్పినట్లు తెలిసింది. అందువల్ల వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని, మాధబి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని కేంద్రం పేర్కొన్నట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధబి పెట్టుబడులు పెట్టారని గతంలో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన విషయం విదితమే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. సెబి చైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని, ఐసిఐసిఐబ్యాంకు నుంచి వేతనం అందుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా, తన కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీ ప్రైవేటు లిమిటెడ్‌తో సెబీకి సంబంధాలున్నాయని ఆరోపణలు చేసింది. వీటిపై ఇటీవల ఆమె మౌనంవీడారు. అవన్నీతప్పుడు ఆరోపణలు, దురుద్దేశపూర్వకంగా తమ ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసినవని భర్త దావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. తనకు 99శాతంవాటా ఉన్న అగోరా అడ్వైజరీ, అగోరా పార్టనర్స్‌లకు సంబంధించిన ఫైల్స్ విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. 2017లో సెబీలో పూర్తి కాల సభ్యురాలిగా చేరినప్పుడే, ఈ కంపెనీల సమాచారం బహిర్గతం చేసినట్లు తెలిపారు.




# పేటీఎం నికర లాభం రూ.928 కోట్లు

**ముంబై, అక్టోబరు 22:** పేటీఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ రూ.928.3కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదేసమయంలో రూ.290.5 కోట్ల నష్టాల్ని నమోదు చేసిన కంపెనీ తాజాగా లాభాల బాటపట్టింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 34.1శాతం తగ్గి రూ.1,659.5 కోట్లకు చేరింది. పేటీఎం సినిమాలు, ఈవెంట్ల టిక్కెట్ల బుకింగ్ విభాగాన్ని జొమాటోకు విక్రయించడంతో రూ.1,345 కోట్లు లాభం పొందినట్లు కంపెనీ స్వయంగా వెల్లడించింది. దీంతో కంపెనీ తిరిగి లాభాన్ని నమోదు చేసుకుంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం 9శాతం పెరిగి రూ.376 కోట్లకు చేరిందని, పేటీఎం వ్యాపారం సేవల నుంచి వచ్చే ఆదాయం ఏకంగా 34శాతం పెరిగి రూ.981 కోట్లుగా నమోదైందని వెల్లడించింది. కంపెనీ ఖర్చులు 17శాతం తగ్గి రూ.1,080 కోట్లకు చేరాయని తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పేటీఎం షేరు బిఎస్ఇలో 4.73 నష్టంతో రూ.692.15 వద్ద ముగిసింది.





# ఓరియంట్‌లో వాటా కొనుగోలుకు అదానీ రెడీ!

**ముంబై, అక్టోబరు 22:** గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో తన దూకుడును కొనసాగిస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తున్న ఈ సంస్థ, తాజాగా మరో కంపెనీలో వాటా కొనుగోలుకు సిద్ధమైంది. ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్‌లో (ఒసిఎల్)లో 46.8 శాతం షేర్లు దక్కించుకోనున్నట్లు ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో తన మార్కెట్ వాటాను పెంచుకోవాలని అదానీ గ్రూప్ చూస్తోంది. అందులో భాగంగానే సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా అంబుజా ఈ కొనుగోళ్లు చేపట్టనుంది. ఓరియంట్ సిమెంట్‌లో 46.8శాతం వాటాను తీసుకొనేందుకు రూ.8,100 కోట్లు వెచ్చించనున్నట్లు ప్రకటించింది. ప్రమోటర్ల నుంచి 37.9శాతం, పబ్లిక్ నుంచి అదనంగా 8.9శాతం కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. మరో 26శాతం వాటా కోసం ఆఫర్ ఫర్ సేల్‌కు వెళ్లాలని యోచిస్తోంది. ఈ కొనుగోలుతో 2025 నాటికి యేటా ఉత్పత్తి 100 మిలియన్ టన్నులకు చేరనుందని అంబుజా సిమెంట్ డైరెక్టర్ కరణ్ అదానీ ధీమా వ్యక్తం చేశారు. అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్ ఇప్పుడు విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. 2028 ఆర్థిక సంవత్సరానికి దేశీయ సిమెంట్ మార్కెట్‌లో తన షేర్‌ను 20శాతానికి పెంచుకోవాలని చూస్తోంది. రుణ రహితంగా ఉండాలని నిర్ణయించుకుంది. 2028 నాటికి యేటా ఉత్పత్తిని 140 మిలియన్ టన్నులకు చేర్చాలని, వృద్ధితో దూసుకెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. అదానీ గ్రూప్ ఎంట్రీతో సిమెంట్ వ్యాపారంలో ఇప్పటికే ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ గట్టిపోటీని ఎదుర్కొంటోంది.




# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 930.55 పాయింట్ల నష్టంతో 80,220.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309పాయింట్లు నష్టపోయి 24,472.10పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.08 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటామోటార్స్, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ సహా 27 షేర్లు నష్టపోయాయి. ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.82 డాలర్ల వద్ద ఉండగా, బంగారం ఔన్సు 2,744.90 డాలర్ల వద్ద ట్రేడయింది. అయితే హ్యుండాయ్ మోటార్స్ ఇండియా షేర్లు మంగళవారం లిస్టింగ్‌లో తేలిపోయాయి. ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న ఈ ఐపిఒ ఒక శాతం డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. చివరికి షేరు ధర 6.62 శాతం క్షీణించి 1830.15 రూపాయల వద్ద ముగిసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.